


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
ఆదివారం | 17 ఆగస్టు 2025 | హైదరాబాద్


విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

సంపుటి 18 | సంచిక 297
| పేజీలు 10+8 | వెల: రూ. 8.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం శ్రావణ మాసం నవమి రా.8.31 వరకు, కృత్తిక ఉ.6.45 వరకు వర్జ్యం రా.9.45 నుంచి 11.15 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.46 నుంచి 5.37 వరకు

## భారత్‌పై టారిఫ్‌లు.. మెత్తబడిన ట్రంప్



5 లో

- రష్యా నుంచి చమురు కొనుగోలుపై భారత్‌కు ఊరట
- భారత్ ఇప్పుడు రష్యాకు కీలక ఆయిల్ క్లయింట్ కాదన్న ట్రంప్
- సెకండరీ టారిఫ్‌లు విధించకపోవచ్చని సంకేతాలు
- అమెరికా నుంచి భారీగా చమురు, గ్యాస్ కొంటున్న భారత్

## డిజిటల్ అక్షరాస్యతలో కేరళ ఫస్ట్


6 లో

- దేశంలోనే తొలి పూర్తి స్థాయిలో విజయం అందుకున్న రాష్ట్రం
- ఇప్పటికే వందశాతం అక్షరాస్యత కలిగిన రాష్ట్రంగా పేరు
- 21న అధికారికంగా ప్రకటించనున్న కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్
- డిజి కేరళం- ఫుల్ డిజిటల్ లిటరసీ ప్రాజెక్ట్ ఆధారంగా ఈ మైలురాయి
- యూట్యూబ్, సోషల్ మీడియా వాడకం ప్రభుత్వ ఈ సేవలు, బేసిక్ బ్యాంకింగ్ ఆపరేషన్స్‌పై శిక్షణ

రాహుల్ ఆరోపణలపై
## ఈసీ రెడీ



6 లో

### ఓట్ల చోరీ, ఓటర్ల జాబితాలో నకిలీ ఓట్లు చేర్చారంటూ కాంగ్రెస్ ఎంపీ ఫైర్

ఓట్లు చోరీ చేసిందంటూ భారత ఎన్నికల సంఘంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత, ఎంపీ రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. అలాంటి వేళ.. భారత ఎన్నికల కమిషన్ (ఈసీఐ) స్పందించేందుకు రంగం సిద్ధం చేసుకుంటుంది. అందులోభాగంగా సోమవారం మధ్యాహ్నం 3.00 గంటలకు న్యూఢిల్లీలోని నేషనల్ మీడియా సెంటర్‌లో ప్రెస్ మీట్ పెట్టాలని ఈసీఐ నిర్ణయించింది.

ప్రజలు మరింత
# అప్రమత్తంగా ఉండాలి

- భారీ వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన
- క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండాలని అధికారులు, సిబ్బందికి ఆదేశం

భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం.. జగిత్యాల మినహా 15 జిల్లాల్లో అధిక వర్షపాతం, మిగతా జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైందని సీఎం తెలిపారు. నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, వికారాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందనే వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఉదయం ఉన్నతాధికారులతో మాట్లాడారు.


2 లో

న్యాయస్థానం జోక్యంతో రాజ్యాంగపరంగా
# గందరగోళం

### రాష్ట్రపతి, గవర్నర్లకు కోర్టు గడువుపై కేంద్రం స్పందన

- సుప్రీంకోర్టుకు లిఖిత పూర్వక వివరాలు అందజేత
- సభలో ఆమోదించిన బిల్లులను క్లియర్ చేయడానికి గడువు విధించొద్దు
- ఇప్పటికే గడువు నిర్దేశించిన జేబీ పార్దివాలా, ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం
- లోపాలుంటే రాజ్యాంగ యంత్రాంగాల ద్వారా సరిదిద్దుకోవాలన్న కేంద్రం

శాసనసభలు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు, రాష్ట్రపతి నిర్దిష్ట గడువులోగా ఆమోదించాలంటూ కోర్టులు వారిని నిర్దేశించవచ్చా అనే అంశంపై తమ అభిప్రాయాలు తెలియజేయాలని సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది.


6 లో


7 లో

## నక్సల్స్‌తో చర్చలు జరిపి మీరేం సాధించారు : బండి

- ఆపరేషన్ కగార్ ఎందుకు ఎత్తివేయాలి
- నక్సల్స్ ముక్త్ భారత్ మా ధ్యేయం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్

## తెలంగాణలో భారీ వర్ష సూచన


2 లో

సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్

ఆర్ఎస్ఎస్‌పై
# ప్రశంసలా?

- స్వాతంత్ర్య స్ఫూర్తిని అవమానించడమే
- ఎర్రకోటలో ప్రధాని స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంపై ప్రతిపక్షాలు ఫైర్


6 లో

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ఎర్రకోట ప్రసంగంలో ఆరెస్సెస్ను ప్రశంసించడాన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తిని ప్రధాని మోదీ అపహాస్యం చేశారని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఆరోపించారు. గాంధీ హత్య తర్వాత నిషేధానికి గురైన ఆర్ఎస్ఎస్కు స్వాతంత్ర్య ఉద్యమంలో ఘనత ఇచ్చేందుకు మోదీ ప్రయత్నించారని విమర్శించారు.

పునరుద్ధరణ పనుల్లో
# వేగం పెంచాలి

- 124 ప్రాంతాల్లో దెబ్బతిన్న రహదారులు
- రూ.147.70 కోట్ల మేర వాటిల్లిన నష్టం
- భారీ వర్షాల నేపథ్యంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అప్రమత్తంగా ఉండాలి
- అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న మంత్రి సీతక్క


2 లో


తెలంగాణలో అనేక ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా ప్రజల అవసరాలను గమనించి, ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులను ఆ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క ఆదేశించారు. అధిక వర్షం కురుస్తున్న ప్రాంతాల్లో పరిస్థితులను పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ సృజన, ఈఎన్సీలు కృపాకర్ రెడ్డి, ఎన్ అశోక్, ఇతర సంబంధిత అధికారులతో మంత్రి నిరంతరం సమీక్షిస్తున్నారు.

బంగాళాఖాతంలో
## మరో అల్పపీడనం


వివరాలు లోపలి పేజీల్లో

- వాతావరణ శాఖ హెచ్చరిక
- మత్స్యకారులు వేటకు వెళ్ళవద్దని సూచన
- పలు జిల్లాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం
- లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## అంతా ఇంతే!




కావాలంటే అప్పడాల కర్రతో కొట్టు డియర్ !

ప్రజా పాలన ప్రభుత్వాన్ని
# ఆశీర్వదించండి

- ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి
- కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచింది
- అధికారంలో ఉన్న పార్టీగా జూబ్లీహిల్స్ గెలిస్తే అభివృద్ధి సాధ్యం
- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్


2 లో

ఉప ఎన్నికల్లో అధికారంలో ఉన్న పార్టీ గెలుస్తేనే ఆ నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమని, ప్రజా పాలన ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఇన్చార్జి లు , ముఖ్య నేతలతో మంత్రులు పొన్నం ప్రభాకర్,తుమ్మల నాగేశ్వరరావు సమావేశం జరిగింది.


ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేందుకు
# చర్చలే ఉత్తమ మార్గం

### అమెరికా అధ్యక్షుడు ట్రంప్



ఉక్రెయిన్ యుద్ధానికి తెరదించే ప్రయత్నాల్లో భాగంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ , రష్యా అధినేత పుతిన్ లు అలాస్కా వేదికగా భేటీ అయిన విషయం తెలిసిందే. ఎలాంటి ఒప్పందం కుదరనప్పటికీ.. చర్చలు సానుకూలంగా సాగినట్లు ఇరునేతలు ప్రకటించారు. ఈ క్రమంలోనే 'ట్రూత్ సోషల్' వేదికగా ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఉక్రెయిన్, రష్యాలు నేరుగా శాంతి ఒప్పందాన్ని కుదుర్చుకోవడమే ఈ యుద్ధాన్ని ముగించేందుకు ఉత్తమ మార్గంగా పేర్కొన్నారు. కాల్పుల విరమణ నిలబడే అవకాశాలు తక్కువేనన్నారు. అదేవిధంగా జెలెన్స్కీ అమెరికా పర్యటనను ధ్రువీకరించారు.

దేశ విభజనకు
# ఆ ముగ్గురే కారణం




### 'విభజన గాయాల స్మారక దినం' గురించి పాఠం - ఎన్సిఆర్‌టి కొత్త పాఠంపై కాంగ్రెస్ విమర్శలు

భారతదేశ విభజనను గుర్తుచేస్తూ ప్రత్యేక మాడ్యూల్ను విడుదల చేసిన ఎన్సిఆర్టి విభజనకు మహ్మద్ అలీ జిన్నా, అప్పటి వైస్రాయ్ మౌంట్బాటన్తో పాటు కాంగ్రెస్పార్టీని బాధ్యులుగా పేర్కొంది. 1940 లాహోర్ ముస్లిం లీగ్ సమావేశంలో హిందూ, ముస్లింలు భిన్న మత, సామాజిక ఆచారాలు కల్గి ఉన్నారంటూ జిన్నా రెచ్చగొట్టినట్లు మాడ్యూల్లో వివరించింది. విభజనకు జిన్నా డిమాండ్ చేయగా, కాంగ్రెస్ పార్టీ దాన్ని ఆమోదించిందని, బాటన్ అమలుచేశారని తెలిపింది.



ప్రశాంతత చిరునవ్వుతో ప్రారంభమవుతుంది. - మదర్ థెరిస్సా



మీ చిరునవ్వును ప్రపంచంతో పంచుకోండి. ఇది స్నేహం మరియు శాంతికి చిహ్నం. - క్రిస్టీ బ్రింక్లీ. అమెరికన్ మోడల్ మరియు నటి



నవ్వినప్పుడు భయం ఉంటుంది. నవ్వినప్పుడు ప్రేమ ఉంటుంది - మాక్సిమ్ లగేస్. కెనడియన్ ప్రొఫెషనల్ ఐస్ హాకీ గోల్టెండర్.



# మరింత అప్రమత్తంగా ఉండాలి

- భారీ వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన
- క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండాలని అధికారులు, సిబ్బందికి ఆదేశం...



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం.. జగిత్యాల మినహా 15 జిల్లాల్లో అధిక వర్షపాతం, మిగతా జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైందని సీఎం తెలిపారు. నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, వికారాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందనే వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఉదయం ఉన్నతాధికారులతో మాట్లాడారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను ముందుగానే మోహరించామని, వారు కలెక్టర్లతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపడతారని సీఎం తెలిపారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని సీఎం ఆదేశించారు. నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని సీఎం ఆదేశించారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలని.... పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలన్నారు. నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వర్షపు నీరు నిల్వ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున నగర, పురపాలక, గ్రామ పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సీఎం ఆదేశించారు. వైద్యారోగ్య శాఖ తగినంత మందులు అందుబాటులో ఉంచుకోవాలని... అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పశు నష్టం చోటుచేసుకోకుండా జాగ్రత్తలు వహించాలని సీఎం తెలిపారు. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పురపాలక, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సమన్వయంతో సాగాలని సీఎం సూచించారు. హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# పునరుద్ధరణ పనుల్లో వేగం పెంచాలి

- 124 ప్రాంతాల్లో దెబ్బతిన్న రహదారులు
- రూ.147.70 కోట్ల మేర వాటిల్లిన నష్టం
- భారీ వర్షాల నేపథ్యంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అప్రమత్తంగా ఉండాలి
- అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో అనేక ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా ప్రజల అవసరాలను గమనించి, ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులను ఆ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క ఆదేశించారు. అధిక వర్షం కురుస్తున్న ప్రాంతాల్లో పరిస్థితులను పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ సృజన, ఈఎన్సీలు కృపాకర్ రెడ్డి, ఎన్ ఆశోక్, ఇతర సంబంధిత అధికారులతో మంత్రి నిరంతరం సమీక్షిస్తున్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ముఖ్యంగా మంచినీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా, అధిక జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి పేర్కొన్నారు. తాగు నీటి కలుషితం జరగకుండా, ఓవర్ హెడ్ ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచడం, నీటిని డబుల్ క్లోరినేషన్ చేసి సరఫరా చేయడం వంటి చర్యలు కొనసాగించాలని సూచించారు. వర్షాల వల్ల తలెత్తే ఎమర్జెన్సీ పరిస్థితులపై తక్షణ స్పందన అవసరమని, ఏ సమస్య ఎదురైనా వెంటనే పునరుద్ధరణ పనులు ప్రారంభించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఇందుకోసం కలెక్టర్ల వద్ద ఇప్పటికే ప్రత్యేక నిధులు అందుబాటులో ఉన్నందున, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం మిషన్ భగీరథ అధికారులు క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్నారు. వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లు, నీటి సరఫరా కేంద్రాలు, భద్రతా ప్రమాణాలను తనిఖీ చేస్తున్నారు. అదే విధంగా పంచాయతీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు గ్రామాల నుంచి రోడ్లు, కల్వర్లు దెబ్బతిన్న చోట్ల సమాచారం సేకరించి, తాత్కాలిక ప్రత్యామ్నాయ రహదారి సదుపాయాలను కల్పిస్తున్నారు. ఇప్పటికి అందిన సమాచారం మేరకు భారీ వర్షాల వల్ల పంచాయతీ రాజ్ విభాగానికి చెందిన రహదారులకు వాటిల్లిన నష్టం పై అధికారులు అంచనా వేస్తున్నారు. మొత్తం 84.97 కిలోమీటర్ల మేర గ్రామీణ రహదారులు దెబ్బతిన్నట్లు అధికారులు మంత్రి సీతక్కకు నివేదించారు. ఇందులో 48 ప్రాంతాకల్లో ఉపరితర రోడ్లు దెబ్బతినగా...తాత్కాలిక పునరుద్ధరణ కోసం రూ. 3.32 కోట్లు, శాశ్వత పునరుద్ధరణ కోసం రూ.42.63 కోట్లు ఖర్చు కానున్నట్లు అధికారులు అంచనా వేశారు. కల్వర్టు, లోకాజ్ వేలు, క్రాస్ డ్రేయిన్ పనులు మొత్తం 77 ప్రాంతాల్లో దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. వీటి కి తాత్కాలిక పనుల కోసం రూ. 1.55 కోట్లు, శాశ్వత పునరుద్ధరణ కోసం రూ. 57.60 కోట్లు వ్యయం కానుందని ఇంజనీర్లు అంచనా వేశారు. 30 ప్రాంతాల్లో గండ్లు పడగా, తాత్కాలిక పునరుద్ధరణ కోసం రూ. కోటి కి పైగా ఖర్చు అవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. అదే శాశ్వత పునరుద్ధరణ కోసం రూ. 5.45 కోట్లు ఖర్చు అవుతాయని సమాచారం. మొత్తంగా పీఆర్ ఆర్డీ పరిధిలో మొత్తం 124 రోడ్లు దెబ్బతినగా..తాత్కాలిక పునరుద్ధరణ పనుల కోసం సుమారు రూ. 6 కోట్లు శాశ్వత పునరుద్ధరణ కోసం రూ. 141 కోట్ల వరకు ఖర్చు అవుతాయని అంచనా ఉంది. వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లకు తాత్కాలిక, శాశ్వత అవసరాల కోసం రూ. 147.70 కోట్లు ఖర్చు అవుతాయని అధికారులు పేర్కొన్నారు. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో త్వరితగతిన పునరుద్ధరణ చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు స్పష్టం చేశారు. ఇక గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. గ్రామాల్లో శిథిలావస్తలో ఉన్న ఇండ్లను గుర్తించి ప్రజలను అక్కడి తరలిస్తున్నారు. లోతట్టు ప్రాంత ప్రజలకు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు. ఎక్కడైనా సమస్య తలెత్తినా, వెంటనే పై అధికారులకు సమాచారం అందించడంతోపాటు, వెంటనే పరిష్కారం చూపిస్తున్నారు. అయితే గ్రామీణ ప్రాంతాల్లో శాఖ ముందస్తు ఏర్పాట్ల కారణంగా ఇప్పటి వరకు ఎలాంటి ప్రధాన సమస్యలు తలెత్తకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. భవిష్యత్తులో ఏవైనా కొత్త పరిస్థితులు తలెత్తినా ఎదుర్కొనేందుకు శాఖ పూర్తిగా సిద్ధంగా ఉందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

# మున్నేరు పరివాహక ప్రాంతాలకు అలర్ట్..

## మొదటి హెచ్చరిక జారీ అయ్యే అవకాశం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మున్నేరు పరివాహక ప్రాంతాలకు వరద ముప్పు పొంచి ఉన్నందున ముందస్తూ.. చర్యల్లో భాగంగా పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలి మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేశారు. ముందుగా ముంపుకు గురి అయ్యే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. జిల్లా ఉన్నతాధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలు జారీ చేశారు. ఆయన ఇవాళ(శనివారం) అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. మున్నేటికి ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తుండటంతో మున్నేరుకి వరద ముప్పు పొంచి ఉందని తెలిపారు. ప్రస్తుతం ఖమ్మం వద్ద మున్నేరు 14.50 అడుగుల మేర ప్రవహిస్తోందని పేర్కొన్నారు. జిల్లా అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ముందస్తూ సహాయక చర్యల్లో భాగంగా పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలి మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేశారు. ముందుగా ముంపుకు గురి అయ్యే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. పునరావాస కేంద్రాల వద్ద అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. మున్నేరు పరివాహక ప్రాంతంలో ఉన్న 12 డివిజన్లలోని ప్రజలకు అవసరమైన అత్యవసర తక్షణ సహాయం అందించాలని జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులను ఆదేశించారు. మంత్రి తుమ్మల ఆదేశాలతో అధికార యంత్రాంగం చర్యలు మొదలుపెట్టింది. మున్నేరు పరివాహక ప్రాంతంలోని డివిజన్లో పర్యటిస్తూ.. ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం తెలియజేస్తున్నారు అధికారులు. ఖమ్మం వద్ద ఉధృతంగా మున్నేరు ప్రవహిస్తుంది. 15 అడుగుల మేర ప్రవాహం కొనసాగుతున్నట్లు అధికారులు తెలుపుతున్నారు. 16 అడుగులకు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ అవుతుంది. ఈ రాత్రికి మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. మున్నేరు పరివాహక ప్రాంతంలో ముంపుకు గురయ్యే ప్రాంతాలను శాటిలైట్ ద్వారా గుర్తించి ఆయా ప్రాంతాల్లో అధికార యంత్రాంగం సహాయక చర్యలు ప్రారంభించింది.

# రోడ్ల డ్యామేజీపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: భారీ వర్షాల కారణంగా 22 చోట్ల రోడ్లు తెగిపోతే వెంటనే 4 చోట్ల తాత్కాలిక పునరుద్ధరణ చేసినట్లు మంత్రి వెంకట్ రెడ్డి చెప్పుకొచ్చారు. 171 చోట్లలో ఇంకా కాజ్ వే, కల్వర్టులు వద్ద వరద ప్రవాహం ఉన్నట్లు పేర్కొన్నారు. భారీ వర్షాల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన రోడ్ల డ్యామేజీపై అధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. వరద ప్రవాహాలకు రాష్ట్ర వ్యాప్తంగా 454 చోట్ల ఆర్ అండ్ బీ రోడ్లు దెబ్బతిన్నాయని తెలిపారు. 629 కిలో మీటర్లు రోడ్డు దెబ్బతిన్నట్లు అధికారులు నివేదిక ఇచ్చినట్లు చెప్పారు. రోడ్ల మరమ్మత్తులపై పనులు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం వేసిన నాణ్యతా రహిత రోడ్ల వల్లే ఇలాంటి పరిస్థితులు ఏర్పాడ్డాయని ఆరోపించారు. భారీ వర్షాల కారణంగా 22 చోట్ల రోడ్లు తెగిపోతే వెంటనే 4 చోట్ల తాత్కాలిక పునరుద్ధరణ చేసినట్లు మంత్రి వెంకట్ రెడ్డి చెప్పుకొచ్చారు. 171 చోట్లలో ఇంకా కాజ్ వే, కల్వర్టులు వద్ద వరద ప్రవాహం ఉన్నట్లు పేర్కొన్నారు. 108 రాకపోకలకు ఇబ్బంది ఉన్న ప్రాంతాలను గుర్తించినట్లు చెప్పారు. 71 చోట్ల క్లియర్ చేయగా.. మిగతా చోట్ల సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు వివరించారు. వాగుల వెంట 58 కి.మీ రోడ్డు కోత కు గురైందని, అందులో 378 మీటర్లు రోడ్డును ప్రభుత్వం మూసివేసిందని తెలిపారు. మొత్తంగా 147 చోట్లలో కాజ్ వే, మైనర్ బ్రిడ్జిలు, కల్వర్టులు తాత్కాలి కంగా, శాశ్వతంగా పునరుద్ధరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అవసరమైతే తప్ప రావొద్దని మంత్రి సూచించారు.

# కొనసాగుతున్న అల్పపీడనం

- రాబోయే 3 రోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు
- సోమవారం నాటికి మరో అల్పపీడనం
- ఏర్పడే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ అధికారులు
- మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లవద్దని అధికారుల హెచ్చరిక

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: దక్షిణ ఛత్తీస్గఢ్, పరిసర ప్రాంతాల్లో అల్పపీడనం కొనసాగుతోంది. అలాగే సోమవారం నాటికి మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. వచ్చే మూడ్రోజుల పాటు కోస్తాలో చెదురుమదురుగా భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. అలాగే రాబోయే మూడు రోజులు రాయలసీమలో తేలిక నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయన్నారు. దీంతో మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లవద్దని అధికారులు హెచ్చరించారు. చెట్లు, పాతభవనాలు, హోర్డింగుల కింద ఉండవద్దని సూచించారు. లోతట్టుప్రాంత ప్రజలు నిత్యం అప్రమత్తంగా ఉండాలన్నారు. నదులు, కాలువలు, వాగులు దాటడం ప్రమాదకరమని హెచ్చరించారు. ఇప్పటికే వర్ష ప్రభావిత జిల్లాలను అప్రమత్తం చేశామని విపత్తుల సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు.మరోవైపు ఒడిశా–ఉత్తరాంధ్ర ప్రాంతాల వద్ద అల్పపీడనం బలహీనపడిందని విశాఖ వాతావరణ శాఖ అధికారి సుధా వల్లీ తెలిపారు. అలాగే విశాఖ మీదుగా తూర్పు మధ్య బంగాళాఖాతంలో రుతుపవనాల ద్రోణి కొనసాగుతోందన్నారు. ఈ ప్రభావంతో రేపు ఉత్తర కోస్తా దక్షిణ కోస్తాలో చాలా చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని స్పష్టం చేశారు. అదేవిధంగా గంటకు దాదావు 40 నుంచి 50 కిలో మీటర్లు వేగంతో ఈదురు గాలులు వీస్తాయని వెల్లడించారు. దీంతో ఉత్తరాంధ్రలో దాదావు అన్ని పోర్టుల్లో మూడో ప్రమాద హెచ్చరికలను అధికారులు జారీ వేశారు. నేడు (శనివారం) పార్వతీపురం, విశాఖ మన్యం జల్లాల్లో అరెంజ్ అలెర్ట్ జారీ చేశారు. రేపు (ఆదివారం) విశాఖ, అనకాపల్లి, అల్లూరి, కాకినాడ జిల్లాలో సైతం ఆరెంజ్ అలెర్ట్ జారీ ఉంటుందని విశాఖ వాతావరణ శాఖ అధికారి సుధా వల్లీ తెలిపారు.

ఆ జిల్లాల్లో భారీ వర్షాలు : ప్రస్తుతం రుతుపవన ద్రోణి ప్రధానంగా ఛత్తీస్గఢ్పై ఉందని సుధా వల్లీ వెల్లడించారు. అలాగే విశాఖ మీదుగా ఉత్తరాన బంగాళాఖాతం వరకూ దీని ప్రభావం ఉంటుందని పేర్కొన్నారు. దీని ప్రభావంతో నేడు (శనివారం) పార్వతీపురం మన్యం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. అలాగే శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, అనకాపల్లి, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, పల్నాడు, ఎన్టీఆర్, ప్రకాశం, కర్నూలు, నంద్యాల, కృష్ణా జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు.

కొనసాగుతున్న అల్పపీడనం –
రాబోయే 3 రోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: భారీ నుంచి అతి భారీ వర్షాలు : రేవు (ఆదివారం) విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ జిల్లాలో ఒకట్రెండు చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని సుధావల్లీ అన్నారు. అంతేగాక శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, తూర్పుగోదావరి, అంబేద్కర్ కోనసీమ, ఏలూరు, పశ్చిమ గోదావరి, గుంటూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలలో భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. ఆ సమయంతో గాలి ప్రభావం దాదావు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో వీస్తుందని వివరించారు. దీంతో ఉత్తర కోస్తా తీరంలో మూడో నెంబర్ ప్రమాద హెచ్చరికలను జారీ చేసినట్లు సుధా వల్లీ స్పష్టం చేశారు. గాలి వేగం ఉండడం వలన మత్స్యకారులను వేటకు వెళ్లొద్దని హెచ్చరించారు. అలాగే కళింగపట్నం, భీమునిపట్నం, గంగవరం, కాకినాడలలో ప్రమాద హెచ్చరికలను జారీ చేసినట్లు ఆమె గుర్తు చేశారు.

పలు ప్రాంతాల్లో నమోదైన వర్షపాతం : గడిచిన 24 గంటల్లో నమోదైన వర్షపాతం వివరాలను సుధా వల్లీ వివరించారు. కుకునూరులో 7 సెంటీ మీటర్లు, కురుప్పాంలో 6 సెంటీమీటర్లు, చోడవరంలో 5 సెంటీమీటర్లు, పోలవరంలో 5 సెంటీమీటర్లు, మెరకముడి డ్యాం 5 సెంటీమీటర్లు, బలిజపేట, కళింగపట్నం 4 సెంటీమీటర్లు, వీరగట్టం, బొండేపల్లి, వేలేరుపాడు, పార్వతీపురం, కూనవరం, గజపతినగరం ఈ ప్రాంతాలన్నింటిలో 3 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు తెలిపారు.





ఉప్పొంగి ప్రవహిస్తున్న కృష్ణమ్మ.. అన్ని డ్యాముల గేట్లు ఎత్తివేత

కర్ణాటక, మహారాష్ట్రలతో పాటు తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వాగులు, వంకలు పొంగి పొర్లుతుండటంతో నదులలో ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఈ క్రమంలోనే కృష్ణ నది కి వరద పోటెత్తింది. దీంతో ఆ నదిపై ఉన్న జూరాల, శ్రీశైలం, నాగార్జున సాగర్, టైల్ పాండ్, పులిచింత ప్రాజెక్టుల గేట్లను ఎత్తి వచ్చిన వరదను వచ్చినట్లే దిగువకు విడుదల చేస్తున్నారు. ఎగువ నుంచి కృష్ణా నది నుంచి వస్తున్న వరదతో పాటు, ఖమ్మం జిల్లాలో కురుస్తున్న భారీ వర్షం కారణంగా బుడమేరు, పాలేరు వాగులు ప్రకాశం బ్యారేజికి పోటెత్తాయి. దీంతో అప్రమత్తం అయిన అధికారులు ప్రకాశం బ్యారేజీ అన్ని గేట్లను పైకి ఎత్తి వచ్చిన నీటిని వచ్చినట్లే దిగువకు వదులుతున్నారు. ఇదిలా ఉంటే.. ఉపరితల ద్రోణి, అల్పపీడనం కారణంగా గత మూడు రోజులుగా విజయవాడ, గుంటూరు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వరుసగా వరదలు వస్తుండటంతో లంక గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**శ్రీశైలం జలాశయం నాలుగు గేట్లు ఎత్తివేత**

ఎగువన జూరాల, తుంగభద్ర నుంచి భారీ వరద శ్రీశైలానికి చేరుతుంది. దీంతో అప్రమత్తం అయిన అధికారులు 4 గేట్లను అడుగులు ఎత్తి వచ్చిన వరదను వచ్చినట్లు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం శ్రీశైలానికి ఇన్ఫ్లో 1,74,197 క్యూసెక్కులు వస్తుండగా.. నాలుగు గేట్లు, కుడి, ఎడమ విద్యుత్ కేంద్రాల ద్వారా దిగువకు 1,72,800 క్యూసెక్కుల వరద నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు.. ప్రస్తుత నీటిమట్టం 882.10 అడుగుల వద్ద కొనసాగుతుంది.



## నా స్థాయి ఉంటేనే
# శత్రువుగా భావిస్తా

- సీఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు
- కవి అందెశ్రీ రచించిన హసిత భాష్పాలు పుస్తకాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ కవి అందెశ్రీ రచించిన హసిత భాష్పాలు పుస్తకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సమాజం కవులకు, పోరాటానికి స్ఫూర్తినిచ్చిన గడ్డ అని కొనియాడారు. ఉద్యమంలో ప్రజలకు ఎంతో మంది కవులు స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. గూడ అంజన్న, దశరథి, కాళోజీ, అందెశ్రీ, గద్దర్, గోరెటి వెంకన్న ఇలా అనేక మంది ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. కొందరు నకిలీ ఉద్యమకారులు తామే ఉద్యమకారులమని చెప్పుకుంటూ తిరుగుతున్నారని విమర్శించారు. వారు అలా చెప్పుకొని తిరగడానికి కారణం.. నిజమైన ఉద్యమకారులు ఎవ్వరూ కూడా మేము ఉద్యమకారులం అని చెప్పుకోకవడం అని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. నిజమైన ఉద్యమకారులంతా గర్వంగా చెప్పుకోవాలని.. మీ వల్లే తెలంగాణ వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాల్లో తాను ఎవరినీ శత్రువులుగా చూడను.. అలా చూడాలన్నా వాళ్ళకి ఆ స్థాయి ఉండాలని అన్నారు.

## ప్రజా పాలన ప్రభుత్వాన్ని
# ఆశీర్వదించండి

- ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి
- కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచింది
- అధికారంలో ఉన్న పార్టీగా జూబ్లీహిల్స్ గెలిస్తే అభివృద్ధి సాధ్యం
- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఉప ఎన్నికల్లో అధికారంలో ఉన్న పార్టీ గెలుస్తేనే ఆ నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమని, ప్రజా పాలన ప్రభుత్వాన్ని ఆశీర్వ దించాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఇన్చార్జి లు , ముఖ్య నేతలతో మంత్రులు పొన్నం ప్రభాకర్,తుమ్మల నాగేశ్వరరావు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అజారుద్దీన్, కార్పోరేషన్ చైర్మన్ లు అనిల్ ఈరవర్తి, జంగా రాఘవ రెడ్డి,రాయల్ నాగేశ్వర రావు,గుత్తా అమిత్ రెడ్డి, కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి , బూత్ ఇన్చార్జి లు ,ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడారు. జూబ్లీహిల్స్ లో ఎమ్మెల్యే అకాల మరణంతో ఉప ఎన్నిక అనివార్య కారణాల వల్ల వచ్చింది. జూబ్లీహిల్స్ లో చాలా సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేయాలి. గతంలో ఈ నియోజకవర్గం నిర్లక్ష్యానికి గురైంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వండి.. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచింది. ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుంది. కొత్త రేషన్ కార్డులు అందిస్తున్నాం..ఎన్నిక వచ్చిందని జూబ్లీహిల్స్ కే రేషన్ కార్డులు పరిమితం కాలేదు.. రాష్ట్రం మొత్తం రేషన్ కార్డులు అందిస్తున్నాం. సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం.. ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం. హైదరాబాద్ లో రోడ్లు ,డ్రైనేజీ ,శానిటేషన్ వ్యవస్థ అభివృద్ధి చేస్తున్నాం. హైదరాబాద్ ను ప్రపంచ పటంలో నిలిపే విధంగా అభివృద్ధి చేస్తున్నాం. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం లో కృష్ణా ,గోదావరి జలాలు తప్ప అదనంగా ఒక చుక్క నీరు కూడా తేలేదు. హైదరాబాద్ మౌలిక సదుపాయాలు కల్పించడం లో గత ప్రభుత్వం విఫలం అయింది. నడుస్తున్న బండి కి మరింత మద్దతు ఇచ్చి ..హైదరాబాద్ అభివృద్ధి మరింత జరగాలి. నగరంలో ఎక్కడ చూసినా జూబ్లీహిల్స్ గెలుస్తుంది అని వినబడాలి. హైదరాబాద్ మరింత అభివృద్ధి జరగాలంటే ప్రభుత్వానికి మీ ఆశీర్వాదం ఉండాలి. ఈ ఉప ఎన్నిక జూబ్లీహిల్స్ సమస్యల పరిష్కారానికి ఉపయోగించుకోవాలి... జూబ్లీహిల్స్ రూపు రేఖలు మార్చుకోవాలి. ఎక్కడికి వెళ్లినా జూబ్లీహిల్స్ కాంగ్రెస్ గెలుస్తుంది అనే మాట తీసుకోవాలి అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# తెలంగాణకి భారీ వర్ష సూచన

- రాష్ట్రంలోని 9 జిల్లాలకు ఎల్లో అలర్ట్
- అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన వాతావరణ శాఖ



తెలంగాణ బ్యూరోప్రతినిధిః అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో 3 రోజుల పాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. నేడు నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముంది. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా 9 జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, వికారాబాద్, మెదక్, జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశముంది.

మరోవైపు తెలంగాణలోని ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. వివిధ మండలాల్లో తెల్లవారుజాము నుంచి కుండపోతగా వర్షం కురుస్తోంది. దీంతో వాగులు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. సిరికొండలోని చికమాన్ వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. వాగుల ఉద్ధృతి వల్ల పలు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. నిర్మల్ జిల్లా కడెం జలాశయానికి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. భైంసా గడ్డెన్న వాగు ప్రాజెక్టుకు కూడా వరద పెరిగింది. ప్రాజెక్టు 2 గేట్లు ఎత్తి 4,571 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుత ఇన్ఫ్లో 6,484 క్యూసెక్కులుగా ఉంది.



ఇబ్బందులలో నవ్వగల వారిని నేను ప్రేమిస్తాను
- లియోనార్డో డా విన్సీ.



ఈ రోజు కోసం, కొంచెం నవ్వండి
- జేమ్స్ ఎ. మర్ఫీ



మీరు పెద్ద చిరునవ్వు ధరిస్తే ప్రజలు పాత దుస్తులను చాలా అరుదుగా గమనిస్తారు
- మిల్టన్ సి. లీ

# నక్సల్స్‌తో చర్చలు జరిపి మీరేం సాధించారు

- ఆపరేషన్ కగార్ ఎందుకు ఎత్తివేయాలి
- నక్సల్స్ ముక్త్ భారత్ మా ధ్యేయం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్
- కరీంనగర్‌లో నక్సల్స్ నరమేధం-మేధోమథనం చర్చలో పాల్గొన్న కేంద్ర మంత్రి
- నక్సల్స్ చేతిలో బలైన ఏబీవీపీ విద్యార్థులకు నివాళి అర్పించిన బండి సంజయ్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: పేదరికం ఉన్నంత కాలం నక్సలిజం ఉంటుందని, ఆపరేషన్ కగార్ ను ఆపి నక్సలైట్లతో చర్చలు జరపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ చెప్పడం హాస్యాస్పదమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. నక్సలైట్లతో గతంలో చర్చలు జరిపిన కాంగ్రెస్ ఏం సాధించిందని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నంత కాలం నక్సలైట్ల నిషేధం విధించిన కేసీఆర్ అధికారం పోగానే చర్చలంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని మండిపడ్డారు. నక్సలైట్ల సమస్య సామాజిక కోణంగా చూడాలని మాట్లాడుతున్న పౌర హక్కులు, మానవ హక్కుల సంఘం నేతలు మాట్లాడటం సిగ్గు చేటన్నారు. నక్సలైట్ల చేతిలో వేలాది మంది అమాయక ప్రజలు చనిపోయినప్పుడు సామాజిక కోణం గుర్తుకురాలేదా? అని ప్రశ్నించారు. నక్సల్స్ దురాగతాలవల్ల దాదాపు 50 వేల మంది చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 9 వేల మంది పోలీసులు నక్సల్స్ తూటాలకు బలయ్యారని వాపోయారు. ఆపరేషన్ కగార్ ను ఆపే ప్రసక్తే లేదని, నక్సలైట్లను ఏరిపారేసే కార్యక్రమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. 2026 మార్చి నాటికి దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించి నక్సల్ ముక్త్ భారత్ గా మార్చి తీరుతామని ఉద్ఘాటించారు. రాజకీయాల్లోకి రాకుండా ఏబీవీపీలో ఫుల్ టైమర్ గా ఉంటూ సేవలందించాలని గతంలో భావించానని, విద్యార్థి సమస్యలపై పోరాడుతున్న తనపై అనేక కేసులుండటంతోనే రాజకీయాల్లోకి వచ్చి పోరాటాలు చేయాల్సి వచ్చిందన్నారు. కరీంనగర్ లో ఈరోజు సాయంత్రం ఏబీవీపీ కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు నక్సల్స్ నరమేధం-మేధోమథనం చర్చలో కేంద్ర మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఏబీవీపీ ప్రాంత ప్రముఖ్ మాదాసి బాబూరావు, విభాగ్ ఇంఛార్జ్ అన్నల్ దాస్ మురళి, సంయుక్త కార్యదర్శి ముత్యాల రాకేశ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నక్సల్స్ చేతిలో బలైన ఏబీవీపీ విద్యార్థులకు నివాళి అర్పించిన బండి సంజయ్ అనంతరం చేసిన ప్రసంగం వివరాలిలా ఉన్నాయి. 2026 మార్చి నాటికి నక్సలిజాన్ని నిర్మూలించి తీరుతామని ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో హోంమంత్రి అమిత్ షా ప్రకటించి ఆపరేషన్ కగార్ పేరుతో ఆ దిశగా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నారు. అదే సమయంలో నక్సలిజం సామాజిక సమస్య. పేదరికం ఉన్నంత కాలం నక్సలిజం ఉంటుందని, నక్సల్స్ తో చర్చలు జరపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నరు. ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని, చర్చలే పరిష్కారమని ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ చెబుతున్నడు. ఈ నేపథ్యంలో నక్సల్స్ నరమేధం..మేధో మథనం పేరుతో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చర్చా కార్యక్రమం నిర్వహించడం అభినందించదగ్గ విషయం.

యూపీఏ హయాంలో 200 జిల్లాలకు విస్తరించిన నక్సలిజం.. మోదీ హయాంలో 12 జిల్లాలకే పరిమితమైంది. రాబోయే మార్చి నాటికి ఆయా జిల్లాల్లోనూ నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించి తీరుతాం. నక్సలిజం ఆవిర్భించినప్పటి నుండి నేటి వరకు దాదాపు 50 వేల మందిని నక్సల్స్ పొట్టన పెట్టుకున్నారు. దాదాపు 9 వేల మంది పోలీసులు నక్సల్స్ తూటాలకు బలయ్యారు. భారీ ఎత్తున మౌలిక వసతుల విధ్వంసం జరిగింది. ఆర్థిక కార్యకలాపాలకు అనేక అడ్డంకులు ఏర్పడినయ్. అభివృద్ధి కుంటుపడింది. నక్సలిజం నరమేథంతో ప్రజాస్వామ్య విలువలపట్ల ప్రజలకు విశ్వాసం సన్నగిల్లింది. విద్య, ఆరోగ్యం, టెలికం, రవాణా రంగాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. పేద ప్రజల కోసం పోరాడుతున్నామని తుపాకీ పట్టిన నక్సలైట్లవల్ల ఆ పేదలకే అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందకుండా చేశారు. పంద్రాగస్టునాడు జాతీయ పతాకాన్ని కూడా ఎగరనీయని నక్సలైట్లు ఈ దేశ భక్తులు? దీనిని దృష్టిలో ఉంచుకునే నరేంద్రమోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం నక్సలిజం నిర్మూలనకు కంకణం కట్టుకుంది.

2015లో మూడు దశల వ్యూహం(భద్రత , అభివృద్ధి , హక్కులు భాగస్వామ్యం పేరుతో నేషనల్ పాలసీ అండ్ యాక్షన్ ప్లాన్‌ను రూపొందించి అమలు చేస్తోంది. వీటితోపాటు ప్రత్యేక పథకాలను అమలు చేస్తోంది. రాష్ట్రాలకు భద్రతా వ్యయానికి అవసరమైన నిధులిస్తోంది. మౌలిక వసతులను పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తోంది. భద్రతా బలగాలు, ప్రజల మధ్య పరస్పరం నమ్మకం పెంపొందిస్తోంది.

దేశం కోసం, నక్సలిజానికి వ్యతిరేకంగా ఏబీవీపీ చేసిన పోరాటాలు అసామాన్యం. ఎంతో మంది బలిదానం చేశారు. దేశం కోసమే తప్ప ఏనాడూ స్వలాభం కోసం పనిచేయలేదు చంపుతామని నక్సలైట్లు వార్నింగ్ ఇచ్చినా వెరవకుండా జాతీయవాదం కోసం, విద్యారంగ సమస్యలపై పోరాడి బలిదానమయ్యారు. నమ్మిన సిద్దాంతం కోసం పనిచేసిన ఏబీవీపీ త్యాగాలు వెలకట్టలేనివి. చత్తీస్ ఘడ్ లో నక్సలైట్లు జనతన సర్కార్ పేరుతో తుపాకులు పట్టి అమాయక ప్రజలను కాల్చి చంపారు. చదువుకుంటామంటే స్కూల్స్ కూడా ఓపెన్ చేయనీయలేదు. ప్రశ్నిస్తే కాల్చేసి చంపేశారు. పేదరికాన్ని నిర్మూలిస్తామని చెప్పిన నక్సలైట్లు అక్కడ సాధించిన అభివృద్ధి ఏమిటి? నక్సలైట్ల మూలంగానే దేశంలో చత్తీష్ ఘడ్ అత్యంత పేదరికంతో బాధపడుతోంది. ఆశ్చర్యమేందంటే నక్సలైట్ల ఆగడాలు దారుణంగా ఉన్నా రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, కేసీఆర్ వంటి వారు మాత్రం పేదరికం ఉన్నంత కాలం నక్సలిజం ఉంటుందని, వాళ్లతో చర్చలు జరపాలని, ఆపరేషన్ కగార్ నిలిపేయాలని మాట్లాడుతున్నరు. దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే నక్సలైట్లు ఉన్న చోటే అత్యధికంగా పేదరికం ఎందుకు ప్రబలింది? నిజం చెప్పాలంటే నక్సలైట్లు ఉన్నచోటే పేదరికం, హింస ఎక్కువైంది. అందుకే నక్సల్స్ నిర్మూలనే లక్ష్యం పెట్టుకుని ముందుకు సాగుతున్నం. నక్సలైట్లతో కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో చర్చలు జరిపింది కదా? ఏం సాధించారు? దశాబ్దాల తరబడి చర్చలు జరిపినా ఏం సాధించారు? తూపాకీని టేబుల్ పై పెట్టి చర్చలు చేస్తే న్యాయం జరుగుతుందా? నక్సలైట్ల మీద అంత ప్రేమ ఉంటే రాష్ట్రంలో నక్సలైట్లపై విధించిన నిషేధాన్ని ఎత్తేయమనండి. 10 ఏళ్లు సీఎంగా ఉన్నప్పుడు ఈ మాటలెందుకు గుర్తుకురాలే. ఆయనెందుకు చర్చలు జరపలేదు? నక్సల్స్ పై నిషేధం ఎందుకు విధించారు. సిగ్గుండాలే ఆ మాటలనడానికి? అర్బన్ నక్సల్స్ పేరుతో నిషేధం ఉన్న సంస్థలకు అనుకూలంగా మాట్లాడుతుంటే.. వాళ్లను విద్యా కమిషన్ లో సభ్యులుగా నియమిస్తే సమాజానికి ఏం సందేశం పంపుతున్నారు?

నక్సలిజం సామాజిక సమస్యగా చూడాలంటూ మానవ హక్కుల, పౌర హక్కుల సంఘం నాయకులు మాట్లాడటం ఆశ్చర్యమేస్తోంది. మావోయిస్టుల చేతిలో తుపాకులున్నాయి. గిరిజనులను, అమాయకులను కాల్చి చంపుతున్నారు. బాంబులు పెట్టి పోలీసులను చంపుతున్నారు. తుపాకులు చేతపట్టి కాల్చి చంపడాన్ని సామాజిక కోణంతో చూడాలనడం ఏం పద్దతి. బాంబులు (క్లైమోర్ మైన్స్) అమర్చి పోలీసులను తునాతునలు చేసి చంపుతుంటే సామాజిక కోణంతో చూడాలా? మహాముత్తారంలో ఎస్ఐ భార్య శ్రీమంతం చేసుకునే సమయంలో బాంబులు పెట్టి నక్సల్స్ ఆ ఎస్ఐని, కానిస్టేబుల్ ను చంపేస్తే సామాజిక కోణం గుర్తుకురాలేదా? దూరదర్శన్ జర్నలిస్టును, బీజేపీ నాయకులు సామ జగన్మోహన్ రెడ్డి, మధుసూదన్ గౌడ్, రామన్నగోపన్నలను చంపినప్పుడు సామాజిక కోణం గుర్తుకురాలేదా? గిరిజనులను, అమాయక ప్రజలను ఇన్ ఫార్మర్ల పేరుతో కాల్చి చంపుతుంటే సామాజిక కోణం గుర్తుకురాలేదా? అంతెందుకు మీ కాంగ్రెస్ నాయకులను ఎంతో మంది చంపేశారు. శ్రీపాదరావు, చిట్టెం నర్సిరెడ్డి, రాగ్యానాయక్ వంటి అజాత శత్రువులను కూడా నక్సల్స్ ను కూడా నిర్దాక్షిణ్యం చంపేశారు కదా... అప్పుడు సామాజిక కోణం గుర్తుకురాలేదా? ఇదేం ద్వంద్వ నీతి? తుపాకీ వీడితేనే సామాజిక కోణమైనా, చర్చలైనా, పరిష్కారాలైనా చూపేది. బాక్సైట్ తవ్వకం కోసమే చత్తీష్ ఘడ్ లో నక్సలైట్లను చంపుతున్నారని అర్బన్ నక్సలైట్లు కొందరు ఈ మధ్య విపరీతమైన దుష్ప్రచారం చేస్తున్నారు. వాళ్లను నేనొక్కడే అడుగుతున్నా గనుల తవ్వకాలు 1947 నుండి జరుగుతున్నాయి కదా? నక్సలిజం తీవ్రంగా ఉన్న సమయంలో కూడా తెలంగాణ, చత్తీష్ ఘడ్ ప్రాంతాల్లో గనుల తవ్వకాలు జరిగాయి కదా? బాక్సైట్ సహా గనులు జాతీయ సంపద. ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం గనుల తవ్వకాలు కొనసాగుతూనే ఉంటాయి. భవిష్యత్తులోనూ కొనసాగుతాయి. దానికి, నక్సల్స్ నిర్మూలనకు సంబంధమేముంది?

మేం బ్యాలెట్ తోనే సమాధానం చెప్పాలంటున్నం.. వాళ్లు మాత్రం బుల్లెట్ తో జవాబిస్తమంటున్నరు. ప్రజాస్వామ్యమనే ఒరలో బ్యాలెట్, బుల్లెట్ ఒకేచోట ఇమడలేవు? తుపాకీ వీడితేనే చర్చలైనా, పరిష్కారాలైనా చూపేది. ప్రజాస్వామ్యంలో తుపాకీ ఒక్కరే పట్టాలి. అది పోలీసోడే కావాలి. ఆ పోలీసోడు పట్టిన తుపాకీ ప్రజలకు రక్షణ కవచం కావాలి. అంతే తప్ప ఎవరు పడితే వాళ్లు తుపాకీ పట్టి మనుషులను చంపుతామంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు. ఏరిపారేసి తీరుతాం. మోదీ, అమిత్ షా నాయకత్వంలో వచ్చే మార్చి నాటికి నక్సలిజాన్ని అంతం చేస్తాం. నక్సల్స్ ముక్త్ భారత్ ను ఆవిష్కరించి తీరుతాం.

## మట్టి విగ్రహాలను ప్రతిష్టించి పూజించాలి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: వినాయక చవితి సందర్భంగా మట్టి విగ్రహాలను ప్రతిష్టించి పూజలు నిర్వహించాలని జిహెచ్ఎంసి సూచించారు. హైదరాబాద్ నగర ప్రథమ పౌరురాలు గద్వాల్ విజయలక్ష్మి మేయర్ ను జై గణేష్ భక్తి సమితి చేర్మెన్ కేఎస్ ఆనంద్ రావు ఆధ్వర్యంలో కొద్దిరోజులలో జారగబోయే గణపతి ఉత్సవాలు సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కొరకు రాష్ట్రలో అందరికి ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలు ఇవ్వాలి అని మా వాలంటీర్ల సహకారం కుడా తీసుకొని ప్రక్యాఎతిని, చెరువులను కాపాడాలి అని వివరించడం జరిగింది అందుకు మేయర్ సానుకూలంగా స్పందించి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తోడుగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో లయన్ అన్నెం కోటిరెడ్డి పర్యావరణ పరిరక్షకులు సునీతా రెడ్డి పాల్గొన్నారు.

## వాగుల ఉధృతి రాకపోకలకు అంతరాయం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మహబూబాబాద్ జిల్లాలో వర్షాలు విస్తారంగా కురుస్తుండటంతో వాగులు పొంగిపొర్లుతున్నాయి. ముఖ్యంగా బయ్యారం మండలం నామాలపాడు ప్రాంతం వద్ద భారీ వరద నీరు రోడ్డుపైకి చేరింది. దాంతో మహబూబాబాద్ఇల్లందు రహదారిపై రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వాగులలో ఉధృఎతంగా ప్రవహిస్తున్న వరదనీరు రహదారులపైకి చేరడంతో వాహనదారులు ఇరుక్కుపోయే పరిస్థితి తలెత్తింది. పలు ప్రాంతాల్లో చిన్న వాహనాలను పోలీసులు, స్థానికులు ఆపివేస్తూ అప్రమత్తం చేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రయాణాలు చేయవద్దని అధికారులు సూచిస్తున్నారు. గ్రామాల మధ్య రహదారులు కూడా అనేక చోట్ల దెబ్బతిన్నాయి. వరద కారణంగా పంట పొలాలు కూడా ముంపుకు గురవుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వరద ప్రభావిత ప్రాంతాల్లో రక్షణ చర్యలు, పర్యవేక్షణ చేపట్టారు. అవసరమైతే సహాయక బృఎందాలను రంగంలోకి దింపేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మొత్తంగా, మహబూబాబాద్ జిల్లాలో వాగులు పొంగిపొర్లుతుండటంతో రవాణా వ్యవస్థ దెబ్బతింది. ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు జారీ అయ్యాయి.

# శ్రీశైలం జలాశయానికి కొనసాగుతున్న వరద..



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కృఎష్ణా నది పరివాహాక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో శ్రీశైలం జలాశయానికి జురాల, సుంకేసుల నుంచి వరద ప్రవాహం కొనసాగుతోంది. ఫలితంగా శ్రీశైలం జలాశయం నిండుకుండలా మారింది. ఈ క్రమంలో ప్రాజెక్టు మూడు గేట్లు ఎత్తి అధికారులు నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టు ఇన్ఫ్లో 1,61,382 క్యూసెక్కులు ఉండగా, ఔట్ఫ్లో 1,46,474 క్యూసెక్కులు ఉంది. అలాగే, ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 882.10 అడుగులకు చేరుకుంది. కాగా, ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో భారీగా పర్యాటకులు శ్రీశైలానికి క్యూకడుతున్నారు.

# నేడే సారీ వాక్

- జేఎన్టీయూ నుండి ఫోరం మాల్ వరకు ఫోరం మాల్ నుండి జేఎన్టీయూ వరకు
- మహిళలు చీరలు ధరించి హాజరు కావాలి
- హలో హైదరాబాద్ స్పోర్ట్స్ అండ్ ఈవెంట్స్ అధ్యక్షురాలు లక్ష్మి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: చేనేత కార్మికులను ప్రోత్సహించేందుకు మహిళల్లో చైతన్యం నింపేందుకు ఆదివారం సారీ వాక్ నిర్వహిస్తున్నట్లు హలో హైదరాబాద్ స్పోర్ట్స్ అండ్ కల్చర్ అధ్యక్షురాలు లక్ష్మి తెలిపారు. ఉదయం 6 గంటలకు మూడు కిలోమీటర్ల దూరం వరకు సారీ వాక్ నిర్వహించడం జరుగుతుందని, వ్యవసాయ వృఎత్తి తర్వాత రెండవ అతిపెద్ద వృఎత్తి చేనేత రంగం కావడం చేనేత రంగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, ఇందులో భాగంగా జేఎన్టీయూ నుండి ఫోరమ్ మాల్ వరకు ఫోరం మాల్ నుండి జేఎన్టీయూ వరకు సారీ వాక్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. జేఎన్టీయూ ఆడిటోరియంలో సభ ఇన్ నిర్వహించడం జరుగుతుందని, ఆగస్టు 17న ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన సారీ వాక్ కార్యక్రమంలో పాల్గొనే మహిళలు తప్పనిసరిగా చీర ధరించి ఉండాలని తెలిపారు. చేనేత కళాకారులను ప్రోత్సహించడంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని తలపెట్టినట్లు ఆమె వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, విశిష్ట అతిథిగా పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ లు హాజరవుతారని తెలిపారు. తాము నిర్వహించ తలపెట్టిన సారి వాక్ కార్యక్రమానికి సహకరిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్, హైడ్రా కమిషనర్ రంగనాథ్ లతోపాటు ఇతర మేధావులు విజ్ఞులు ఆలోచనపరులకు కృఎతజ్ఞతలు తెలిపారు.

## రుతుపవనాల దృష్ట్యా ముందస్తు భద్రతా సన్నాహాలు ముమ్మరం చేసిన దక్షిణ మధ్య రైల్వే

### జోన్ వ్యాప్తంగా సమగ్ర భద్రతా చర్యలను సమీక్షించిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ సికింద్రాబాద్లోని రైల్ నిలయంలో వర్షాకాలం దృఎష్ట్యా ముందస్తు చర్యలపై , ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. భారీ వర్షాల వల్ల ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి జోన్ సంసిద్ధతను అంచనా వేయడం, నిరంతరాయంగా, సురక్షితమైన రైలు కార్యకలాపాలను నిర్ధారించడంపై ఈ సమావేశం దృఎష్టి సారించింది. ఈ సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్ ప్రధాన విభాగాధిపతులు పాల్గొన్నారు. వీరితోపాటు విజయవాడ, గుంతకల్ , గుంటూరు, సికింద్రాబాద్, హైదరాబాద్, నాందేడ్ మొత్తం ఆరు డివిజన్ల నుండి డివిజనల్ రైల్వే మేనేజర్లు (డి.ఆర్.ఏంలు), అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్లు (ఎ.డి.ఆర్.ఏంలు) డివిజనల్ ఇంజనీర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

జనరల్ మేనేజర్ సమీక్షకు ముందు విపత్తు నిర్వహణ గదిని తనిఖీ చేసి, 247 కార్యాచరణ సంసిద్ధత యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. సున్నిత ప్రాంతాల నుండి ప్రత్యక్ష ప్రసారాలను ఆయన పర్యవేక్షించారు. ఎప్పటికప్పుడు వాస్తవ పరిస్థితుల సమాచారం కొరకు స్థానిక, రాష్ట్ర అధికారులతో సన్నిహిత సమన్వయాన్ని కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో ముంపుకు ఎక్కువగా గురయ్యే వంతెనలు, సొరంగాలు, రోడ్ అండర్ బ్రిడ్జిలు (ఆర్.యూ. బి లు) వంటి సున్నితమైన మౌలిక సదుపాయాల సమీక్షపై ప్రాధాన్యతనిచ్చింది. ఈ సమావేశం ఉన్న కీలక ఆదేశాలలో ఈ దిగువన ఇవ్వబడినాయి. 24 గంటలూ అధికారులచే నియంత్రణ, విపత్తు నిర్వహణ కేంద్రాల నిర్వహణ. అత్యవసర నిల్వలు త్వరిత ప్రతిస్పందన కోసం ఇసుక, బ్యాలస్ట్, సిమెంట్, బండరాళ్లు పైవుల లభ్యతను నిర్ధారించుకోవడం. నిరంతర పర్యవేక్షణ కీలక ప్రదేశాలలో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించడం, 24 గంటలూ నిఘా నిర్వహించడం. త్వరిత మరమ్మతులు: పెండింగ్లో ఉన్న మరమ్మతు పనులను వెంటనే పూర్తి చేయడం లేదా అవసరమైతే తప్ప మిగిలిన వాటిని వాయిదా వేయడం. డ్రైనేజీ పంపింగ్: సునితమైన ప్రదేశాలు, స్టేషన్ యార్డులలో డ్రైనేజీ వ్యవస్థ యొక్క పనితీరును ధృఎవీకరించడం. జనరల్ మేనేజర్ వాస్తవ సమయ పరిస్థితులపై అవగాహన కల్పించడానికి భారీ వర్షాల సమయంలో అధికారులు తక్షణమే అప్రమత్తంగా ఉండాలని, ఫుట్ ప్లేట్ ద్వార పరిశీలన చేయాలని, తక్షణ చర్యలకు వీలు కల్పించాలని సూచించారు. అవరోధాల సమయంలో ప్రయాణీకులకు ఖచ్చితమైన సమాచారం అందించడానికి ప్రధాన స్టేషన్లలో హెల్ప్ డెస్కులను ఏర్పాటు చేయాలని కూడా ఆయన ఆదేశించారు.

పెరిగిన వృఎక్షసంపద వల్ల కలిగే ప్రమాదాన్ని గుర్తించిన జనరల్ మేనేజర్, కార్యాచరణ ప్రమాదాలను నివారించడానికి ట్రాక్లు, ఓవర్హెడ్ ఎక్విప్మెంట్ (ఓ.ఎచ్.ఈ) అడ్డంకుగా పెరిగిన చెట్లను నరికివేయడం, కత్తిరించడం లేదా నాచ్ చేయడం వంటి చర్యలను చేపట్టాలని సూచించారు. క్షేత్ర స్థాయి పర్యవేక్షకులు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా సమస్యను వెంటనే పరిష్కరించేలా చూసుకోవాలని ఆయన నొక్కి చెప్పారు. రుతుపవనాల సంసిద్ధత కేవలం కాలానుగుణ ప్రోటోకాల్ కాదు. ఇది ప్రయాణీకుల భద్రత, మౌలిక సదుపాయాల ఏర్పాటుకు మన చురుకైన విధానం యొక్క ప్రతిబింబం. ప్రతి పర్యవేక్షకుడు, ప్రతి బృఎంద సభ్యుడు అత్యవసరంగా ఖచ్చితత్వంతో వ్యవహరించాలి. అని పేర్కొంటూ, భద్రత, కార్యాచరణ నైపుణ్యం పట్ల దక్షిణ మధ్య రైల్వే యొక్క నిబద్ధతను సంజయ్ కుమార్ శ్రీవాస్తవ పునరుద్ఘాటించారు.

## వీధి కుక్కలపై రాంగోపాల్ వర్మ సంచలన ట్వీట్లు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రసిద్ధ దర్శకుడు రాంగోపాల్ వర్మ (ఆర్జీవీ) మరోసారి తన వ్యాఖ్యలతో చర్చనీయాంశమయ్యారు. తాజాగా ఆయన వీధికుక్కల అంశంపై వరుసగా ట్వీట్లు చేశారు. ఆర్జీవీ అభిప్రాయంలో, వీధికుక్కల దాడుల వల్ల మనుషులు ప్రాణాలు కోల్పోతున్నా, జంతు ప్రేమికులు మాత్రం కుక్కల హక్కులపై మాత్రమే గొంతు విప్పుతున్నారని విమర్శించారు. మీ విలాసవంతమైన ఇళ్లలో కుక్కలను పెంచుకోండి, ప్రేమించండి. కానీ వీధికుక్కలు ప్రాణాలు తీస్తున్నప్పుడు దత్తత తీసుకోవడానికి ముందుకు రారు అని ఆయన స్పష్టం చేశారు. అలాగే, కుక్కలు చనిపోతే కన్నీళ్లు కారుస్తారు కానీ మనుషులు చనిపోతే మాత్రం ఒక్క కంట నీరు పెట్టుకోవడం లేదు అంటూ ఆర్జీవీ ప్రశ్నించారు. గేటెడ్ కమ్యూనిటీల్లో వీధికుక్కల దాడులు జరగవని, పేదల బస్తీల్లోనే ప్రాణాలను బలి తీసుకుంటున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ఆర్జీవీ ట్వీట్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, నెటిజన్లలో తీవ్ర చర్చకు దారితీశాయి. కొందరు ఆయన అభిప్రాయాన్ని సమర్థిస్తుండగా, మరికొందరు జంతు సంరక్షణ కోణంలో విమర్శిస్తున్నారు.


గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం, డివిజన్ నెం. - 19, SLPZ, GHMC
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నెం.14/EE/DIV.No.19/SLPZ/GHMC/2025-26, తేది: 14-08-2025
పని పేరు: సివిల్ పనుల సంఖ్య (19). అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 389.90 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం : 18-08-2025 మ॥ 4.00 గం॥లకు. బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం: 25-08-2025 మ॥ 1.00 గం॥లకు మాత్రమే. అధికారి పేరు మరియు చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-19, GHMC, శ్రీ బి. భద్రు, సెల్: 9989930549. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-(FAC), డివిజన్-19, (SLPZ) సర్కిల్-20, GHMC
DIPR.RO.No.6605-PP/CL/Advt/1/2025-26 , Dt: 16-08-2025


# బీజేపి వారి వలలో బీసీలు పడొద్దు

### బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం స్టేట్ కోఆర్డినేటర్, డా. అవ్వారు వేణు కుమార్



బీసీలలో ముస్లింలు మొదటి నుంచీ ఉన్న వారే.మన రాష్ట్రంలోనూ, దేశవ్యాప్తంగా కూడా, సామాజికంగా వెనుకబడిన ముస్లిం వర్గాలు బీసీ జాబితాలో స్థానం పొందాయి. ప్రధాని సొంత రాష్ట్రం మైన గుజరాత్ లోను ,ఉత్తరప్రదేశ్లోను మధ్యప్రదేశ్లోను ,రాజస్థాన్లోనూ బిజెపి పాలిత రాష్ట్రాలన్నింటిలోనూ ముస్లింలు బీసీలలో స్థానం పొంది ఉన్నారు. వారిని బీసీ జాబితా నుంచి తొలగించడం అంటే రాజ్యాంగాన్ని తుంగలో తొక్కినట్లే. రాజ్యాంగం స్పష్టంగా చెబుతుంది బీసీ అనేది మతానికి సంబంధం లేదు, అది పూర్తిగా సామాజిక, విద్యాపరమైన వెనుకబాటు ఆధారంగా నిర్ణయించబడుతుంది. ఆర్థిక స్థోమతకు దీంట్లో సంబంధం లేదు.అంతే కాకుండా, రాజ్యాంగం మత ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వడాన్ని అనుమతించదు, కానీ మతం పక్కన పెట్టి వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు ఇవ్వడాన్ని మాత్రం హామీ ఇస్తుంది. బీసీ జాబితాలోని ముస్లింలు హక్కు సంపాదించుకున్నవారు. దానిని ఎవరు కాల రాయ లేరు. ఇప్పుడు బీజేపీ చేసే ప్రయత్నం ఒక రాజకీయ మాయ. అసెంబ్లీలో బిల్లు పెట్టినప్పుడు నోరు మూసుకుని కూర్చున్న వారు, ఇప్పుడు బయటకు వచ్చి బీసీల పేరుతో నాటకాలు ఆడుతున్నారు. ఇది నిజానికి బీసీల మధ్య విభేదాలు సృఎష్టించి, ఐక్యతను చెరిపేసే కుట్ర. ఒక వర్గాన్ని బీసీల జాబితా నుంచి తీసేయడం అంటే మిగతా బీసీలకూ రేపు అదే పరిస్థితి రావడానికి తలుపు తెరవడం. హిందుత్వ ఎజెండా ను ముందుకు తేవడం ఈ విధంగా ప్రజల్లో గందరగోళం సృఎష్టించడం, వాస్తవాలను వక్రీకరించడం దీనినే వితండవాదం అంటారు. మండల కమిషన్ కు వ్యతిరేకంగా ఉద్యమం చేసింది బిజెపి వెన్నుముక ఆర్ఎస్ఎస్. 2018లో రాజ్నాథ్ సింగ్ కుల గణన చేస్తామని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడ్డాక మళ్ళీ వెనుకకు తీసుకున్నారు . సుప్రీంకోర్టులో 2021 లో కుల గణన నకు వ్యతిరేకంగా అఫిడవిట్ దాకాలు చేశారు. ఇప్పుడు తెలంగాణలో ప్రవేశపెట్టిన బిల్లును కేంద్రము గవర్నర్ను,రాష్ట్రపతిని నియంత్రణలో ఉంచుకొని బీసీ బిల్లు ను అడ్డుకుంటున్నారు. అట్లాగే తెలంగాణలో బిజెపి 8 మందిఎమ్మెల్యేలు,8 మంది ఎంపీలు బీసీ బిల్లు పై శాస్త్రీయమైన ఆలోచన చేయకుండా, ముస్లిం సాకు చూపిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ,మైనారిటీ సమాజం భవిష్యత్తులో బిజెపికి తగిన బుద్ధి తప్పకుండా చెప్పు తారు బీసీలరా తస్మాత్ జాగ్రత్త బీసీలు జాగ్రత్తగా ఉండాలి.మన హక్కులను కాపాడుకోవాలంటే, ఎవరి వలలో పడకుండా, మనలో మనం ఐక్యంగా నిలబడాలి. విచ్ఛిన్నకర శక్తులకు లొంగకూడదు. కాంగ్రెస్ పార్టీ జోహార్ లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ బీసీల రిజర్వేషన్ల పట్ల వ్యతిరేకంగా మాట్లాడిన వారే. అంతేకాకుండా బి ఆర్ ఎస్ పార్టీ స్థానిక సంస్థల 34% శాతం రిజర్వేషన్లు 22%శాతానికి తగ్గించిన చరిత్ర బి. ఆర్.ఎస్ పార్టీది .అనునిత్యం భవిష్యత్ బీసీ సమాజం కొరకు జస్టిస్ ఈశ్వరయ్య ,. చిరంజీవులు రిటైర్డ్ , బావ సారూప్యత గల సంస్థలతో పార్టీలతో ప్రొఫెసర్లతో , మేధావులతో, ప్రజా సంఘాలతో,విశ్వవిద్యాలయాల విద్యార్థి సంఘాల నాయకత్వంతో ,కలిసి వచ్చే వ్యక్తులతో, సంస్థల తో విడివిడిగా చర్చలు జరువు తున్నారు. మహోత్తమైన రాజకీయ శక్తిని బీసీఐఎఫ్ కూడగడుతున్నది . బీసీలంతా వారికి అండగా నిలబడ డం, వారి బాటలో నడుద్దాం. ఇప్పటికైనా మన ఓట్లు మనకే వేసుకొని,మన హక్కులు,రాజ్యాధికారం, సామాజిక న్యాయాన్ని సాధించుకుందాం అని స్పష్టం చేశారు.


AU SMALL FINANCE BANK A SCHEDULED COMMERCIAL BANK
AU SMALL FINANCE BANK LIMITED (A Scheduled Commercial Bank)
నమోదిత కార్యాలయం: 19-ఎ, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్ - 302001 (CIN:L36911RJ1996PLC011381)
అనుబంధం {నియమం 8(1)} స్వాధీనతా ప్రకటన చూడండి

"ఫైన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" తో ఏప్రిల్ 01, 2024 నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకం చేసిన వ్యక్తి "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ [యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002)] కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13 (12) మరియు రూల్ 3తో చదవబడిన అధికారాలను వినియోగించుకుంటూ, క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ పట్టికలో ఇవ్వబడిన వివరాల ప్రకారం, ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు రుణగ్రహీతలు ఆ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు: -

| రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత తనఖాదారు / హామీదారు / లోన్ అకౌంట్ నెం. | 13(2) నోటీసు తేదీ మరియు వ్యయం | | స్వాధీనం చేసుకున్న తేదీ |
|---|---|---|---|
| (Loan A/C No.) 22630000040515, చెరుకుపల్లి శ్రీనివాస్, చెరుకుపల్లి ప్రమీల | 18-జూలై-24 | Rs. 25,99,055/- 17-జూలై-24 నాటికి ఇరవై ఐదు లక్షల తొంభై తొమ్మిది వేల యాభై ఐదు రూపాయలు మాత్రమే | 12-ఆగస్టు-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ఇంటి ఆస్తి ఇంటి నం.34-2-44 (కొత్త GWMC ఇంటి నం) 2-45 (పాత G.P. ఇంటి నం.) 419 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ప్లింత్ వైశాల్యం మరియు మొత్తం 305.55 చదరపు గజాలు లేదా 255.47 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న బహిరంగ స్థలం, ఖిలా వరంగల్ మండలం నక్కలపల్లి గ్రామంలో ఉంది మరియు జిల్లా తూర్పు: 25 అడుగుల వెడల్పు గల రోడ్డు, పడమర: డి. వెంకటయ్య బహిరంగ స్థలం, ఉత్తరం: మన్నె కొమురయ్య బహిరంగ స్థలం, మన్నె రాజం, దక్షిణం: మన్నె బాబు రావు ఇల్లు | | | |
| (Loan A/C No.) 23630000039456, కోడెపాక రాజు, కోడెపాక కవిత | 25-జూన్-24 | Rs. 10,80,429/- 20-జూన్-24 నాటికి పది లక్షల ఎనభై వేల నాలుగు వందల ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే | 12-ఆగస్టు-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: వార్డు నెం.3లో 288.38 చదరపు గజాలు లేదా 241.12 చదరపు మీటర్ల విస్తీర్ణంలో H.N.3-109c ఉన్న ఓపెన్ ప్లేస్ కలిగిన RCC రూఫ్ హౌస్, హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం, నీరుకుల్ల గ్రామం & గ్రామపంచాయతి వద్ద మరియు వరంగల్, రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, పార్కా యొక్క విస్తరించిన పరిమితులలో ఉంది మరియు దీని సరిహద్దులు: తూర్పు: సిలువేరు శ్రీకాంత్ ఇల్లు, పడమర: బొర్రా కవిందర్ ఇల్లు, ఉత్తరం: G.P.రోడ్, దక్షిణం: అర్షం జనార్ధన్ ఇల్లు & ఓపెన్ ప్లేస్. | | | |
| (Loan A/C No.) 22660001440995, అలువల కరుణాకర్, అలువల కటాక్ష | 18-జూలై-24 | Rs. 9,90,898/- 17-జూలై-24 నాటికి తొమ్మిది లక్షల తొంభై వేల ఎనిమిది వందల తొంభై ఎనిమిది రూపాయలు మాత్రమే | 12-ఆగస్టు-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: పల్వేల్పుల రెవెన్యూ గ్రామం హన్మకొండ మండలం వరంగల్ అర్బన్ జిల్లాలో గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ పరిమితుల్లో మరియు వరంగల్ మరియు జాయింట్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ అధికార పరిధిలో ఉన్న 33.00 చదరపు గజాలు లేదా 400/1/B సైజులో 275.91 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఓపెన్ ప్లేస్ బేరింగ్ ఇం. నం. 32-3-67/2 ప్రకటనతో RCC రూఫ్ హౌస్. తూర్పు: 30-0 వైడ్ రోడ్, పశ్చిమం: విక్రేత భూమి, ఉత్తరం: రంజిత్ కుమార్‌కు విక్రయించబడిన విక్రేత యొక్క ఓపెన్ ప్లాట్, దక్షిణం: A సుజాతకు విక్రయించబడిన విక్రేత యొక్క ఓపెన్ ప్లాట్. | | | |

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు [చట్టం 2002] సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకం చేసిన వ్యక్తి స్వాధీనం చేసుకున్నాడని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8 (6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టిని ఆహ్వానించబడ్డాడు."
ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) ఛార్జీకి లోబడి ఉంటాయి.
తేది : 14/08/2025 స్థలం : తెలంగాణ సం/- అధీకృత అధికారి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

# 79వ స్వాతంత్ర్య దినోత్సవంలో
# దద్దరిల్లిన మోడీ ప్రసంగం!

- దేశ భవిష్యత్తు, అభివృద్ధి, ఐక్యత, ఆత్మనిర్భరతపై దృష్టి
- స్వాతంత్ర్య పోరాట యోధుల , జాతీయ నాయకుల త్యాగాలను గుర్తు చేసేలా ప్రసంగం
- ప్రతి భారతీయుడిని దేశాభివృద్ధిలో భాగస్వామ్యాన్ని గుర్తు చేసే స్ఫూర్తి
- దేశం మరింత బలంగా, శక్తివంతంగా, ప్రగతి-శీలంగా మారగలదని ప్రధాని స్ఫురణాత్మకంగా
- ఆర్థికంగా,సాంకేతికంగా,రక్షణ వ్యవస్థతో దేశం మారడానికి కావాల్సిన కార్యాచరణ

## బలమైన కుటుంబ వ్యవస్థ దిశగా అడుగులు!

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సిక్కిం ప్రభుత్వం ప్రకటించిన "శ్రవణ కుమార్ అవార్డు" ఒక మంచి ఆలోచన. మన సంస్కృతిలో తల్లిదండ్రులను చూసుకోవడం ఒక పవిత్ర కర్తవ్యం. కానీ నేటి కాలంలో ఆ విలువలు క్రమంగా తగ్గిపోతున్నాయి. కాబట్టి ప్రభుత్వమే ముందుకు వచ్చి ఇలాంటి ప్రోత్సాహకాలు ఇవ్వడం సమాజానికి ఒక కొత్త దిశ చూపుతుంది. ఈ అవార్డు వెనుక ఉన్న భావన చాలా లోతైనది. మన జీవితంలో తల్లిదండ్రులు అన్నది ఒక పెద్ద భరోసా. వారిని చూసుకోవడం అంటే కేవలం బాధ్యత కాదు, అది మనిషితత్వానికి ప్రతీకగా ఉండే మహత్తరమైన గుణం. భారతీయ సంస్కృతిలో కుటుంబం ఎప్పుడూ ఒక మూలస్తంభంగా నిలిచింది. పాశ్చాత్య దేశాలలో వ్యక్తిగత స్వేచ్ఛకు, వ్యక్తిగత స్వాతంత్ర్యానికి అధిక ప్రాముఖ్యత ఇచ్చినా, మన సంప్రదాయంలో "కుటుంబం అన్నది సమాజానికి బలం"అనే ఆలోచన బలపడి ఉంది. తల్లిదండ్రులను గౌరవించడం, వారి వృద్ధాప్యంలో వారిని చూసుకోవడం, వారికి సౌకర్యాలు కల్పించడం ఇవన్నీ మన సమాజం ఎప్పటినుంచో బలంగా నమ్మిన విలువలు. ఈ సందర్భంలో శ్రవణ కుమార్ కథ ప్రత్యేకంగా చెప్పుకోవాలి. తల్లిదండ్రులను భుజాలపై మోసుకుని తీర్థయాత్ర చేయించిన ఆయన కథ శతాబ్దాలుగా పిల్లల మనసుల్లో దయ, భక్తి, సేవా భావాలను నింపుతోంది. ఆ ఆలోచనని ఈరోజు సిక్కిం ప్రభుత్వం ఒక అవార్డు రూపంలో తిరిగి ప్రాణం పోసింది. ఇలాంటి అవార్డులు కేవలం ఒక గుర్తింపు మాత్రమే కాదు, సమాజానికి ఒక సందేశం కూడా. "తల్లిదండ్రులను చూసుకోవడం వలన మీరు గౌరవించబడతారు" అని ప్రభుత్వం చెప్పడం అనేది విలువల పునరుద్ధరణకు ఒక అద్భుతమైన అడుగు. నేటి తరం ఈ ఆలోచనను మరిచిపోతున్న సమయం లో ఇలాంటి చర్యలు తప్పనిసరి.నేటి జీవితంలో ఉద్యోగం కోసం వలసలు, పాశ్చాత్య జీవనశైలి ప్రభావం, అణు కుటుంబాల పెరుగుదల వలన ఈ విలువలు బలహీనమవుతున్నాయి. పెద్దలతో ఉండడాన్ని చాలామంది బాధ్యతగా కాకుండా భారంగా భావిస్తున్నారు. ఫలితంగా కుటుంబ బంధాలు విరిగిపోతున్నాయి .ఇలాంటి సమయంలో ప్రభుత్వం స్వయంగా ముందుకొచ్చి తల్లిదండ్రులను చూసుకునే పిల్లలకు పురస్కారం ఇవ్వడం చాలా ప్రాముఖ్యం ఉన్న విషయం. ఇది కేవలం ఒక వ్యక్తిని గౌరవించడం కాదుబీ మొత్తం సమాజానికి ఒక ఉదాహరణ చూపించడం.ఇలాంటి ప్రోత్సాహాలు వల్ల సమాజంలో ఒక కొత్త వాతావరణం ఏర్పడుతుంది. ఒక అవార్డు కోసం కాకపోయినా, తల్లిదండ్రులను చూసుకోవడం వల్ల గౌరవం లభిస్తుందని భావన వస్తుంది. ఆ భావన సమాజాన్ని తిరిగి కుటుంబ వ్యవస్థ వైపు నడిపిస్తుంది. భారతదేశం వంటి విస్తారమైన దేశంలో ఒకవైపు అంతరిక్ష పరిశోధనలు, సాంకేతిక విజ్ఞానంలో పురోగతి జరుగుతుంటే, మరోవైపు సాధారణ మనుషుల జీవితాలు మాత్రం అనేక సమస్యలతో నిండి ఉంటున్నాయి. ఈ విరుద్ధ దృశ్యం మన సమాజం ప్రస్తుతం ఎదుర్కొంటున్న సంక్లిష్టతను బలంగా చూపుతుంది. సమాజంలో ఇంకా లక్షలాది మంది తమ జీవనాధారం కోసం బిక్షాటన చేస్తున్నారు. వీరిలో చాలా మంది వృద్ధులు. వారిని చూసుకునే పిల్లలు లేరు, లేదా ఉన్నా వారిని విస్మరించారు. ఇలాంటి పరిస్థితుల్లో వారు వీధులపైకి వస్తారు. ఇది కేవలం పేదరికానికి గుర్తు కాదు, కుటుంబ బంధాలు వీగిపోయిన దుస్థితికి ప్రతీక.ఇంకోవైపు ఇప్పటి పరిస్థితుల్లో యువత నిరుద్యోగ సమస్య వల్ల , పెరగని జీవన ప్రమాణాల వల్ల వీర్య దాతలుగా మారుతున్నారు .ఇంకోపక్కా చైనా,రష్యా,జపాన్ లాంటి దేశాలు పిల్లలు కనమని పౌరుల్ని ప్రోత్సహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో బలమైన కుటుంబాలు ఏ దేశానికైనా ఎంత అవసరమో స్పష్టమవుతుంది. ఒక దేశం బలపడటానికి కేవలం సైనిక శక్తి, పరిశ్రమల వృద్ధి, ఆర్థిక శక్తి మాత్రమే సరిపోదు. నిజమైన బలం కుటుంబ వ్యవస్థ బలంగా ఉన్నప్పుడే వస్తుంది. తల్లిదండ్రులను గౌరవించడం, వారిని వృద్ధాప్యంలో చూసుకోవడం, పిల్లలకు విలువలు నేర్పడం బీ ఇవన్నీ సమాజానికి పునాది లాంటివి. కానీ ఈ విలువలు కాలక్రమేణా బలహీనపడుతున్నాయి. అలాంటి సమయంలో ప్రభుత్వం, సమాజం రెండూ కలసి ప్రజలకు ప్రోత్సాహాలు ఇవ్వాలి. మానవ వనరులు దేశానికి అతిపెద్ద సంపద. జనాభా ఎక్కువగా ఉండటం కొన్నిసార్లు భారంలా అనిపించినా, సరైన విధంగా ఉపయోగిస్తే అది గొప్ప బలంగా మారుతుంది. ప్రతి వ్యక్తికి ఉద్యోగం, స్థిరమైన ఆదాయం ఉంటే, అతను తన కుటుంబాన్ని సంతోషంగా పోషించగలడు. అలాంటి పరిస్థితిలో సహజంగానే ప్రజలు పిల్లలను కనడానికి, తల్లిదండ్రులను చూసుకోవడానికి ముందడుగు వేస్తారు. జీవన ప్రమాణాలు కూడా ముఖ్యమైనవి. ప్రజలు పిల్లలను కనడానికి ముందుకు రావాలంటే ముందు వారికి భరోసా ఉండాలి. "నా పిల్లకు భవిష్యత్తు ఉందా? నేను అతన్ని చదివించగలనా? నేను అతనికి ఆహారం, ఆరోగ్యం కల్పించగలనా?" అనే ప్రశ్నలకు అవును అనే సమాధానం రావాలి. ఇది సాధ్యమయ్యేది అప్పుడే, ప్రభుత్వం ఆరోగ్యం, విద్య, గృహం, ఆహారం వంటి ప్రాథమిక సౌకర్యాలు అందించినప్పుడు మాత్రమే. జీవన ప్రమాణాలు మెరుగుపడితే జనన రేటు కూడా సహజంగానే పెరుగుతుంది. ఇక తల్లిదండ్రుల సంరక్షణ అంశం కూడా ప్రోత్సాహం అవసరమైన రంగం. నేటి యువతలో చాలా మంది వృద్ధ తల్లిదండ్రులను చూసుకోవడాన్ని ఒక భారంగా భావిస్తున్నారు. అలాంటి ఆలోచనను మార్చి, వారిని చూసుకోవడం గౌరవం అని భావించేలా సమాజం నడిపించాలి. "శ్రవణ కుమార్ అవార్డు" వంటి కార్యక్రమాలు ఈ దిశలో సరైన అడుగులు. ప్రజలు కేవలం డబ్బు కోసం మాత్రమే కాకుండా, గౌరవం కోసం కూడా ఎన్నో పనులు చేస్తారు. ఒకవేళ సమాజంలో తల్లిదండ్రులను చూసుకునే పిల్లలకు ప్రత్యేక గౌరవం వస్తే, అది మరికొందరికి ప్రేరణ అవుతుంది. అందుకే ప్రోత్సాహం అనేది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు, గౌరవం మరియు గుర్తింపు కూడా కావాలి.కుటుంబ వ్యవస్థను పునరుద్ధరించడానికి ప్రోత్సాహాలు అత్యవసరం. పిల్లలు తమ తల్లిదండ్రులను చూసుకుంటే, వారి మనవళ్లు కూడా అదే విలువలు నేర్చుకుంటారు. ఈ విధంగా తరతరాలుగా కుటుంబ బలం కొనసాగుతుంది. ఇది చివరికి సమాజాన్ని, ఆ సమాజం ద్వారా దేశాన్ని బలపరుస్తుంది. ప్రభుత్వం ఏ దేశానికైనా ఒక మార్గదర్శక శక్తి. సమాజంలో ఏ విలువలు పెరగాలి, ప్రజల జీవన ప్రమాణాలు ఎలా ఉండాలి, కుటుంబ వ్యవస్థ ఎంత బలంగా నిలవాలి బీవీటన్నింటిని ప్రభావితం చేయగల శక్తి ప్రభుత్వానిది. తల్లిదండ్రుల సంరక్షణ, పిల్లల పెంపకం, జనన ప్రోత్సాహం వంటి విషయాల్లో ప్రభుత్వం సరైన విధానాలు రూపొందిస్తే, సమాజం సహజంగానే సానుకూల దిశగా పయనిస్తుంది. మొదటగా, ఉద్యోగ అవకాశాలు పెరగడం అత్యంత ముఖ్యం. యువతకు చదువుకున్న తర్వాత స్థిరమైన, గౌరవప్రదమైన ఉద్యోగం దొరకకపోతే, వారు నిరాశలో పడతారు. నిరుద్యోగం పెరిగితే కుటుంబాలు బలహీనపడతాయి. ఉద్యోగ భద్రత కల్పించడం ద్వారా యువతలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ఆ ఆత్మవిశ్వాసం వారిని పిల్లలను కనడానికి, తల్లిదండ్రులను చూసుకోవడానికి ప్రేరేపిస్తుంది. ఇక జీవనశైలి సౌకర్యాలు కూడా సమానంగా అవసరం. ఒకవైపు ఆరోగ్య సదుపాయాలు, మరోవైపు విద్యా అవకాశాలు, గృహ నిర్మాణ పథకాలు, ఆహార భద్రత బీ ఇవన్నీ కలిసి ఒక వ్యక్తికి స్థిరమైన జీవితం ఇస్తాయి. ఒక కుటుంబం బలపడాలంటే, వారికి ఈ సౌకర్యాలు అందుబాటులో ఉండాలి. ప్రభుత్వం వీటిని అందించగలిగితే ప్రజలు సహజంగానే కుటుంబ బంధాలను బలపరుస్తారు. మూడవది, వృద్ధాప్య సంరక్షణకు మద్దతు ఇవ్వాలి. చాలా కుటుంబాల్లో పిల్లలు తమ తల్లిదండ్రులను చూసుకోవడంలో ఇబ్బంది పడుతున్నారు. అలాంటి సందర్భాల్లో ప్రభుత్వం ప్రత్యేక పథకాలు రూపొందించి, పిల్లలకు భారం తగ్గించేలా చేయాలి. ఉదాహరణకు, ఆరోగ్య బీమా, వృద్ధుల కోసం పింఛన్లు, ఉచిత ఆరోగ్య సేవలు లాంటి పథకాలు ఉంటే, పిల్లలు తల్లిదండ్రులను చూసుకోవడంలో ఇబ్బంది పడరు. పిల్లల పెంపకానికి ప్రోత్సాహాలు ఇవ్వడం కూడా ముఖ్యం. రష్యా, చైనా లాంటి దేశాల్లో ఒక పిల్లవాడు పుడితే తల్లిదండ్రులకు ప్రత్యేక బోనస్లు, సబ్సిడీలు ఇస్తున్నారు. మన దేశంలోనూ ఇలాంటి పథకాలు అవసరం. ఒకవేళ పిల్లల పెంపకం కోసం ప్రభుత్వ మద్దతు ఉంటే, ప్రజలు మరింత నమ్మకంగా పిల్లలను కనడానికి సిద్ధపడతారు.

ఇక చివరగా, గౌరవం అనే అంశాన్ని కూడా ప్రభుత్వం ముందుకు తేవాలి. కేవలం డబ్బుతోనే విలువలు నిలవవు. సమాజంలో ఒక వ్యక్తి తల్లిదండ్రులను చూసుకున్నా, పిల్లలను బాగా పెంచినా, అతనికి ప్రత్యేక గుర్తింపు వస్తే, అది ఇతరులకు కూడా ప్రేరణ అవుతుంది. శ్రవణ కుమార్ అవార్డు ఈ దిశలో ఒక అద్భుతమైన ఉదాహరణ.తల్లిదండ్రుల పట్ల గౌరవం ,బాధ్యతను గుర్తించి గౌరవించడం ఎందఱో యువతను అదే మార్గంలో నడిచేలా చేస్తుంది. అటువంటి పిల్లల వల్ల తర్వాతి యువత కూడా ఇదే మార్గంలో నడిచి కుటుంబ వ్యవస్థను బలపరిచే అవకాశం ఉంటుంది.

తేజస్విని
హైదరాబాద్

> **15 ఆగస్టు 2025న భారతదేశం తన 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనం గా జరుపుకుంది. ఈ రోజు కేవలం స్వాతంత్ర్యాన్ని గుర్తు చేసుకునే వేళ మాత్రమే కాక, దేశ భవిష్యత్తు, అభివృద్ధి, ఐక్యత, ఆత్మనిర్భరతపై మన దృష్టిని పునరుద్ధరించే సందర్భంగా కూడా భావించవచ్చు.భారతదేశం 15 ఆగస్టు 2025న 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది. ఈ సందర్భంలో, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రసంగిస్తూ దేశాన్ని ఎదుర్కొం టున్న సవాళ్లను, సాధించిన విజయాలను, భవిష్యత్తు లక్ష్యాలను పౌరులకు వివరించారు. ఆయన ప్రసంగం స్వాతంత్ర్య పోరాట యోధుల , జాతీయ నాయకుల త్యాగాలను గుర్తు చేయడమే కాక, ప్రతి భారతీయుడిని దేశాభి వృద్ధిలో భాగస్వామ్యాన్ని గుర్తు చేసే స్ఫూర్తిని ఇచ్చింది.**

ప్రధాని మోడి ప్రసంగంలో ప్రధానంగా ఆత్మనిర్భర భారత్, సాంకేతిక, పరిశ్రమ, శక్తి, అంతరిక్ష రంగాల్లో దేశం సాధించిన పురోగతులు, యువతకు, మహిళలకు, రైతులు, పరిశ్రమల గురించి చెప్పారు. ఆయన ప్రసంగం కేవలం నివేదిక కాదు, దేశ ప్రజలకు భవిష్యత్తుకు దిశ చూపే దృక్పథం, ప్రతి పౌరుడికి బాధ్యతను, మరియు దేశాభిమానాన్ని స్ఫురణాత్మకంగా అందించే మార్గదర్శకం.

ఈ ప్రసంగం ద్వారా ప్రధాన మంత్రి మోడి, భారతదేశం భవిష్యత్తులో స్వావలంబన, సమగ్ర అభివృద్ధి, మరియు ప్రపంచ స్థాయిలో గౌరవప్రదమైన దేశంగా ఎదగడానికి తీసుకుంటున్న చర్యలను స్పష్టంగా ప్రతిపాదించారు. ప్రతి పౌరుడు, పరిశ్రమ, యువకులు, మహిళలు కలిసినప్పుడు, దేశం మరింత బలంగా, శక్తివంతంగా, ప్రగతిశీలంగా మారగలదని ఆయన స్ఫురణాత్మకంగా తెలిపారు.అలాగే భవిష్యత్తులో భారత్ గొప్ప దేశంగా ఆర్థికంగా,సాంకేతికంగా,రక్షణ వ్యవస్థతో మారడానికి కావాల్సిన కార్యాచరణను కూడా స్పష్టం చేసారు.

**1)స్వాతంత్ర్య సమరయోధులకు, జాతీయ నాయకులకు నివాళి :**

భారతదేశం 15 ఆగస్టు 2025న 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది. ఈ సందర్భంలో ప్రధాని నరేంద్ర మోడి స్వాతంత్ర్య సమర యోధులకు మరియు డా. శ్యామప్రసాద్ ముఖర్జీ వంటి జాతీయ నాయకులకు ప్రత్యేక నివాళి అర్పించారు. మన స్వాతంత్ర్య సమరంలో వీరి త్యాగాలు, కష్టాలు, ధైర్యం మన భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలుస్తాయనిబీ డా. ముఖర్జీ దేశ ఐక్యతను, సామాజిక సమగ్రతను బలపర్చడానికి చేసిన కృషి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ స్మరణ భారతీయులకు ఒక సందేశాన్ని ఇస్తుంది,గత నాయకుల స్ఫూర్తి ఆధారంగా నేటి సవాళ్లను అధిగమించాలి. జాతీయభక్తి, ఐక్యత, సామరస్యాన్ని ప్రతిదినం మన జీవితాల్లో అమలు చేయడం ప్రతి భారతీయుని బాధ్యత.

ఈ త్యాగాలను గుర్తు చేసుకోవడం ద్వారా యువతలో దేశభక్తి, జాతీయత, సామాజిక బాధ్యత పెరుగుతుంది. వీరి స్ఫూర్తి ఆధారంగా దేశం నూతన సవాళ్లను అధిగమించడంలో ముందుంటుంది. ప్రతి పౌరుడు తన జీవితంలో చిన్నచిన్న విధానాలతో దేశ అభివృద్ధికి తన భాగస్వామ్యాన్ని చూపితే, స్వాతంత్ర్య పోరాటంలో వీరు సాధించిన విలువలు మరింత మెరుగ్గా ప్రతిబింబిస్తాయి.

**2.ఆపరేషన్ సింధూర్ :**

ఆపరేషన్ సింధూర్, ఇటీవల జరిగిన భారత సైనిక విజయం , దేశ రక్షణ సామర్థ్యాన్ని ప్రపంచానికి చూపించింది. ప్రధాని ఈ విజయాన్ని ప్రస్తావించడం ద్వారా భవిష్యత్తులో దేశ భద్రతను మరింత బలపర్చడానికి ప్రభుత్వ దృష్టిని వివరించారు. ఆధునిక ఆయుధ వ్యవస్థల అభివృద్ధి, సైనిక శిక్షణ, వ్యూహాత్మక సిద్ధతలు ఈ విజయానికి కారణం. ఆపరేషన్ సింధూర్ విజయం భద్రతా రంగంలో భారతదేశానికి గుర్తింపు, భరోసా, మరియు సైనికుల సామర్థ్యాన్ని బలపరుస్తుంది. ఈ ఘట్టం భారత ప్రజలకు జాతీయ గర్వం, భద్రత పట్ల అవగాహన, మరియు దేశ సేవలో ప్రేరణనిస్తుంది.

ఈ మిషన్ ద్వారా దేశం రక్షణలో స్వావలంబనను, సైనిక శక్తి ప్రాముఖ్యతను మరింత బలపరచింది. ఆధునిక ఆయుధాలు, వ్యూహాత్మక శిక్షణలు, సైనికుల ప్రతిభ ఈ విజయానికి ప్రధాన కారణాలు.భద్రతా రంగంలో ఈ విజయం భరోసా కలిగిస్తుంది, దేశీయ ప్రజలకు గర్వాన్ని అందిస్తుంది, మరియు భవిష్యత్తులో ఉన్న సవాళ్లను ఎదుర్కోవడానికి నమ్మకాన్ని ఇస్తుంది. ప్రజలలో రక్షణ పట్ల అవగాహన పెరగడం, దేశ సేవలో ప్రేరణ పొందడం కూడా ఈ విజయంతో ప్రత్యక్షంగా జరుగుతుంది.

**3)సింధు జలాల ఒప్పందం :**

ప్రధాని ప్రసంగంలో, సింధు జలాల నీటి ఒప్పందంపై భారత్ తీసుకున్న దృఢమైన విధానం ప్రధానంగా హైలైట్ అయ్యింది. దేశీయ నీటి వనరుల సమతౌల్యం, సుస్థిర నిర్వహణ, భవిష్యత్తులో నీటి సంక్షేమ విధానాల రూపకల్పనకు ప్రభుత్వం దృష్టి పెట్టింది. అంతర్జాతీయ ఒప్పందాలతో దేశ స్వార్థాలను రక్షించడం, రైతులు, పరిశ్రమలు మరియు సామాన్య ప్రజల అవసరాలను తీర్చడం ముఖ్యంగా గుర్తించబడింది. ఈ విధానం దేశాభివృద్ధి, పర్యావరణ సుస్థిరత, మరియు సమగ్ర జాతీయ విధాన రూపకల్పనలో కీలకంగా ఉంటుంది.

ప్రకృతిని, పర్యావరణాన్ని రక్షించడం, సామాజిక మరియు ఆర్థిక అవసరాలను సమతౌల్యంగా నిర్వహించడం ద్వారా దేశాభివృద్ధికి దోహదం జరుగుతుంది. అంతర్జాతీయ ఒప్పందాల పరంగా సరియైన దృక్పథం పాటించడం దేశానికి గౌరవాన్ని, రాజకీయ, ఆర్థిక స్థిరత్వాన్ని అందిస్తుంది.

**4)దేశీయ చిప్ పరిశ్రమ:**

భారత సాంకేతిక రంగంలో ముఖ్యంగా చిప్ పరిశ్రమ, కృత్రిమ మేధస్సు, యంత్రాంగం మరియు సమాచార సంబంధ రంగాలలో దేశం గణనీయమైన పురోగతి సాధిస్తోంది. దేశీయ చిప్ పరిశ్రమలో పెట్టుబడులు, యువతకు సాంకేతిక నైపుణ్యాలను అందించడం, పరిశ్రమలకు కొత్త అవకాశాలను సృష్టించడం ప్రధాన లక్ష్యంగా ఉంది. ఇది దేశాన్ని దిగుమతులపై ఆధారపడకుండా, స్వయం సమర్థతను పెంచుతుంది. భవిష్యత్తులో భారతదేశాన్ని ప్రపంచ సాంకేతిక రంగంలో ముఖ్య స్థానంలో నిలపడానికి ఈ ప్రయత్నం దోహదం చేస్తుంది.

భవిష్యత్తులో, దేశీయ పరిశ్రమలు నూతన ఉత్పత్తులు, సాంకేతిక పరిష్కారాలను రూపొందించడానికి సులభతరం అవుతాయి. యువతకు సృజనాత్మకత పెంపొందించడం, పరిశ్రమలకు కొత్త అవకాశాలను సృష్టించడం దేశ ఆర్థిక వ్యవస్థను బలపరుస్తుంది.

**5)సుదర్శన్ చక్రా :**

ప్రధాని మోడి స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో 'సుదర్శన్ చక్రా' మిషన్ ప్రారంభం చేయనున్నట్లు ప్రకటించారు. 2035 వరకు, దేశం తన భద్రతా వ్యవస్థను విస్తరించి, బలపరిచి, ఆధునికీకరించడం లక్ష్యంగా పెట్టుకుంది. శ్రీకృష్ణ సుదర్శన్ చక్ర నుండి ప్రేరణ పొందిన ఈ మిషన్, యువ ప్రతిభను ఉపయోగించి పూర్తిగా భారతదేశంలో పరిశోధన, అభివృద్ధి మరియు తయారీ చేయబడుతుంది.

ఈ శక్తివంతమైన వ్యవస్థ కేవలం దాడులను నిరోధించడం మాత్రమే కాక, దాడికి ప్రతిఘటననూ కల్పిస్తుంది. ప్రధానమైన ప్రాంతాలు, పౌర ప్రాంతాలను రక్షించడానికి, దేశీయంగా రూపొందించిన ఐరన్ డోమ్ తరహా భద్రతా వ్యవస్థ ఇది.

**6)జీఎస్టీ సవరణలు – దీపావళి బహుమతి**

ప్రధాని మోడి ఈసారి పెద్ద పరిధిలో జీఎస్టీ (సామాన్య, సేవల పన్ను) సవరణలను ప్రకటించారు. దీపావళి సమయంలో ముఖ్య వస్తువుల పన్ను తగ్గింపు, ఎం ఎస్ ఎం ఈ లకు , స్థానిక వ్యాపారులు, వినియోగదారులకు సహాయమవ్వడం ప్రధాన లక్ష్యం.అలాగే, రిఫార్మ్ టాస్క్ ఫోర్స్ను ఏర్పాటు చేసి, ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడం, నిబంధనల భారం తగ్గించడం, పాలనను ఆధునికీకరించడం, 2047 వరకు 10 ట్రిలియన్ యు ఎస్ డి ఆర్థిక వ్యవస్థ కోసం భారత్ను సిద్ధం చేయడం ఉద్దేశ్యం.

**7)క్లీన్ ఎనర్జీ :**

భారతదేశం 2025లో క్లీన్ ఎనర్జీ రంగంలో 50 శాతం లక్ష్యాన్ని చేరడం గర్వప్రదమైన ఘట్టం. న్యూక్లియర్, సౌర, వాయు మరియు ఇతర పునరుత్పత్తి శక్తి వనరులపై ప్రభుత్వం పెట్టుబడులు పెంచింది. దేశం ఈ దిశలో కొనసాగించడం ద్వారా పరిశ్రమల అభివృద్ధి, పర్యావరణ రక్షణ, మరియు భవిష్యత్తు శక్తి భద్రతకు ముందంజలో ఉంది. ప్రజలు, పరిశ్రమలు మరియు ప్రభుత్వం కలిసి నూతన శక్తి పరిష్కారాలను అభివృద్ధి చేయడం దేశ భవిష్యత్తుకు ప్రేరణగా నిలుస్తుంది. ప్రజలు, పరిశ్రమలు, ప్రభుత్వం కలిసి ఈ శక్తి వనరులను సమర్థవంతంగా ఉపయోగించడం దేశ భవిష్యత్తుకు దోహదం చేస్తుంది. పర్యావరణ పరిరక్షణ, వనరుల సుస్థిర వినియోగం ద్వారా దేశం మరింత స్వావలంబనతో, స్థిర అభివృద్ధితో ముందుకు వెళ్తుంది.

**8 )సముద్రమంథన్:**

భారతదేశం సముద్రమంథన్ కార్యక్రమం ద్వారా సముద్రంలోని లోతైన ప్రాంతాలలో గ్యాస్ మరియు పెట్రోలియం వనరులను పరిశీలిస్తోంది. దీని ప్రధాన లక్ష్యం దేశానికి అత్యంత అవసరమైన ఇంధన వనరులను స్వయం సమర్థంగా అందించడం. లోతైన జల వనరుల అన్వేషణ ద్వారా దేశం భవిష్యత్తులో ఇంధన కొరతను ఎదుర్కోవడంలో సిద్ధంగా ఉంటుంది. ఈ కార్యక్రమంతో మాత్రమే కాకుండా, దేశంలోని ముఖ్యమైన ఖనిజ వనరులపై పరిశోధనలు కూడా జరుపుతున్నారు, తద్వారా పరిశ్రమలకు అవసరమైన మౌలిక వనరులు అందుబాటులోకి వస్తాయి. సముద్ర వనరుల సక్రమ వినియోగం, భద్రత మరియు పరిశ్రమల అభివృద్ధి కోసం కీలకంగా ఉంటుంది. ఈ ప్రాజెక్ట్ దేశ ఆర్థికాభివృద్ధి, పరిశ్రమల విస్తరణ, మరియు ఉద్యోగావకాశాల సృష్టికి దోహదం చేస్తుంది.

ఈ కార్యక్రమం ద్వారా యువత, పరిశోధకులు, సాంకేతిక నిపుణులు సమన్వయంగా పని చేయడం, పరిశ్రమలకు అవసరమైన మౌలిక వనరులను సమకూర్చడం జరుగుతుంది. దీని ఫలితంగా దేశం స్వీయ ఆధారితంగా, భవిష్యత్తులో ఇంధన పరంగా బలంగా నిలుస్తుంది.

**9)యువతకు ఉద్యోగాలు**

ప్రధాని మోడి 'పీఎం వికసిత్ భారత్ రొజ్గార్ యోజన' ప్రారంభమవుతుందని ప్రకటించారు. వచ్చే రెండు సంవత్సరాల్లో ఈ యోజన ద్వారా 3.5 కోట్ల ఉద్యోగాలు సృష్టించబడతాయి. కొత్తగా ఉద్యోగం పొందిన యువకులు నెలకు ?15,000 ఆర్థిక సహాయం పొందగలుగుతారు.ఈ ప్రాజెక్ట్ ద్వారా సుమారు 3 కోట్ల యువ భారతీయులు లబ్ధి పొందతారు. స్వతంత్ర భారత్ నుండి సంపన్న భారత్ దిశగా వేగవంతమైన మార్గంలో, యువతకు ఆర్థిక భద్రత, ఉద్యోగ అవకాశాలు అందించడం ముఖ్యంగా భావించబడుతుంది.

**10) హై పవర్డ్ డెమోగ్రఫీ మిషన్**

ప్రధాని మోడి సరిహద్దు ప్రాంతాల్లో అక్రమ వలసల వల్ల ఏర్పడుతున్న జనాభా అసమతుల్యతకు ప్రత్యేకంగా ఆందోళన వ్యక్తం చేశారు. దీన్ని పరిష్కరించడానికి హై పవర్డ్ డెమోగ్రఫీ మిషన్ ప్రారంభించబడుతుందని చెప్పారు. ఈ మిషన్ ద్వారా దేశ భద్రత, ఐక్యత, భారత పౌరుల హక్కులను రక్షించడం లక్ష్యం. ఇలాగే దేశీయ సరిహద్దుల నిబంధనలు, పౌరుల సమగ్ర హక్కులు రక్షించబడతాయి.

**11)అణుశక్తి సామర్థ్యం**

భారతదేశం తన అణు శక్తి సామర్థ్యాన్ని 2047 వరకు పదిరెట్లు పెంచే లక్ష్యంతో 10 కొత్త అణు రియాక్టర్ల నిర్మాణం ప్రారంభించింది.ఈ చర్య దేశం శక్తి అవసరాలను తీర్చడంలో, పరిశ్రమల పెరుగుదలను సమర్థవంతంగా నిర్వహించడంలో, భవిష్యత్తులో స్వావలంబన సాధించడంలో కీలకంగా ఉంటుంది.

**12 ) అంతరిక్ష పరిశోధన**

భారతదేశం అంతరిక్ష రంగంలో గణనీయమైన విజయాలను సాధిస్తోంది. మంగళయాన్ వంటి అంతరిక్ష ప్రాజెక్టులు, 300కుపైగా అంతరిక్ష పరిశ్రమలు దేశ సాంకేతిక ప్రతిభను ప్రపంచానికి చూపిస్తున్నాయి. ఉపగ్రహాల రూపకల్పన, అంతరిక్ష పరిశోధన, వాణిజ్య సేవల విస్తరణ ద్వారా భారత్ అంతరిక్ష రంగంలో ప్రధాన దేశంగా నిలవడానికి ప్రయత్నిస్తోంది. ఈ విజయాలు యువతకు కొత్త అవకాశాలను, పరిశోధకులకు ప్రేరణను కలిగిస్తాయి. అంతరిక్ష రంగంలో ప్రాప్తించిన అనుభవాలు ఇతర సాంకేతిక రంగాల అభివృద్ధికి కూడా దోహదం చేస్తాయి.

ఈ విధంగా, దేశం అంతరిక్ష సాంకేతికతలో స్వావలంబన సాధించడం, కొత్త పరిశోధన కేంద్రాల ద్వారా పరిశోధనలు కొనసాగించడం, భవిష్యత్తులో వాణిజ్య అంతరిక్ష సేవల్లో ప్రాతినిధ్యం ఉంచడంలో కీలకంగా ఉంటుంది. అంతరిక్ష రంగంలో సాధించిన విజయం ఇతర సాంకేతిక రంగాల అభివృద్ధికి కూడా దోహదం చేస్తుంది.

**13 )ఆధునిక పరిశ్రమలు–సాంకేతిక పరిజ్ఞానం:**

ప్రధాని మోడి ప్రసంగంలో దేశంలో ఆధునిక పరిశ్రమలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని బలోపేతం చేయడంపై దృష్టి పెట్టారు. పరిశోధన, ఆవిష్కరణ, నూతన సాంకేతికతల అభివృద్ధి కోసం పెట్టుబడులు పెంచడం, యువతలో సృజనాత్మకతను ప్రేరేపించడం ప్రధాన లక్ష్యం. కొత్త పరిశ్రమలు, పరిశోధనా కేంద్రాలు, విద్యా సంస్థల సహకారంతో దేశంలో విజ్ఞాన, పరిశోధన, ఆవిష్కరణల నూతన యుగాన్ని నిర్మించడం జరుగుతుంది. ఈ విధంగా, దేశం ప్రగతిలో ముందంజలో నిలిచే అవకాశాలను సృష్టిస్తుంది.

**14)డిజిటల్ ఆర్థిక వ్యవస్థ**

ప్రధాని ప్రసంగంలో డిజిటల్ ఆర్థిక వ్యవస్థను బలపరచడం, ఆర్థిక సమగ్రతను అందించడం పై కూడా ప్రాధాన్యం ఇచ్చారు. యూనిఫైడ్ పేమెంట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ (యుపిఐ)వంటి వ్యవస్థల ద్వారా నేరుగా ఆర్థిక లావాదేవీలు సులభం అయ్యాయి. దేశవ్యాప్తంగా ప్రజలు డిజిటల్ రూపంలో లావాదేవీలు చేయడం, చిన్న వ్యాపారులు కూడా ఆర్థిక వ్యవస్థలో చేరడం ద్వారా సమగ్ర ఆర్థిక వ్యవస్థకు దోహదం కలుగుతుంది. ఇది గ్రామీణ ప్రాంతాలలోనూ ఆర్థిక చురుకుదనం పెంపొందిస్తుంది, ప్రజలకు సమాన అవకాశాలను అందిస్తుంది.

**15)వ్యవసాయం, వ్యాపారం,మహిళా స్వీయ సహాయ సమూహాలు**

ప్రధాని ప్రసంగంలో, వ్యవసాయ రంగంలో నూతన పద్ధతులు, ఫెర్టిలైజర్ లో సంస్కరణలు, మరియు వ్యవసాయ ఉత్పత్తి పెంపు పై చర్చించారు. దీనివల్ల రైతులు మరింత ఉత్పాదకత, సామర్థ్యాన్ని పొందుతారు. అదనంగా, యువతకు స్వయం ఉపాధి అవకాశాలు సృష్టించడం, వ్యాపారాల్లో ప్రోత్సాహం ఇవ్వడం, మరియు మహిళా స్వీయ సహాయ సమూహాల ద్వారా ఆర్థిక, సామాజిక స్థిరత్వం పెంపొందించడం ప్రధానంగా గుర్తించబడింది. ఈ చర్యల ద్వారా దేశం సమగ్ర అభివృద్ధికి, ప్రతి వ్యక్తికి స్వావలంబన సాధనకు దోహదం చేస్తుంది.

**16 )ఆత్మనిర్భర భారత దేశం :**

ప్రధాని ప్రసంగంలో ప్రధానంగా ఆత్మనిర్భర భారత్ భావనను ప్రతిపాదించారు. స్వాతంత్ర్య పోరాట సైనికుల త్యాగాలను, దేశం సాధించిన సాంకేతిక, శక్తి, పరిశ్రమ, అంతరిక్ష రంగాల్లో విజయాలను సమన్వయం చేసి, భవిష్యత్తు లక్ష్యాలను ప్రజల ముందుకు ఉంచారు. ఈ దృక్పథం సమగ్ర అభివృద్ధి, సామాజిక సమగ్రత, పర్యావరణ పరిరక్షణ మరియు గ్లోబల్ స్థాయిలో భారత ప్రభావం పెంపొందించడంపై ఆధారపడి ఉంది. ప్రతి భారతీయుడు దేశాభివృద్ధిలో తన భాగస్వామ్యాన్ని గ్రహించి, వృద్ధిలో సజీవ పాత్ర పోషించాలి.

**17)జాతీయ పరిశ్రమల విస్తరణ**

ప్రధాని ప్రసంగంలో, దేశంలోని ప్రధాన పరిశ్రమల విస్తరణకు ప్రాధాన్యం ఇచ్చారు. ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం, మౌలిక వనరులను సమర్థవంతంగా వినియోగించడం, పరిశ్రమలకు ఆధునిక సాంకేతికతను అందించడం లక్ష్యంగా ఉంది. పరిశ్రమలు విస్తరించడం ద్వారా దేశ ఆర్థిక స్థిరత్వం, జాతీయ స్వావలంబన, మరియు అంతర్జాతీయ మార్కెట్లలో భారత్ ప్రతిష్ట పెరుగుతుంది.

పరిశ్రమల విస్తరణ ద్వారా ఉద్యోగావకాశాలు పెరుగుతాయి, యువతకు అవకాశాలు



సృష్టించబడతాయి, దేశ ఆర్థికాభివృద్ధి వేగవంతం అవుతుంది. ఇది స్వావలంబన భారత్ లక్ష్యానికి ప్రధాన ఆధారం అవుతుంది.

**18)మౌలిక వనరుల ఉత్పత్తి పెంపు** భారతదేశం ఖనిజ వనరుల, ముఖ్యమైన ధాతువుల, మరియు ఇతర మౌలిక వనరుల ఉత్పత్తిని పెంపొందించడం ద్వారా ఆర్థిక స్వావలంబన సాధిస్తోంది. దేశీయ ఉత్పత్తి పెరిగినప్పుడు దిగుమతులపై ఆధారపడకుండానే దేశం వృద్ధి సాధిస్తుంది. మౌలిక వనరుల సక్రమ వినియోగం పరిశ్రమల స్థిరత, ఉత్పాదకత, మరియు భవిష్యత్తు పునరావృత వినియోగానికి దోహదం చేస్తుంది.ఇది ప్రత్యేకించి పరిశ్రమలలో పెట్టుబడులను పెంచడం, ఉద్యోగావకాశాలను సృష్టించడం, మరియు ఆర్థిక వ్యవస్థను బలపరచడం కోసం ఉపయోగపడుతుంది.

భవిష్యత్తులో ఈ మౌలిక వనరుల సమర్థ వినియోగం, పరిశ్రమల అభివృద్ధి, మరియు దేశ స్వావలంబనలో కీలక పాత్ర పోషిస్తుంది. ప్రజలు మరియు పరిశ్రమలు కలిసి వనరులను సమర్థవంతంగా వినియోగించడం ద్వారా దేశం స్థిరంగా ఎదుగుతుంది.

**19)ఉత్పత్తిలో యువత :**

భారతదేశంలో యువత ఆధారిత ఉత్పత్తి కార్యక్రమాలు దేశ ఆర్థికాభివృద్ధికి ముఖ్యమైన ప్రేరణగా నిలుస్తున్నాయి. యువత సృజనాత్మకతను, నైపుణ్యాలను ఉపయోగించి పరిశ్రమల్లో నూతన పద్ధతులు, ఉత్పత్తులు, సాంకేతిక పరిష్కారాలను అందిస్తున్నారు. ఈ ప్రయత్నం ఉద్యోగావకాశాలను సృష్టించడం, దేశ పరిశ్రమలను విస్తరించడం, మరియు స్వయం సమర్థత పెంపొందించడంలో కీలకంగా ఉంది. యువతకు ఇలాంటి అవకాశాలు భవిష్యత్తులో దేశం స్వయం ఆధారితంగా ఉండడానికి శక్తివంతమైన ఆధారం ఇస్తాయి.

యువతకు ఇలాంటి అవకాశాలు భవిష్యత్తులో దేశ పరిశ్రమలను గ్లోబల్ స్థాయిలో నిలిపే సామర్థ్యాన్ని ఇస్తాయి. యువకులు తమ సృజనాత్మకతను వినియోగించి, దేశ అభివృద్ధిలో ప్రత్యక్ష భాగస్వామ్యాన్ని పొందవచ్చు. దేశం ఆర్థికంగా బలంగా నిలవడానికి యువత యొక్క కృషి అత్యంత కీలకం.

**20)భవిష్యత్తు దిశ :**

ప్రధాని ప్రసంగంలో భవిష్యత్తులో దేశం ఏ దిశలో నడవాలో వివరించారు. సాంకేతికత, పరిశ్రమ, శక్తి రంగాలలో నిరంతర అభివృద్ధి, యువతకు అవకాశాలు, మహిళా సాధన, మరియు సామాజిక సమూహాల బలోపేతం ముఖ్యంగా చెప్పబడ్డాయి. ప్రతి రంగంలో సమగ్ర అభివృద్ధి సాధించడం ద్వారా దేశం సామాజిక మరియు ఆర్థిక పరంగా మరింత బలంగా, స్వావలంబనతో, అంతర్జాతీయ స్థాయిలో గౌరవప్రదమైన దేశంగా నిలుస్తుంది. ప్రజలు, పరిశ్రమలు, ప్రభుత్వం కలిసి కలిసిన విధంగా ముందడుగు వేస్తే భవిష్యత్తులో భారత్ మరింత శక్తివంతమైన దేశంగా మారుతుంది.

భారతదేశం 79వ స్వాతంత్ర్య దినోత్సవం ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ప్రసంగం ద్వారా దేశం సాధించిన పురోగతులు, సవాళ్లు, భవిష్యత్తు లక్ష్యాలను ప్రతి భారతీయుడికి స్పష్టంగా తెలియజేశారు. స్వాతంత్ర్య త్యాగాలను గుర్తుచేసి, దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామ్యమవ్వాలని ప్రధాన మంత్రి సూచించారు.

ఆత్మనిర్భర భారత్ దృష్టి కేవలం ఒక విధానమే కాక, ప్రతి రంగంలో సమగ్ర అభివృద్ధికి, యువత, మహిళలు, పరిశ్రమలు, రైతులు కలసి పనిచేయడానికి మార్గదర్శకం. ఇది ప్రతి పౌరుడిలో బాధ్యత, దేశభక్తి, సృజనాత్మకతను ప్రేరేపిస్తుంది.

భారతదేశం గతం నుండి శక్తివంతమైన దేశంగా ఎదుగుతూ, భవిష్యత్తులో సాంకేతికత, పరిశ్రమ, శక్తి, అంతరిక్ష రంగాల్లో స్వావలంబన సాధించడం, ప్రపంచంలో గౌరవప్రదమైన స్థానం పొందడం సాధ్యమని ఈ ప్రసంగం మనకు చెబుతోంది. ప్రతి ఒక్కరు కలిసినప్పుడు, దేశం మరింత శక్తివంతం, సుస్థిరం, సమగ్ర అభివృద్ధితో ఎదుగుతుంది.

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎటిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి**
**మెయిల్ : suryaeditpage@gmail.com**

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## క్రేజీ క్యాష్.. పెరుగుతున్న చలామణీ నగదు



రిజర్వు బ్యాంకు లెక్కల ప్రకారం... 5 ఏళ్ల కిందటితో పోలిస్తే ప్రస్తుతం నకిలీ నోట్ల సంఖ్య పెరిగింది. 2020%-%21లో 2.08 లక్షల నకిలీ నోట్లను గుర్తిస్తే... 2024%-%25లో వాటి సంఖ్య 2.17 లక్షలకు పెరిగింది. ముఖ్యంగా రూ.500 (ఎమ్‌జీ కొత్త సిరీస్) అప్పట్లో 39 వేలకుపైగా ఉంటే... 5 ఏళ్ల తరవాత 1.17 లక్షలకు పైగా పెరగడం గమనార్హం.

మరోపక్క డిజిటల్ లావాదేవీలు రోజురోజుకీ కొత్త రికార్డులు సృష్టిస్తున్నా... దేశంలో చలామణీలో ఉన్న నగదు ఏటా పెరుగుతోంది. 2018తో పోలిస్తే 2024లో ఇది దాదాపు రెండు రెట్లు పెరగడం విశేషం. 2018లో రూ.18.29 లక్షల కోట్లు చలామణీలో ఉండగా, 2024 నాటికి ఇది రూ.35.11 లక్షల కోట్లకు చేరింది

2018 నాటికి భారతదేశంలో చలామణీలో ఉన్న నగదు మొత్తం రూ.18.29 లక్షల కోట్లుగా నమోదైంది. ఆ తర్వాతి సంవత్సరాల్లో ఇది స్థిరంగా పెరుగుతూ వచ్చింది. 2019లో రూ.21.36 లక్షల కోట్లకు, 2020లో రూ.24.47 లక్షల కోట్లకు చేరింది. 2021 నాటికి ఈ మొత్తం రూ.28.53 లక్షల కోట్లకు పెరిగింది. 2022లో ఇది రూ.31.33 లక్షల కోట్లకు, 2023లో రూ.33.78 లక్షల కోట్లకు పెరిగింది. చివరకు 2024 నాటికి చలామణీలో ఉన్న నగదు రూ.35.11 లక్షల కోట్లకు చేరింది. అంటే 2018తో పోలిస్తే 2024లో దాదాపు రెట్టింపు వృద్ధి నమోదైంది. ఇంతటి డిజిటల్ పురోగతికి మధ్య నగదు వినియోగం తగ్గకపోవడాన్ని పరిశీలకులు ఆసక్తిగా గమనిస్తున్నారు. యూపీఐ, మొబైల్ వాలెట్లు, ఆన్‌లైన్ బ్యాంకింగ్ వంటివి విస్తృతంగా ఉపయోగంలో ఉన్నా, నగదు లావాదేవీలపై ఆధారపడే వర్గాలు ఇంకా పెద్ద సంఖ్యలో ఉన్నాయని వారు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, చిన్న ముమ్మర వ్యాపారాలు నగదు ఆధారిత వ్యవస్థను కొనసాగిస్తున్నాయి.

## 1 రూపాయికే రోజు 2 జిబి డేటా..

**అన్‌లిమిటెడ్ కాల్స్‌తో బిఎస్ ఎన్ ఎల్ అదిరిపోయే ఆఫర్-భారత టెలికాం చరిత్రలో అతి తక్కువ ధర గల ప్రీపెయిడ్ ప్లాన్- 4జి నెట్‌వర్క్ మౌలిక సదు-పాయాలను విస్తరించడానికి వేగవంతమైన చర్యలు**



ప్రభుత్వ యాజమాన్యంలోని టెలికాం ప్రొవైడర్ బిఎస్ ఎన్ ఎల్ ఢిల్లీలో తన 4 జి నెట్‌వర్క్‌ను సాఫ్ట్ లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించింది. 4 జి సేవలు భాగస్వామి నెట్‌వర్క్ ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉంటాయి. ఇది అవసరమైన కవరేజీని అందిస్తుంది. బిఎస్ ఎన్ ఎల్ ప్రకారం, "ఢిల్లీ సాఫ్ట్ లాంచ్ భాగస్వామి నెట్‌వర్క్ యాక్సెస్ అమరిక ద్వారా 4 జి -యాజ్-ఎ-సర్వీస్‌గా అందించనుంది. ఇది బిఎస్ ఎన్ ఎల్ సిమ్‌లతో అనుకూలమైన 4 జి పరికరాల్లో చివరి-మైలు రేడియో కవరేజీని అందిస్తుంది.

బిఎస్ ఎన్ ఎల్ దేశవ్యాప్తంగా 4 జి రోల్‌అవుట్ను పూర్తి చేయడానికి ఉద్దేశించబడింది. ఇది స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిర్మించారు. బిఎస్ఎన్ఎల్ గతంలో తన 4 జి విస్తరణలో రూ.25,000 కోట్లు పెట్టుబడి పెట్టింది. 1 లక్ష మొబైల్ టవర్లను ఏర్పాటు చేసింది. ఈ ప్రాజెక్టులో ఎక్కువ భాగం టిసిఎస్, సి-డాట్ నేతృత్వంలోని కన్సార్టియంకు లభించింది. తన టెలికాం నెట్‌వర్క్‌ను మరింత పెంచడానికి కంపెనీ అదనంగా రూ.47,000 కోట్లు పెట్టుబడి పెట్టాలని యోచిస్తోంది.

బిఎస్ ఎన్ ఎల్ 'ఫ్రీడమ్ ఆఫర్' అనే అద్భుతమైన కొత్త ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. దీని ధర కేవలం 1 రూ.1. ఈ ఆఫర్‌తో కొత్త కస్టమర్లు ఒక నెల పాటు గొప్ప ప్రయోజనాలను పొందవచ్చు. కేవలం 1 రూ.తో వినియోగదారులు ప్రతిరోజూ 2జిబి హై-స్పీడ్ డేటా, భారతదేశంలోని ఏ ఫోన్‌కైనా అపరిమిత కాల్, ప్రతిరోజూ 100 ఉచిత టెక్స్ట్ సందేశాలను పొందుతారు.

ఈ ప్రత్యేక ఆఫర్ ఆగస్టు 1 నుండి ఆగస్టు 31 వరకు పరిమిత కాలం వరకు అందుబాటులో ఉంటుంది. భారతదేశంలోని అన్ని ప్రాంతాలలోని కొత్త కస్టమర్లకు అందుబాటులో ఉంటుంది. ఈ డీల్‌లో చేరడానికి మీరు కేవలం 1 రూపాయలకు కొత్త బిఎస్ ఎన్ ఎల్ సిమ్ కార్డ్‌ను కొనుగోలు చేయాలి. ఈ ఆఫర్ మొదటిసారి బిఎస్ ఎన్ ఎల్ లో సైన్ అప్ చేస్తున్న వారికి మాత్రమే. అంటే కొత్త సిమ్ కొనుగోలు చేస్తున్నవారికి. ఈ బెనిఫిట్స్ 30 రోజుల వరకు అందుబాటలో ఉంటాయి.

ఈ సరికొత్త ఆఫర్ భారత టెలికాం చరిత్రలో అతి తక్కువ ధర గల ప్రీపెయిడ్ ప్లాన్‌లలో ఒకటిగా నిలుస్తుంది. అంతే కాదు%శా% బీఎస్ఎన్ఎల్ తన 4జి నెట్‌వర్క్ మౌలిక సదుపాయాలను విస్తరించడానికి వేగవంతమైన చర్యలు చేపడుతోంది.

## రోజుకు జస్ట్ రూ. 2తో రూ. 15 లక్షలు పొందే ఛాన్స్

**-పోస్టాఫీస్ పథకం ఓ వరం**



కుటుంబానికి ఆర్థిక భద్రత ఎంతో అవసరం. ఆపదలు చెప్పి రావు కదా. నేడు పొదుపు చేసే ప్రతి రూపాయి ఆర్థిక అత్యవసర పరిస్థితుల్లో ఆదుకుంటుంది. అప్పుల ఊబిలో చిక్కుకోకుండా కాపాడుతుంది. అందుకే చాలా మంది జీవిత బీమా పాలసీలు, ప్రమాద బీమా పాలసీలను తీసుకుంటున్నారు. అయితే కొందరు ప్రీమియం ఎక్కువ కట్టాల్సి వస్తుందేమో అని పాలసీ తీసుకునేందుకు వెనకాడుతుంటారు. ఇలాంటి వారికోసం పోస్టాఫీస్ అద్భుతమైన ప్రమాద బీమా స్కీమ్ ను అందిస్తోంది. రోజుకు కేవలం రూ. 2 పొదుపు చేస్తే చాలు.. రూ. 15 లక్షల ప్రమాద బీమా పొందొచ్చు. మరి దీనికి అర్హులు ఎవరు? ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం.

**రూ.755 ప్రీమియం పాలసీ**

హెల్త్ ప్లస్ పాలసీ కింద తపాలా శాఖ అందిస్తున్న ప్రీమియం పాలసీ. కేవలం రూ.755 సంవత్సరానికి చెల్లిస్తే చాలు, రూ.15 లక్షల కవరేజి లభిస్తుంది. నెలకు కేవలం రూ.62 చెల్లిస్తే సరిపోతుంది. అంటే దాదాపు రోజుకు రూ. 2 అన్నమాట. ఈ ప్రీమియం ద్వారా ప్రమాదం జరిగిన సందర్భంలో మరణం, శాశ్వత వైకల్యం వంటి సందర్భాల్లో పూర్తి కవరేజి పొందే ఛాన్స్ ఉంటుంది. పిల్లల వివాహాల కోసం కవరేజీ అందుకోవచ్చు. అలాగే యాక్సిడెంటల్ మెడికల్ రీయింబర్స్‌మెంట్ రూ. లక్ష, ఎముకలు విరిగిన సమయాల్లో రూ. 25 వేల వరకు లబ్ధి పొందే అవకాశం ఉంటుంది.

పాలసీ దారు ఒకవేళ ఆసుపత్రిలో చేరితే వైద్య ఖర్చుల కోసం లక్ష రూపాయలు ఇస్తారు. ఆసుపత్రిలో, సాధారణ చికిత్స సమయంలో రోజుకు రూ.1000, ఐసీయూలో ఉంటే రోజుకు రూ.2 వేలు చెల్లిస్తారు. పాలసీదారు చేయి, కాలు విరిగిపోతే, బీమా కవరేజ్ కింద రూ.25,000 చెల్లిస్తారు. రోజుకు రూ. 1.50తో రూ. 10 లక్షల బీమా పొందొచ్చు. ఏడాదికి రూ. 549 ప్రీమియంతో అకాల మరణాలకు రూ.10 లక్షలు అందిస్తోంది. 18-65 ఏళ్ల వయసున్న వారు ఎవరైనా పోస్టాఫీస్ ప్రమాద బీమా పాలసీ తీసుకోవచ్చు. ఈ పాలసీలకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం దగ్గర్లోని పోస్టాఫీస్ బ్రాంచ్ ను సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చు.

## పాపులర్ అవుతున్న వార్షిక టోల్ పాస్

**మొదటి రోజే 1.4 లక్షల మంది కొనుగోలు**

**ప్రతిసారి రీఛార్జ్, డబ్బులు చెల్లించే ఇబ్బంది ఉండదు.**




ఏడాది పాటు సుమారు200 ట్రిప్పులు టోల్ గేటు వద్ద ఆగకుండా వెళ్లవచ్చు వార్షికంగా తీసుకోవడం వల్ల పెద్ద మొత్తంలో డబ్బులు ఆదా దేశంలో రహదారులపై ప్రయాణం మరింత సులభం అయ్యింది. ఇప్పుడు టోల్ ప్లాజా గుండా వెళ్లాలంటే మరింత చౌకగా మారింది. నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఇటీవల వార్షిక టోల్ ప్లాన్‌ను ప్రారంభించింది. ఈ విధానానికి దేశ వ్యాప్తంగా మంచి స్పందన వస్తోంది.దేశవ్యాప్తంగా ఉన్న దాదాపు 1,150 టోల్ ప్లాజాల వద్ద ఇది ఆగస్ట్ 15 నుంచి అమలులోకి వచ్చింది. మొదటి రోజే సాయంత్రం 7 గంటల వరకు దాదాపు 1.4 లక్షల మంది ఈ వార్షిక టోల్ పాస్ కొనుగోలు చేసి, యాక్టివేట్ చేశారు. అలాగే 1.39 లక్షల టోల్ లావాదేవీలు కూడా నమోదయ్యాయి. తాజాగా కేంద్రం తీసుకువచ్చిన వార్షిక ప్లాన్ ఎంత పాపులర్ అయ్యిందో ఇట్టే తెలిసిపోతుంది.ఈ క్రమంలో రాజ్‌మార్గ్‌యాత్ర యాప్‌ని ఒక్కసారిగా 25 వేల మంది వరకు యూజర్లు వినియోగించినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఈ పాస్ ఉన్నవాళ్లకి టోల్ ఫీజు జీరో అని చెప్పే ఎ ఎం ఎస్ లు కూడా వస్తున్నాయి. దీని సమస్యల పరిష్కారం కోసం ప్రతి టోల్ ప్లాజాలో ఎన్ మెచ్ ఏఐ వార్షిక పాస్ ద్వారా ప్రతిసారి రీఛార్జ్, డబ్బులు చెల్లించే ఇబ్బంది ఉండదు. ఏడాది పాటు సుమారు200 ట్రిప్పులు టోల్ వదకద ఆగకుండా వెళ్లవచ్చు. వార్షికంగా తీసుకోవడం వల్ల పెద్ద మొత్తంలో డబ్బులు ఆదా అవుతాయి. ఒకే సారి చెల్లించి ఏడాది పాటు టెన్షన్ లేకుండా ప్రయాణించవచ్చు. ఇండియాలో ప్రస్తుతం 8 కోట్లకు పైగా ఫాస్ట్ ట్యాగ్ యూజర్లు ఉన్నారు. టోల్ గేట్ల వద్ద 98 శాతం వరకు డిజిటల్ ట్రాన్సాక్షన్లు జరుగుతున్నాయి. ఈ విధానం వల్ల టోల్ గేట్ల వద్ద వాహనాలు వేగంగా ముందుకు సాగుతున్నాయి.

## ఎస్ బిఐ పర్సనల్ లోన్ కొత్త స్కీమ్

**వడ్డీ 90పైసలు, రూ.50లక్షల బీమా - తక్కువ వడ్డీకే పర్సనల్ లోన్- పైగా అదిరిపోయే బెనిఫిట్స్ కూడా!**




దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ బ్యాంక్ అయిన ఎస్‌బీఐ 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని 'స్పెషల్ పర్సనల్ లోన్ స్కీమ్'ను ప్రవేశపెట్టింది. ఎస్‌బీఐలో శాలరీ అకౌంట్స్ ఉన్న అగ్నివీరుల కోసమే ఈ ప్రత్యేక పథకాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఈ స్కీమ్ ద్వారా అగ్నివీరులకు ఎలాంటి పూచీకత్తు లేకుండా రూ.4 లక్షల వరకు రుణాలు ఇస్తుంది. పైగా ప్రాసెసింగ్ ఫీజులను పూర్తిగా మాఫీ చేస్తుంది. ఇక రీపేమెంట్ వ్యవధి- 'అగ్నిపత్ రిక్రూట్‌మెంట్ ప్రోగ్రామ్' వ్యవధితో సమానంగా ఉంటుంది.

**తక్కువ వడ్డీ రేటుకే రుణాలు**

ఎస్‌బీఐ ఈ పథకం కింద 2025 సెప్టెంబర్ 30 వరకు అగ్నివీరులకు కేవలం 10.50 శాతం ఫ్లాట్ వడ్డీ రేటుకే వ్యక్తిగత రుణాలు అందించనుంది.ఎస్‌బీఐ ఈ స్కీమ్‌ను తన 'డిఫెన్స్ శాలరీ ప్యాకేజ్' ఆధారంగా అందిస్తోంది. దీని ద్వారా 'డిఫెన్స్ పర్సనల్'కు జీరో బ్యాలెన్స్ ఖాతాలు, ఉచిత అంతర్జాతీయ గోల్డ్ డెబిట్ కార్డులు, దేశవ్యాప్తంగా ఎస్‌బీఐ ఏటీఎంలలో అపరిమిత ఉచిత ఏటీఎం లావాదేవీలు, డెబిట్ కార్డుల వార్షిక నిర్వహణ ఛార్జీల మాఫీ అందిస్తోంది. వీటితో పాటు రూ.50 లక్షల వ్యక్తిగత ప్రమాద బీమా, రూ.1 కోటి విమాన ప్రమాద బీమా, రూ.50 లక్షల వరకు శాశ్వత వైకల్య కవరేజ్ మొదలైన ప్రయోజనాలను అందిస్తోంది.మన దేశంలోని అతిపెద్ద బ్యాంక్ అయిన ఎస్‌బీఐకు- 2025 జూన్ నాటికి రూ.54.73 లక్షల కోట్ల డిపాజిట్ బేస్ ఉంది. అలాగే రూ.42.54 లక్షల కోట్ల అడ్వాన్స్‌లు ఉన్నాయి. భారత్‌లో దీనికి ఏకంగా 22,980 శాఖలు (బ్రాంచ్‌లు), 62,200 ఏటీఎంలు/ ఏడీడబ్ల్యూఎంలు, 76,800 కంటే ఎక్కువ బీసీ అవుట్‌లెట్‌లు ఉన్నాయి.

**అగ్నిపథ్ రిక్రూట్‌మెంట్ ఇలా!**

ప్రభుత్వం 2022 జూన్ 15న అగ్నిపథకాన్ని ప్రారంభించింది. దీని ద్వారా పురుష, స్త్రీ అభ్యర్థులను అగ్నివీరులుగా నియమించుకోవచ్చు. వీరు నాలుగేళ్లపాటు సైన్యంలో సేవలు అందిస్తారు. 17.5 నుంచి 21 ఏళ్ల మధ్య వయస్సున్న యువతీయ-ువకులు అగ్నివీర్ ఎంపిక కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.అగ్నివీరులుగా ఎంపికైన వారికి మొదటి సంవత్సరం ప్రతి నెలా రూ.30,000, రెండో ఏడాది రూ.33,000, మూడో సంవత్సరం రూ.36,500, నాలుగో ఏట రూ.40,000 చెల్లిస్తారు. ప్రతి నెలా అందుకునే మొత్తంలో 30 శాతం కార్పస్ ఫండ్‌కి జమ చేస్తారు. నాలుగేళ్ల వ్యవధికి గానూ సేవానిధిలో రూ.5.02 లక్షలు అగ్నివీరుని నుంచి పోగవుతుంది. అంతే మొత్తాన్ని ప్రభుత్వమూ జమ చేస్తుంది. రెండూ కలిసి రూ.10.04 లక్షలవుతాయి. దీనికి వడ్డీ జతచేసి అగ్నివీరునికి అందిస్తారు. అయితే వీరికి పింఛను, గ్రాట్యుటీ వర్తించవు. ఎక్స్ సర్వీస్‌మెన్‌గానూ పరిగణించరు. కరవు భత్యం, మిలటరీ సర్వీస్ పే (ఎంఎస్‌పీ), పీఎఫ్ కూడా ఉండవు.

## జియోలో బెస్ట్ ప్లాన్.. కేవలం రూ.895 ప్లాన్‌తో 11 నెలల వ్యాలిడిటీ..

**కాలింగ్, డేటా, ఎస్ఎంఎస్ వంటి అవసరమైన అన్ని ప్రయోజనాలు-మిగిలిన సంస్థలకన్నా తక్కువకే ప్లాన్లు**




జియో తన వినియోగదారుల కోసం చాలా ప్లాన్‌లను కలిగి ఉంది. కస్టమర్ల సౌలభ్యం కోసం జియో తన రీఛార్జ్ ప్లాన్‌లను అనేక వర్గాలుగా విభజించింది. జియో ఇలాంటి అనేక ప్రీపెయిడ్ ప్లాన్‌లను కలిగి ఉంది. వీటిలో మీరు చాలా తక్కువ ధరకు అపరిమిత కాలింగ్, డేటా ప్రయోజనాలను పొందుతారు.

**జియో రూ. 900 కంటే తక్కువ ప్లాన్:**

ఇలాంటి యాక్సిడెంట్ మీరెప్పుడైనా చూశారా? సీసీటీవీలో రికార్డ్!

జియో ఈ ప్లాన్ దాదాపు ఒక సంవత్సరం చెల్లుబాటును అందిస్తుంది. దీని ధర రూ. 900 కంటే తక్కువ. ప్లాన్ ధర రూ. 895. ఈ ప్లాన్ రోజువారీ ఖర్చు కేవలం రూ. 2.66. అంటే మీరు రోజుకు రూ. 3 కంటే తక్కువ ఖర్చు చేయడం ద్వారా డేటా, %ూమీ%, కాల్స్ పొందవచ్చు.24 జిబి డేటాతో 336 రోజుల సర్వీస్ (28 రోజులకు 2జిబి %దీ%). ఇందులో 28 రోజులకు 50 ఎస్ఎంఎస్ లు, జియోటివి, జియో సినిమా మరియు జియో క్లౌడ్ లకు ఉచిత యాక్సెస్ కూడా ఉంటుంది . ఈ ప్లాన్ అరుదుగా రీఛార్జ్‌లను ఇష్టపడే, ప్రధానంగా కాలింగ్, ప్రాథమిక డేటా వినియోగంపై ఆధారపడే వినియోగదారుల కోసం రూపొందించింది.

**ఉచిత ఓటిటి తో జియో ప్లాన్స్:**

అనేక టెలికాం కంపెనీలు తమ ప్లాన్లలో ఉచిత ఓటిటి ప్రయోజనాన్ని అందిస్తున్నాయి. రిలయన్స్ జియో కూడా అలాంటి అనేక రీఛార్జ్ టారిఫ్‌లను అందిస్తోంది. మీరు నెట్‌ఫ్లిక్స్ నుండి అమెజాన్ ప్రైమ్, జియో హాట్‌స్టార్ వరకు ప్రతిదానికీ యాక్సెస్ పొందవచ్చు.

**జియో రూ.198 ప్లాన్**

ఇది జియో అత్యంత చౌకైన ప్లాన్. ఇది రోజుకు 2 బిజి డేటాతో వస్తుంది. ఈ ప్లాన్ కేవలం 14 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ఈ ప్లాన్ రోజుకు 2 జిబి డేటా, రోజుకు 100 ఎస్ఎంఎస్ లతో పాటు అపరిమిత కాల్స్ తో వస్తుంది. ఈ ప్లాన్ జియో టీవీ, జియో ఏఐ క్లౌడ్ లకు యాక్సెస్ అందిస్తుంది. ఈ ప్లాన్ అపరిమిత 5%+% డేటాతో వస్తుంది.

**రూ.200 లోపు జియో, ఎయిర్‌టెల్, విఐ బెస్ట్ ప్లాన్స్**

మీరు ప్రతి నెలా మొబైల్ రీఛార్జ్ కోసం ఎక్కువ డబ్బు ఖర్చు చేయకూడదనుకుంటే కాలింగ్, డేటా, ఎస్ఎంఎస్ వంటి అవసరమైన అన్ని ప్రయోజనాలను కూడా పొందాలనుకుంటే ఈ ప్లాన్స్ గురించి తెలుసుకోండి. జియో, ఏయిర్ టెల్ , వి రూ. 200 కంటే తక్కువ ధరకే ఇటువంటి ప్రీపెయిడ్ ప్లాన్‌లను అందిస్తున్నాయి. ఇవి అపరిమిత కాలింగ్, రోజువారీ డేటా, ఎస్ఎంఎస్ , అనేక అదనపు ప్రయోజనాలను అందిస్తాయి. తద్వారా మీరు మీ బడ్జెట్‌లో ఉత్తమ ఎంపికను ఎంచుకోవచ్చు.

## ఇకపై జీఎస్టీలో రెండే శ్లాబు రేట్లు!

**జీఎస్టీలో 5 శాతం, 18 శాతం శ్లాబ్‌లే ఉంటాయా? -పలువస్తువుల ధరలు తగ్గుతాయని అంచనా**




అగ్రరాజ్యం అమెరికా దిగుమతి సుంకాల బాదుడు నేపథ్యంలో దేశీయంగా వస్తు, సేవల వినియోగాన్ని పెంచాలని భారత సర్కారు నిర్ణయించింది. నిత్యావసరాలపై జీఎస్టీని తగ్గిస్తామని ప్రధాని మోదీ ప్రకటించారు. ఇందుకోసం వస్తు,సేవల పన్ను (జీఎస్టీ) వ్యవస్థలో సమూల సంస్కరణలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇకపై సింపుల్‌గా 'స్టాండర్డ్' (5 శాతం), 'మెరిట్' (18 శాతం) అనే రెండు జీఎస్టీ శ్లాబ్‌లతో సరిపెట్టాలని యోచిస్తోంది. దేశంలో విక్రయమయ్యే 7 వస్తువులపై మాత్రం 40 శాతం జీఎస్టీని విధించాలని భావిస్తోంది. 12 శాతం జీఎస్టీ శ్లాబ్‌ను తొలగిస్తారని, అందులోని 99 శాతం వస్తు,సేవలను 5 శాతం శ్లాబ్‌లోకి చేరుస్తారనే అంచనాలు వెలువడుతున్నాయి. 28 శాతం శ్లాబ్‌లోని 90 శాతం వస్తు,సేవలను 18 శాతం శ్లాబ్‌లోకి తీసుకొస్తారనే టాక్ వినిపిస్తోంది. ఈ అంశాలపై సెప్టెంబరులో జరగనున్న జీఎస్టీ మండలి సమావేశాల్లో కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. ఇంతకీ జీఎస్టీ 2.0 వల్ల ఎవరికి లాభం? ఏయే వస్తు, సేవల ధరలు దిగొస్తాయి? తెలుసుకుందాం.

**జీఎస్టీ శ్లాబ్‌లలో జరిగే మార్పు ఇదేనా?**

ఈ ఏడాది అక్టోబరు 20న భారతీయులు జరుపుబోయే దీపావళి పండుగ చాలా స్పెషల్. ఎందుకంటే అప్పటికల్లా దిద్దుబాటు చేసిన సమర్థమైన జీఎస్టీ వ్యవస్థ అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. పేద, మధ్యతరగతి వర్గాలు నిత్యం వినియోగించే వస్తు,సేవలపై భారీ జీఎస్టీ బాదుడు లేని రీతిలో ఆ వ్యవస్థ ఉండనుంది. ఫలితంగా అరకొర ఆదాయాలు/వేతనాలు కలిగిన కోట్లాది కుటుంబాలపై ఆర్థిక వెలుగులు ప్రసరించనున్నాయి. వాళ్లు చౌక రేట్లకు నిత్యావసరాలను కొనే అవకాశం దక్కుతుంది. జీఎస్టీలో 5 శాతం, 18 శాతం అనే రెండు శ్లాబ్‌లే మిగులుతాయని, మిగతా శ్లాబ్‌లను తొలగిస్తారని సంబంధిత వర్గాలు అంటున్నాయి. పొగాకు వంటి 7 వస్తువులకు మాత్రం 40 శాతం జీఎస్టీ వర్తిస్తుందని చెబుతున్నారు. ఈ లెక్కన 12 శాతం జీఎస్టీ శ్లాబ్, 28 శాతం జీఎస్టీ శ్లాబ్ అంతర్ధానం కానున్నాయి. 12 శాతం జీఎస్టీలోని చాలా వరకు వస్తువులు 5 శాతం శ్లాబ్‌లోకి, 28 శాతం జీఎస్టీలోని చాలావరకు వస్తువులు 18 శాతం శ్లాబ్‌లోకి వచ్చి చేరొచ్చని అంచనా వేస్తున్నారు.

**3 అంశాల ప్రాతిపదికన జీఎస్టీ సంస్కరణలు**

క్షేంద్ర సర్కారు చేయబోతున్న జీఎస్టీ సంస్కరణలకు 3 అంశాలు ప్రాతిపదికలుగా నిలుస్తున్నాయని ఆర్థిక నిపుణులు అంటున్నారు. జీఎస్టీలో నిర్మాణాత్మక సంస్కరణలు, జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణ, జన జీవన సౌలభ్యాన్ని పెంచడం అనే అంశాల ప్రాతిపదికన జీఎస్టీ వ్యవస్థను ప్రక్షాళన చేయ-ంబోతున్నారు. 'ఆత్మ నిర్భర్ భారత్' లక్ష్యానికి ఊతమిచ్చేలా ఈ సంస్కరణలు ఉంటాయని పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

1. జీఎస్టీలో నిర్మాణాత్మక సంస్కరణలు : నిర్మాణాత్మక సంస్కరణల్లో భాగంగా ప్రస్తుత జీఎస్టీ వ్యవస్థలో ప్రాథమిక మార్పులు చేస్తారు. దీర్ఘకాలంలో ఆర్థిక వ్యవస్థ పనితీరును, సామర్థ్యాన్ని మెరుగుపర్చడమే వీటి లక్ష్యం. దేశంలోని వివిధ వస్తు,సేవల మార్కెట్లు ఎలా పనిచేస్తాయి? వాటిలో వ్యాపారాల నియంత్రణ ఎలా జరుగుతుంది? ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వం పాత్ర ఎలా ఉంటుంది? అనే అంశాలు దీని పరిధిలోకి వస్తాయి. దీంతోపాటు పలు రంగాల్లో ఇన్వర్టెడ్ డ్యూటీ స్ట్రక్చర్‌ను కూడా దిద్దుబాటు చేస్తారు. వీటితో ముడిపడిన కేటగిరీలను సవ్యంగా, సక్రమంగా వర్గీకరిస్తారు. ముడి సరుకులు, సేవలపై విధించే 'ఇన్‌పుట్ ట్యాక్స్ రేటు' అనేది వస్త్రాల వంటి ఫినిష్డ్ ఉత్పత్తులపై విధించే 'ఔట్ పుట్ ట్యాక్స్ రేటు' కంటే ఎక్కువగా ఉంటే ఇన్వర్టెడ్ డ్యూటీ స్ట్రక్చర్ ఏర్పడినట్టుగా భావిస్తారు.

2. జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణ : దేశంలోని సామాన్య ప్రజలు ఎక్కువగా వినియోగించే వస్తు,సేవలపై పన్నులను తగ్గించనున్నారు. దీనివల్ల ఆయా వస్తు,సేవలు ఉండే కేటగిరీల జీఎస్టీ శ్లాబ్ రేట్లు తగ్గుతాయి. ఫలితంగా ఆయా వస్తు,సేవల మార్కెట్ రేట్లలో స్థిరత్వం వస్తుంది.

3. జన జీవన సౌలభ్యం : జీఎస్టీ రేట్లను తగ్గించడం వల్ల దేశంలోని జన జీవన సౌలభ్యం పెరుగుతుంది. వారు తక్కువ రేట్లకే నిత్యావసరాలను పొందుతారు. ఫలితంగా దేశంలోని వస్తు, ఉత్పత్తుల వినియోగ మార్కెట్ బాగా విస్తరిస్తుంది. దీంతోపాటు దేశంలో స్టార్టప్‌ల ఏర్పాటుకు అవసరమైన రిజిస్ట్రేషన్ ప్రక్రియను సరళతరం చేస్తారు. ప్రీ-ఫిల్డ్ రిటర్నుల దాఖలును అనుమతిస్తారు. వాటికి త్వరితగతిన రీఫండ్ అందే ఏర్పాట్లు చేస్తారు.

జీఎస్టీ సంస్కరణలతో ఎవరికి లాభం ?

సమాజంలోని అన్ని వర్గాల వారు జీఎస్టీ సంస్కరణలతో లబ్ధి పొందుతారు. ప్రత్యేకించి పేదలు, మహిళలు, విద్యార్థులు, రైతులకు ప్రయోజనం చేకూరుతుంది. వారి కొనుగోలు శక్తి పెరుగుతుంది.

నిత్యావసర వస్తు, ఉత్పత్తుల తయారీ, విక్రయ మార్కెట్ జోరును అందుకుంటుంది.

దేశంలోని చిన్న, మధ్యతరహా వ్యాపారాలకు, ఎంఎస్ఎంఈలకు, స్టార్టప్‌లకు ప్రోత్సాహకర వాతావరణం ఏర్పడుతుంది.కొత్త స్టార్టప్‌ల ఏర్పాటు ప్రక్రియ మరింత సులభతరం అవుతుంది.అన్ని రకాల వ్యాపార సంస్థలు రిటర్న్‌లను సమర్పించే ప్రక్రియ సులభతరం అవుతుంది.

వాటికి ఆటోమేటెడ్ పద్ధతుల్లో రీఫండ్ వేగంగా అందుతుంది. మాన్యువల్ అవాంతరాలు దూరం అవుతాయి.వ్యాపారాల్లో ఉత్పత్తి ప్రక్రియకు సంబంధించిన ముడి సరుకులు, మూలధన సరుకులకు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ వర్తిస్తుంది. వ్యాపార సంస్థలు జీఎస్టీ పోర్టల్ ద్వారా దీని రీఫండ్ కోసం అప్లై చేసుకోవచ్చు. జీఎస్టీ సంస్కరణలు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌కు సంబంధించి ప్రభుత్వం చేయాల్సిన రీఫండ్ బకాయిలను తగ్గిస్తాయి.


**ఆరోగ్య, జీవిత బీమా పాలసీలపై జీఎస్టీ తగ్గింపు ?**

ఆరోగ్య బీమా, జీవిత బీమా పాలసీలపై ప్రస్తుతం విధిస్తున్న 18 శాతం జీఎస్టీని 5 శాతానికి తగ్గిస్తారనే అంచనాలు వెలువడుతున్నాయి.

దీనివల్ల దేశ ప్రజలు చౌకగా ఆరోగ్య బీమా పాలసీలను పొందేందుకు మార్గం సుగమం అవుతుంది. ఫలితంగా ఎంతో ఖరీదైన అత్యవసర వైద్యసేవలు ప్రతీ ఒక్కరికీ చేరువ అవుతాయి. పర్యవసానంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రజా వైద్య వ్యయాల భారం తగ్గిపోతుంది. దేశంలోని బీమా రంగం రాకెట్ వేగంతో పురోగమించేందుకు ఈ సంస్కరణ బాటలు వేస్తుంది. భారత్‌లోని వాహన, రియల్ ఎస్టేట్, హోటల్స్, టూరిజం రంగాలు కూడా తమకు ఇదే విధమైన ఊరట లభిస్తుందనే ఆశాభావంతో ఉన్నాయి.

## యూపీఐ యూజర్లకు అలర్ట్..

**అక్టోబర్ 1 నుంచి 'మనీ రిక్వెస్ట్' ఆప్షన్ తెరమరుగు**



యూపీఐ యాప్స్‌లో కనిపించే 'మనీ రిక్వెస్ట్' ఆప్షన్ త్వరలో కనుమరుగుకానుంది. అక్టోబర్ 1 నుంచి ఈ ఫీచర్ యూపీఐలో అందుబాటులో ఉండదు. ఈ ఫీచర్ ద్వారా ఎలాంటి లావాదేవీలను ప్రోసెస్ చేయొద్దని ఆర్బీఐ బ్యాంకులను ఇప్పటికే ఆదేశించింది. ఈ ఫీచర్ కారణంగా పలువురు సైబర్ మోసాల బారిన పడ్డ ఘటనలు వెలుగు చూడటంతో ఆర్బీఐ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

**ఏమిటీ ఫీచర్..**

వాస్తవానికి సదుద్దేశంతోనే ఈ ఫీచర్‌ను ప్రారంభించారు. ఫ్రెండ్స్, లేదా సహోద్యోగులను డబ్బులు అడగాల్సిన సందర్భాల్లో మర్యాదగా ఓ చిన్న రిక్వెస్ట్‌ను ఈ ఫీచర్ ద్వారా పంపించొచ్చు. నేరుగా డబ్బులు ఇవ్వాలని అడగడం మొహమాటం అనుకుంటే ఈ ఫిచర్‌తో అవతలి వారికి సున్నితంగా డబ్బుల విషయాన్ని గుర్తు చేయొచ్చు.యూపీఐ సేవలు మరింతగా విస్తృతమయ్యేందుకు ఉద్దేశించిన ఈ ఫీచర్‌ను మోసగాళ్లు తమకు అనుకూలంగా మార్చుకుని డబ్బులు దండుకోవడం ప్రారంభించారు. అమాయకులను టార్గెట్ చేస్తూ మనీ రిక్వెస్టులను పంపించేవారు. ఈ ఫీచర్‌పై అంతగా అవగాహన లేని వారందరూ తెలియక స్క్రీన్‌పై స్వైప్ చేసే సరికి డబ్బులు బదిలీ అయిపోయేవి. మోసం జరిగినట్టు తెలిశాక లబోదిబోమనడం మినహా మరో మార్గం ఉండేది కాదు.ఈ నేపథ్యంలో యూపీఐకి మనీ రిక్వెస్ట్ ఫీచర్ భద్రతాపరంగా ఓ బలహీనమైన ఆప్షన్‌గా మారింది. దీన్ని సరిదిద్దకపోతే మరిన్ని సమస్యలు వచ్చే అవకాశం ఉండటంతో రంగంలోకి దిగిన ఆర్బీఐ ఈ ఫీచర్‌కు ఫుల్ స్టాప్ పెట్టేందుకు నిర్ణయించింది. ఈ మేరకు బ్యాంకులు, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్లు, యూపీఐ యాప్స్‌కు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. వ్యక్తుల మధ్య నేరుగా బదిలీలకు (పీ2పీ) ఉద్దేశించిన మనీ రిక్వెస్ట్ ద్వారా ఎటువంటి లావాదేవీలను అక్టోబర్ 1 నుంచి అనుమతించొద్దని పేర్కొంది.

**యూజర్లపై ప్రభావం ఎంత..**

ఈ ఫీచర్ తెరమరుగైనా యూజర్లపై పెద్దగా ప్రభావం ఉండదని నిపుణులు చెబుతున్నారు. ఇకపై డబ్బు ట్రాన్స్‌ఫర్స్ అన్నీ యూపీఐ ఐడీ లేదా ఫోన్ నెంబర్ ద్వారానే చేయాల్సి ఉంటుంది. అంటే.. యూపీఐలోని ఇతర ఫీచర్‌లు అన్నీ యథాతథంగా కొనసాగుతాయి. క్యూఆర్ కోడ్స్, డెలివరీ యాప్స్, యూపీఐ ఐడీ ద్వారా ఎప్పటిలాగే చెల్లింపులు చేసుకోవచ్చు.

## డియర్ ట్రేడర్స్.. జీరోధా కొత్త ఫీచర్..

**ఇకపై వాట్సాప్‌లో కైట్ బ్యాకప్ సర్వీస్!**




దేశంలోని ప్రముఖ స్టాక్ బ్రోకరేజ్ సంస్థ జీరోధా తన వినియోగదారుల కోసం కైట్ బ్యాకప్ అనే ప్రత్యేక ఎమర్జెన్సీ మోడ్‌ను ప్రారంభించింది. ఇది వాట్సాప్ ద్వారా పనిచేస్తుంది. ప్రధాన ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్ కైట్‌లో సాంకేతిక సమస్యలు లేదా అవుటేజ్ ఎదురైనప్పుడు, ఈ సదుపాయం ద్వారా ట్రేడర్లు తమ పొజిషన్లను క్లోజ్ చేయడం, పెండింగ్ ఆర్డర్లను రద్దు చేయడం చేయగలరు.ఆన్‌లైన్ ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్‌లు స్టాక్ ఎక్స్ఛేంజీలతో లీజ్ లైన్ల ద్వారా కనెక్ట్ కావడం నుంచి.. పలు క్లౌడ్ ఇంకా ఫిజికల్ డేటా సెంటర్లలో ఆపరేట్ అవ్వడం వరకు, అనేక సాంకేతిక వ్యవస్థలపై ఆధారపడతాయి. ఈ చైన్‌లో ఏ చిన్న లోపం వచ్చినా సేవలు అంతరాయం కలుగుతాయి. అందువల్ల బ్యాకప్ సిస్టమ్స్ చాలా కీలకం. ఇకపోతే, భారతీ-య మార్కెట్ నిబంధనలు బ్రోకర్లకు విస్తృతమైన బ్యాకప్ సిస్టమ్స్ ఉంచడం తప్పనిసరి చేస్తాయి. అయితే, కైట్ బ్యాకప్ ఈ నియమాలకు మించి వినియోగదారులకు అదనపు రక్షణను ఇస్తుందని జీరోధా చెబుతోంది. ఇది అమెజాన్ %ూబొ% (అమెజాన్ ఎడబ్ల్యుఎస్), క్లౌడ్‌ఫ్లేర్ వంటి ప్రధాన హోస్టింగ్ భాగస్వాముల నుండి అలాగే కైట్ వెబ్, మొబైల్ యాప్ నుండి పూర్తిగా స్వతంత్రంగా పనిచేస్తుంది. ఇక ఈ కొత్త సదుపాయంపై జీరోధా సహ వ్యవస్థాపకుడు నితిన్ కమత్ మాట్లాడుతూ.. ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్‌లు చాలా క్లిష్టమైనవి. ఎక్స్ఛేంజ్ కనెక్షన్ నుంచి క్లౌడ్ సర్వర్‌వరకు ఏ చిన్న లోపం వచ్చినా సమస్యలు వస్తాయి. మేము ఎన్నో భద్రతా చర్యలు తీసుకున్నప్పటికీ, ఇంకా అప్రమత్తంగానే ఉంటాము. అందుకే వాట్సప్ ద్వారా పూర్తిగా స్వతంత్రంగా పనిచేసే ఈ కొత్త ఎమర్జెన్సీ మోడ్‌ను రూపొందించామని తెలిపారు. అలాగే, మార్కెట్ అవర్స్‌లో ఏదైనా పెద్ద సాంకేతిక లోపం వల్ల కైట్ వెబ్, మొబైల్ యాప్ రెండూ పనిచేయకపోతే ఈ మోడ్ ద్వారా ఆర్డర్లు రద్దు చేయడం, పొజిషన్లు క్లోజ్ చేయడం సాధ్యమవుతుందని చెప్పారు.

ఇక ఈ కైట్ బ్యాకప్ ఎలా ఉపయోగించాలి? అనే కదా మీ ప్రశ్న.. లాగండి అక్కడికి వస్తున్నాం.. ఈ కింద తెలిపిన సూచనలను పాటిస్తే సులువుగా మీరు ఈ సేవలను **పొందవచ్చు. మరి అవేంటంటే..**

1. మొదట o91 99644 52020 అనే నెంబర్ ను మీ ఫోన్ కాంటాక్ట్స్‌లో సేవ్ చేయండి.2. ఆ తర్వాత ఆ నెంబర్ తో వాట్సాప్ చాట్ ను ప్రారంభించండి.. ఈ నంబర్‌కి "హాయ్" అని పంపండి.3. ఆ తర్వాత అక్కడ ప్రాంప్ట్ వచ్చినప్పుడు మీ జెరోధా యూజర్ ఐడి, పాన్ డీటెయిల్స్ ఇవ్వండి.4. దానితో మీ రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్ కు ఎస్ఎంఎస్ ద్వారా వచ్చిన ఓటీపీ ను నమోదు చేసి ప్రాసెస్ పూర్తి చేయండి.ఈ సేవకు ఎలాంటి అదనపు ఖర్చు లేదు. అనుకోని సాంకేతిక సమస్యల సమయంలో వినియోగదారులకు సేవలను కలిగించడమే ఈ సదుపాయం ఉద్దేశమని కమత్ తెలిపారు.

## గోల్డ్ ధరలు మళ్లీ తగ్గినయ్

**నేడు తులం గోల్డ్ ధర రూ. 60 తగ్గింది-కిలో సిల్వర్ ధర రూ. 100 పెరిగింది**




గోల్డ్ కొనాలనుకునే వారికి బిగ్ రిలీఫ్. గత కొన్ని రోజులుగా పసిడి ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. నేడు మళ్లీ బంగారం ధరలు తగ్గాయి. నేడు తులం గోల్డ్ ధర రూ. 60 తగ్గింది. కిలో సిల్వర్ ధర రూ. 100 పెరిగింది. హైదరాబాద్ లో ఈరోజు 24 క్యారెట్ల బంగారం ధర (1 గ్రాము) రూ.10,118, 22 క్యారెట్ల బంగారం ధర (1 గ్రాము) రూ.9,275 వద్ద ట్రేడ్ అవుతోంది. హైదరాబాద్ బులియన్ మార్కెట్ లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 50 తగ్గింది. దీంతో రూ.92,750 వద్ద అమ్ముడవుతోంది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 60 తగ్గింది. దీంతో రూ. 1,01,180 వద్ద ట్రేడ్ అవుతోంది. విజయవాడ, విశాఖ పట్నంలో కూడా ఇవే ధరలు కొనసాగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 92,900 వద్దకు చేరింది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,01,330 వద్ద ట్రేడ్ అవుతోంది. హైదరాబాద్ బులియన్ మార్కెట్ లో ఈ రోజు కిలో వెండి ధర రూ. 1,26,200 వద్ద అమ్ముడవుతోంది. ఢిల్లీలో కిలో సిల్వర్ ధర రూ. 1,16,200 వద్ద ట్రేడ్ అవుతోంది.


## వినియోగదారులకు స్విగ్గీ షాక్

**భారీగా ప్లాట్‌ఫారమ్ ఫీజు పెంపు!**

భారత ఆన్‌లైన్ ఫుడ్ ఆర్డరింగ్ అండ్ డెలివరీ సంస్థ స్విగ్గీ కొన్ని ప్రాంతాల్లో ప్లాట్‌ఫారమ్ ఫీజును 17% పెంచి రూ.14 గా నిర్ణయించింది. అధిక డిమాండ్ ఉన్న ప్రాంతాల్లో ప్రయోగాత్మకంగా ఈ నిర్ణయం అమలు చేస్తోందని సమాచారం. ఈ పెంపు తాత్కాలికం మాత్రమేనని, పండుగ సీజన్‌లో పెరిగిన డిమాండ్ కారణంగా తీసుకున్న చర్య అని సంస్థ తెలిపింది. 2023లో మొదట ఈ ఫీజు కేవలం రూ.2 మాత్రమే ఉండగా, ఇప్పుడు అది 600% పెరిగింది. మరోవైపు, జొమాటో మాత్రం తన ప్లాట్‌ఫారమ్ ఫీజును రూ.10 వద్ద స్థిరంగా ఉంచింది. 2024 చివరి నుండి ఫుడ్ డెలివరీ, క్విక్ కామర్స్ రంగంలో ప్లాట్‌ఫారమ్ లేదా హ్యాండ్లింగ్ ఫీజులు క్రమంగా పెరుగుతున్నాయి. ప్రస్తుతం చాలా సంస్థలు ఒక్కో ఆర్డర్‌పై రూ.9 నుంచి 15 వసూలు చేస్తున్నాయి. ఇది సగటు ఆర్డర్ విలువలో 1 నుండి 3 శాతం వరకూ ఉంటుంది. ఈ ఫీజులు వినియోగదారుడు ప్రాంతాన్ని బట్టి మారుతాయి. గతంలో కస్టమర్లను ఆకర్షించడానికి భారీగా ఖర్చు చేసిన ఈ సంస్థలు, ఇప్పుడు లాభాలను పెంచుకోవడానికి ఫీజుల పెంపుపై దృష్టి పెట్టాయి.



ప్రతికారం ద్వారా పగ నిర్మూలనం కాదు
రాజాజీ



అందానికీ, కళ్ళకీ అవినాభావ సంబంధం ఉంటుంది
- ప్రేంచంద్



ఇతరులతో పంచుకున్నప్పుడూ తరగకుండా పెరిగేది ప్రేమ ఒక్కటే - రికార్డొ హక్.

# న్యాయస్థానం జోక్యం చేసుకుంటే రాజ్యాంగపరంగా గందరగోళం

- రాష్ట్రపతి, గవర్నర్లకు కోర్టు గడువుపై కేంద్రం స్పందన - సుప్రీంకోర్టుకు లిఖిత పూర్వక వివరాలు అందజేత
- సభలు ఆమోదించిన బిల్లులను క్లియర్ చేయడానికి గడువు విధించొద్దు
- ఇప్పటికే గడువు నిర్దేశించిన జేబీ పార్దివాలా, ఆర్ మహదేవన్లతో కూడిన ధర్మాసనం
- లోపాలుంటే రాజ్యాంగ యంత్రాంగాల ద్వారా సరిదిద్దుకోవాలన్న కేంద్రం



న్యూఢిల్లీః శాసనసభలు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు, రాష్ట్రపతి నిర్దిష్ట గడువులోగా ఆమోదించాలంటూ కోర్టులు వారిని నిర్దేశించవచ్చా అనే అంశంపై తమ అభిప్రాయాలు తెలియజేయాలని సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. దీనిపై కేంద్రం ప్రభుత్వం స్పందిస్తూ సుప్రీంకోర్టుకు లిఖిత పూర్వక వివరాలు పంపించినట్లు తెలుస్తోంది. ఆ వివరాలు తాజాగా బయటకు వచ్చాయి. అందులో రాష్ట్రపతి, గవర్నర్ల ఆమోదానికి గడువు విధించే అధికారం కోర్టుకు ఉండదని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. కొన్ని విషయాల్లో న్యాయస్థానం జోక్యం చేసుకుంటే రాజ్యాంగపరంగా గందరగోళం తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది.

శాసనసభలు ఆమోదించిన బిల్లులను క్లియర్ చేయడానికి రాష్ట్రపతి, గవర్నర్లపై గడువు విధించవద్దని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. ఇది మునుపటి సుప్రీంకోర్టు ఆదేశానికి భిన్నంగా ఉంది. శాసనసభ ఆమోదించిన బిల్లులపై నిర్ణయం తీసుకోవడానికి రాష్ట్రపతికి మూడు నెలల గడువు, గవర్నర్లకు ఒక నెల గడువును ఏప్రిల్లో న్యాయమూర్తులు జేబీ పార్దివాలా, ఆర్ మహదేవన్లతో కూడిన ధర్మాసనం నిర్దేశించింది.

అయితే ఈ సందర్భంగా బిల్లులను గవర్నర్లు, రాష్ట్రపతి నిర్దిష్ట గడువులోగా ఆమోదించాలంటూ కోర్టులు నిర్దేశించవచ్చా అనే విషయంపై అభిప్రాయాలను సుప్రీం కోర్టుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెలియజేయాలని అత్యున్నత న్యాయస్థానం నోటీసులు ఇచ్చింది. ఈ అంశంపై కేంద్రం సుప్రీం కోర్టుకు లిఖితపూర్వక వివరాలు సమర్పించిందని ఎన్డీటీవీ పేర్కొంది. రాష్ట్రపతి, గవర్నర్ల ఆమోదానికి గడువు విధించే అధికారం కోర్టులకు లేదని కేంద్రం తెలిపింది. కొన్ని విషయాల్లో న్యాయస్థానం జోక్యం చేసుకుంటే రాజ్యాంగపరంగా గందరగోళం తలెత్తే అవకాశం ఉందని స్పష్టం చేసింది. బిల్లుల ఆమోద ప్రక్రియ అమలులో కొన్ని పరిమిత సమస్యలు ఉన్నప్పటికీ.. గడువు విధించడం వల్ల రాష్ట్రపతి, గవర్నర్లు పదవిని తగ్గించినట్టుగా అవుతుందని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా లిఖితపూర్వక వివరాల్లో పేర్కొన్నారు. గవర్నర్, రాష్ట్రపతి కార్యాలయాలు ప్రజాస్వామ్య పాలన యొక్క ఉన్నత ఆదర్శాలను సూచిస్తాయని చెప్పారు. ఏవైనా లోపాలు ఉంటే అనవసరమైన న్యాయ జోక్యాల ద్వారా కాకుండా రాజ్యాంగ యంత్రాంగాల ద్వారా సరిదిద్దుకోవాలని ఈ మేరకు కేంద్రం పేర్కొంది.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం.. గవర్నర్ శాసనసభ సమర్పించిన బిల్లులకు ఆమోదం తెలియజేయవచ్చు. రాష్ట్రపతి పరిశీలనకు వాయిదా వేయవచ్చు లేదా రిజర్వ్ చేయవచ్చు. పునఃపరిశీలన కోసం దానిని సభకు తిరిగి పంపవచ్చు, కానీ మళ్ళీ ఆమోదం పొందితే, గవర్నర్ సమ్మతిని నిలిపివేయకూడదు. రాజ్యాంగానికి రాష్ట్ర విధాన సూత్రాలకు విరుద్ధంగా, జాతీయ ప్రాముఖ్యత కలిగిన బిల్లును రాష్ట్రపతి పరిశీలనకు రిజర్వ్ చేయడాన్ని కూడా గవర్నర్ ఎంచుకోవచ్చు.

**అసలేం జరిగిందంటే?**

తమిళనాడు అసెంబ్లీ ఆమోదించిన 10 బిల్లులను ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి ఆమోదించకుండా తన వద్ద ఉంచుకోవడం సరికాదని కొద్ది రోజుల క్రితం సుప్రీంకోర్టు తీర్పును ఇచ్చింది. ఈ క్రమంలోనే 415 పేజీల తీర్పును వెలువరించిన సర్వోన్నత న్యాయస్థానం, రాష్ట్రాలు పంపే బిల్లులను రాష్ట్రపతి/గవర్నర్ గరిష్ఠంగా మూడు నెలల్లోగా ఆమోదించడమో లేకుంటే తిప్పి పంపించడమో చేయాలని సూచించింది. ఒకవేళ బిల్లులను వెనక్కి తిప్పి పంపితే ఎందుకు ఎలా చేశారనే కారణాలు కూడా చెప్పాలని వ్యాఖ్యానించింది. అంతే కాకుండా గవర్నర్లు బిల్లులపై జాప్యం చేస్తుంటే సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చని రాష్ట్రాలకు చెప్పింది. గవర్నర్ల నిష్క్రియాపరత్వం న్యాయసమీక్ష పరిధిలోకి వస్తుందని పేర్కొంది. రాజ్యాంగ అధికరణం 142 ద్వారా అలాంటి సంపూర్ణ అధికారం సుప్రీంకోర్టుకు ఉందని తెలిపింది.

అయితే ఈ అంశంలో గవర్నర్తో పాటు రాష్ట్రపతికీ గడువు విధించడంపై భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము స్పందించారు. రాజ్యాంగంలోని 143(1) అధికరణం ద్వారా సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకొని 14 కీలక ప్రశ్నలను సుప్రీంకోర్టును అడిగారు. రాజ్యాంగంలో అలాంటి నిబంధనేదీ లేనప్పుడు సుప్రీంకోర్టు తీర్పు ఎలా ఇచ్చిందని ప్రశ్నించారు. అనంతరం దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం గడువు విధింపుపై అభిప్రాయాలు తెలియజేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది. గడువుపై గతంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పందించారు. రాజ్యాంగంలో అలాంటి నిబంధన లేనప్పుడు సుప్రీం కోర్టు తీర్పు ఎలా ఇచ్చిందని అడిగారు. జూలైలో భారత ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లిఖితపూర్వక వాదనలను సమర్పించాలని ఆదేశించింది

## ఓట్ల చోరీపై 'లాపతా ఓటు' వీడియో

### విడుదల చేసిన రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ : బిహార్ ఓటర్ల జాబితాలో లోపాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పిస్తున్న సంగతి తెలిసిందే. దీనికి వ్యతిరేకంగా 'లాపతా ఓటు' (ఓట్లు కోల్పోయిన) అనే టైటిల్తో వీడియోను ఎక్స్లో శనివారం విడుదల చేశారు. నిమిషం నిడివి ఉన్న ఆ వీడియోలో.. పోలీసు స్టేషన్లో ఓ వ్యక్తి తన ఓటు చోరీ చేశారని, ఇంకా లక్షల ఓట్లు చోరీ అయ్యాయని అధికారులకు ఫిర్యాదు చేస్తారు. పోలీసు సిబ్బంది చెక్ చేసి అందులో తమ ఓట్లు కూడా గల్లంతుకావడంతో నిర్ఘాంతపోతారు. అలా ఆ వీడియా ముగుస్తుంది.

దీనిని రాహుల్ తన అధికారిక ఎక్స్లో పోస్టు చేస్తూ.. "ఓటర్లందరూ చైతన్యంతో ఓ ఉద్యమంలా ముందుకు సాగాలి. మీ ఓటు చోరీ అయితే మీ ప్రాథమిక హక్కు చోరీ అయినట్లే " అని పేర్కొన్నారు. దీనికి వ్యతిరేకంగా మనమందరం ఉద్యమంగా పోరాడి మన హక్కులను కాపాడుకుందామన్నారు.ఓట్ల చోరీ అనేది 'డూ ఆర్ డై' సమస్యగా కాంగ్రెస్ పేర్కొంది. ఓట్లు గల్లంతైన వారి కోసం ఓ వెబ్ పోర్టల్ను కూడా ప్రారంభించింది. అందులో పోల్ ప్యానెల్ నుంచి ఓట్ల గల్లంతుకు వ్యతిరేకంగా నమోదు చేసుకోవడానికి, అధికారుల నుంచి జవాబుదారీతనం కోరడానికి, డిజిటల్ ఓటరు జాబితాల డిమాండ్కు మద్దతు తెలియజేయడానికి ఆ వెబ్ పోర్టల్ను ప్రారంభించింది.

## జెలెన్స్కీతో ట్రంప్ ఫోన్ కాల్..

### సోమవారం మరో భేటీ



వాషింగ్టన్ : ఉక్రెయిన్తో కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలకడంలో భాగంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ , రష్యా అధ్యక్షుడు పుతిన్ అలాస్కాలో భేటీ అయిన సంగతి తెలిసిందే. ఈ భేటీ జరిగిన కొన్ని గంటలకే మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ , యూరోపియన్ నేతలతో ట్రంప్ ఫోన్లో మాట్లాడారు. ఈ క్రమంలోనే సోమవారం జెలెన్స్కీ, ట్రంప్ వాషింగ్టన్లో భేటీ కానున్నట్లు తెలుస్తోంది. వైట్హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ ఈ విషయాన్ని వెల్లడించారు. అలాస్కాలో సమావేశం అనంతరం విమానంలో తిరుగు ప్రయాణం చేస్తూ.. ట్రంప్ ఈ కాల్ మాట్లాడినట్లు తెలిపారు. ఇదే విషయాన్ని జెలెన్స్కీ ఎక్స్ వేదికలో ధ్రువీకరించారు. ట్రంప్తో గంటన్నరకు పైగా ఫోన్లో మాట్లాడానని అన్నారు. శాంతి ఒప్పందానికి తాము సిద్ధంగా ఉన్నామనే విషయాన్ని పునరుద్ఘాటించానని చెప్పారు. పుతిన్తో సమావేశంలో చర్చించుకున్న ముఖ్య విషయాలను ట్రంప్ తనకు తెలియజేసినట్లు పేర్కొన్నారు.

త్రైపాక్షిక సమావేశంపై ట్రంప్ చేసిన ప్రతిపాదనకు తాను మద్దతిస్తున్నట్లు వెల్లడించారు. కీలక అంశాలపై చర్చించుకునేందుకు అది మంచి వేదిక అవుతుందన్నారు. పరిస్థితులను చక్కదిద్దే బలం అమెరికాకు ఉందని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. సోమవారం వాషింగ్టన్ డీసీలో ట్రంప్తో సమావేశం కానున్నట్లు పేర్కొన్నారు. యుద్ధాన్ని నిలువరించే అన్ని విషయాలపై అక్కడ చర్చిస్తానన్నారు. శాంతి ఒప్పందంపై ఉక్రెయిన్కు మద్దతుగా నిలుస్తున్న యూరోపియన్ నాయకులకు జెలెన్స్కీ కృతజ్ఞతలు తెలిపారు. అలాస్కా వేదికగా ట్రంప్, పుతిన్లు భేటీ అయ్యి రెండున్నర గంటలకు పైగా చర్చించారు. అయినప్పటికీ ఎలాంటి ఒప్పందం కుదరలేదు. అయితే, చర్చలు సానుకూలంగా జరిగాయని ఇరువురు నేతలు ప్రకటించారు. ఈ సమావేశం అనంతరం ట్రంప్ ఫాక్స్ న్యూస్ ప్రతినిధి సియాన్ హానిటీతో మాట్లాడుతూ.. ఒప్పందంపై నిర్ణయం జెలెన్స్కీ చేతుల్లోనే ఉందన్నారు. డీల్ కుదుర్చుకోవాలని తాను సూచిస్తానన్నారు.



# డిజిటల్ అక్షరాస్యతలో కేరళ ఫస్ట్

- దేశంలోనే తొలి పూర్తి స్థాయిలో విజయం అందుకున్న రాష్ట్రం
- ఇప్పటికే వందశాతం అక్షరాస్యత కలిగిన రాష్ట్రంగా పేరు
- 21న అధికారికంగా ప్రకటించనున్న కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్
- డిజి కేరళం- ఫుల్ డిజిటల్ లిటరసీ ప్రాజెక్ట్ ఆధారంగా ఈ మైలురాయి
- యూట్యూబ్, సోషల్ మీడియా వాడకం ప్రభుత్వ ఈ సేవలు, బేసిక్ బ్యాంకింగ్ ఆపరేషన్స్ పై శిక్షణ

తిరువనంతపురం : దేశంలోనే వందశాతం అక్షరాస్యత కలిగిన రాష్ట్రం కేరళ మరో అరుదైన ఘనత సాధించింది. త్వరలోనే వందశాతం డిజిటల్ అక్షరాస్యత కలిగిన రాష్ట్రంగాను అవతరించనుంది. దీనిని ఆగస్టు 21న కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ తిరువనంతపురములో అధికారికంగా ప్రకటించనున్నారు. డిజి కేరళం-ఫుల్ డిజిటల్ లిటరసీ ప్రాజెక్ట్ ఆధారంగా ఈ మైలురాయిని అందుకుంది. వయసు, విద్య, ఆర్థిక స్థితి సంబంధం లేకుండా ప్రతి ఒక్క పౌరుడికి డిజిటల్ టెక్నాలజీ ప్రయోజనాలు అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

తిరువనంతపురంలోని పుల్లంపుర పంచాయితీ ఆదర్శంతో ఈ ప్రాజెక్టు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టింది కేరళ. ఇది దేశంలోనే తొలి పూర్తి స్థాయి డిజిటల్ అక్షరాస్యత కలిగిన గ్రామంగా ఖ్యాతి గడించింది. దీనిని ఆదర్శంగా తీసుకుని 2022లో ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా చేసింది. ప్రభుత్వ డిజిటల్ సేవలు, ఆన్లైన్ పేమెంట్లు, అధికారిక పత్రాలైన వివిధ సర్టిఫికెట్లు సులభంగా అందించేలా ఇది కృషి చేస్తుంది. ప్రభుత్వ సేవలన్నీ డిజిటల్గా అందించడంతో ఏ ఒక్క పౌరుడు వెనుకబడకూడదని ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించుకుంది.

అమలులో భాగంగా 14 ఏళ్లు పైబడిన వారిలో డిజిటల్ పరిజ్ఞానం లేనివారిని గుర్తించింది. ఆ తర్వాత వారికి డిజిటల్ శిక్షణ ఇచ్చారు. ఇందులో స్మార్ట్ఫోన్ వినియోగంతో పాటు ఇంటర్నెట్ బ్రౌజింగ్, వీడియో, ఆడియో కాల్స్ చేయడం, ఫొటోలు, వీడియోలు డౌన్ లోడ్ చేయడం నేర్పించారు. దీంతో పాటు యూట్యూబ్, సోషల్ మీడియా వాడకంతో పాటు ప్రభుత్వ ఈ సేవలు, బేసిక్ బ్యాంకింగ్ ఆపరేషన్స్ ఎలా చేయాలో శిక్షణ ఇచ్చారు.

83లక్షల కుటుంబాల్లోని 1.5కోట్ల ప్రజలను సర్వే చేశారు

ఇందులో 21,88,398 మందిని డిజిటల్ నిరాక్షరాస్యులుగా గుర్తించారు.

అందులో 21,87,966 మందికి ట్రైనింగ్ ఇచ్చారు.

21,8,667 (99.98శాతం) మంది దాదాపు విజయవంతంగా డిజిటల్ అక్షరాస్యత పరీక్షను పాస్ అయ్యారు.


తొలి టెస్ట్లో పాస్ కాని వారికి మరోసారి శిక్షణ ఇచ్చి పరీక్ష పెట్టారు.

ఈ పరీక్షను ఆర్థిక, స్టాటిస్టికల్ అఫైర్స్ శాఖ ఆధ్వర్యంలో పారదర్శకంగా నిర్వహించారు.

ఇందుకోసం మొబైల్ అపికేషన్తో పాటు వెబ్సైట్ను అభివృద్ధి చేశారు.

## భారత్ కు శుభాంశు శుక్లా

### ప్రధాని మోడీతో భేటీ అయ్యే అవకాశం..!



న్యూఢిల్లీ : యాక్సియం-4 మిషన్ తో భారత రోదసి చరిత్రలో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు వ్యోమగామి శుభాంశు శుక్లా ). ప్రస్తుతం అమెరికాలో ఉన్న ఆయన భారత్ కు పయనమయ్యారు. రాగానే ప్రధాని తో భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. యాక్సియం-4 మిషన్ విజయవంతం తర్వాత తొలిసారి భారత్కు వస్తున్నానంటూ శుక్లా పోస్టు ద్వారా తెలిపారు. స్వదేశానికి తిరిగి వచ్చేందుకు విమానంలో కూర్చున్నప్పుడు భావోద్వేగానికి గురైనట్లు తెలిపారు. మిషన్ కోసం గతేడాది నుంచి తన స్నేహితులు, కుటుంబ సభ్యులకు దూరంగా ఉన్నట్లు వెల్లడించారు. ఇది తనను ఎంతో బాధించిందన్నారు. వారిని కలిసి తన అనుభవాలను పంచుకునేందుకు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తాను విమానంలో కూర్చొన్న ఫొటోను పంచుకున్నారు. ఆదివారం భారత్కు రానున్న శుక్లా.. సోమవారం మోదీతో భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈనెల 23న జరిగే జాతీయ అంతరిక్ష దినోత్సవంలో కూడా శుక్లా పాల్గొంటారని వెల్లడించాయి.

ఇటీవల నిర్వహించిన యాక్సియం-4 మిషన్ ప్రయోగం విజయవంతమైంది. రోదసిలో 18 రోజులు గడిపి మానవాళికి ప్రయోజనం కలిగించే పలు ప్రయోగాలను నిర్వహించిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా బృందం జులై 15న భూమికి తిరిగి వచ్చింది.

### ఆర్ ఎస్ ఎస్ ని ప్రశంసించడమంటే

# స్వాతంత్ర్య స్ఫూర్తిని అవమానించడమే

### ఎర్రకోటలో ప్రధాని స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం పై ప్రతిపక్షాలు ఫైర్

న్యూఢిల్లీ : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ఎర్రకోట ప్రసంగంలో ఆరెస్సెస్ను ప్రశంసించడాన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తిని ప్రధాని మోదీ అపహస్యం చేశారని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఆరోపించారు. గాంధీ హత్య తర్వాత నిషేధానికి గురైన ఆర్ఎస్కు స్వాతంత్ర్య ఉద్యమంలో ఘనత ఇచ్చేందుకు మోదీ ప్రయత్నించారని విమర్శించారు. ఆ సంస్థకు చెందిన వీడీ సావార్కర్పైనా దర్యాప్తు జరిగిందని, అలాంటి వారికి క్రెడిట్ ఇవ్వడం చారిత్రక తప్పిదమన్నారు.

"బ్రిటిష్ వారికి సేవ చేసినవారిని కీర్తించేందుకు స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఎంపిక చేసుకోవడం సమరయోధులను అవమానించడమే. ఇలాంటి చర్యల వల్ల మతతత్వ సంస్థ అయిన ఆర్ఎస్ఎస్కు క్లీన్చిట్ ఇవ్వలేవు. ముఖ్యంగా ఆర్ఎస్ఎస్ను కొనియాడేందుకు స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగాన్ని ఎంపికచేసుకుని ఆ రోజు స్ఫూర్తిని అవమానించారు." అని విజయన్ అన్నారు.

మరోవైపు ప్రధాని మోదీ ఎర్రకోట ప్రసంగంలో ఆరెస్సెస్ను ప్రశంసించడం ద్వారా దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన అమర వీరుల్ని అవమానించారని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.బేబీ తెలిపారు. మహాత్మ గాంధీ హత్య తర్వాత నిషేధానికి గురైన ఆరెస్సెస్ మతపరమైన అల్లర్లు సృష్టించే సంస్థగా చరిత్రలో నిలిచిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

**మోదీపై కాంగ్రెస్ ఫైర్**

అంతకుముందు ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ఆరెస్సెస్)ను ప్రశంసించడం ఆందోళనకరమని శుక్రవారం కాంగ్రెస్ అభిప్రాయపడింది. ఇది దేశ రాజ్యాంగ, లౌకిక గణతంత్ర స్ఫూరికి విరుద్ధమని దుయ్యబట్టింది. బీజేపీ నిర్దేశించుకున్న పదవీ విరమణ వయోపరిమితి 75 ఏళ్లకు సమీపిస్తున్న మోదీ, ఆరెస్సెస్ను సంతృప్తి పరిచే ప్రయత్నం చేశారని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ తన సోషల్ మీడియా పోస్టు రాసుకొచ్చారు. ప్రధాని ఈ రోజు బాగా అలసిపోయారని, త్వరలోనే ఆయన విశ్రమిస్తారని తెలిపారు.

ఇదే అంశంపై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సైతం ప్రధాని మోదీపై విరుచుకపడ్డారు. ఆర్ఎస్ఎస్కు ఎలాంటి చరిత్ర లేదని, చాలా కాలం పాటు కనీసం భారత జెండాను సైతం ఎగరవేయలేదని ఆరోపించారు. "స్వాతంత్ర్య ఉద్యమంలో ఆర్ఎస్ఎస్కు ఎలాంటి చరిత్ర లేదు. కానీ కాంగ్రెస్కు ఘన చరిత్ర ఉంది. మనందరికి తెలుసు సుదీర్ఘ కాలం పాటు ఆర్ఎస్ఎస్ భారత జాతీయ జెండాను కూడా ఎగరవేయలేదు. చాలా ఏళ్ల తర్వాత వాజ్పేయి ఈ అంశంపై ముందడుగు వేశారు. ఇది ఆ పార్టీ ఎజెండా దీనిపై నేను ఎలాంటి వ్యాఖ్యలు చేయను. కాంగ్రెస్ ఎల్లప్పుడూ దేశాన్ని రాజ్యాంగాన్ని కాపాడుతూనే ఉంటుంది." అని శివకుమార్ అన్నారు.




**ప్రధాని మోదీ ఏం అన్నారంటే?**

79వ స్వాతంత్ర్య దినోత్సం సందర్భంగా ఎర్రకోటపై ప్రసంగించిన ప్రధాని మోదీ, ఆర్ఎస్ఎస్పై ప్రశంసించారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్కు 100 పూర్తయ్యాయని అభినందించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రభుత్వేతర సంస్థ అయిన ఆర్ఎస్ఎస్, దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిందని కొనియాడారు.

# 'దేశ విభజనకు ఆ ముగ్గురే కారణం'

### 'విభజన గాయాల స్మారక దినం' గురించి పాఠం - ఎన్సి ఆర్ టి కొత్త పాఠంపై కాంగ్రెస్ విమర్శలు




న్యూఢిల్లీ : భారతదేశ విభజనను గుర్తుచేస్తూ ప్రత్యేక మాడ్యూల్ను విడుదల చేసిన ఎన్సిఆర్టి విభజనకు మహ్మద్ అలీ జిన్నా, అప్పటి వైస్రాయ్ మౌంట్బాటన్తో పాటు కాంగ్రెస్పార్టీని బాధ్యులుగా పేర్కొంది. 1940 లాహోర్ ముస్లిం లీగ్ సమావేశంలో హిందూ, ముస్లింలు భిన్న మత, సామాజిక ఆచారాలు కల్గి ఉన్నారంటూ జిన్నా రెచ్చగొట్టినట్లు మాడ్యూల్లో వివరించింది. విభజనకు జిన్నా డిమాండ్ చేయగా, కాంగ్రెస్ పార్టీ దాన్ని ఆమోదించిందని, బాటన్ అమలుచేశారని తెలిపింది. తన డిమాండ్ నిజమవుతుందని పాకిస్థాన్ను చూస్తానని అనుకోలేదని స్వయంగా జిన్నానే చెప్పారని తెలిపింది. విభజనను అనివార్యమైన చేదు ఔషధంగా సర్దార్ పటేల్, తప్పు కానీ తప్పనిసరి అని నెహ్రూ అభివర్ణించారని పేర్కొంది. విభజన తర్వాత కశ్మీర్ కొత్త సమస్యగా ఉద్భవించి, భారత విదేశాంగ విధానానికి ఆటంకం కలిగిస్తోందని వివరించింది. భారత్పై ఒత్తిడి తెచ్చేందుకు కొన్నిదేశాలు కశ్మీర్ అంశంలో పాక్కు మద్దతిస్తుంటాయని తెలిపింది. ఈ క్రమంలోనే 1947లో జరిగిన భారత్ పాకిస్థాన్ విభజన సమయంలో ప్రజల బాధ, బాధితుల వేదనలను గుర్తు చేసుకుంటూ ఏటా ఆగస్టు 14న కేంద్ర ప్రభుత్వం నిర్వహించే 'విభజన గాయాల స్మారక దినం' గురించి ఇందులో ప్రస్తావించారు. 6 నుంచి 8 తరగతి విద్యార్థులకు ఒకటి, 9 నుంచి 12 తరగుతుల విధ్యార్థులకు మరొక మాడ్యుల్ను రూపొందించింది. ఇవి రెండూ ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఉంటాయని చెప్పింది. కానీ రెగ్యూలర్ పుస్తకాల్లో కాకుండా సప్లిమెంటరీగా ఉంటాయని తెలిపింది. ముఖ్యంగా ప్రాజెక్టులు, పోస్టర్లు, చర్చలు, వాదనల కోసం వినియోగించుకోవాలని సూచించింది. ఈ రెండు మాడ్యుళ్ల కూడా మొదట ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సందేశం ఉంటుంది.

**వక్రీకరిస్తున్నారని మండిపడిన కాంగ్రెస్**

మరోవైపు ఈ మాడ్యూల్పై మండిపడ్డ కాంగ్రెస్, చరిత్రలో జరిగిన అసలు నిజాలు తెలియకుండా వక్రీకరిస్తున్నారని మండిపడింది. దేశంలో లౌకికవాదాన్ని నిర్మూలించాలని చూస్తున్న ఆరెస్సెస్ ఈ దేశానికి ప్రమాదకరమని కాంగ్రెస్ నేత పవన్ ఖేరా విమర్శించారు. అంతకుముందు గతేడాది 9 నుంచి 12వ తరగతులకు సంబంధించిన సిలబస్లో అనేక అంశాలను %చీజజు=ు% తొలగించింది. ఈ చర్యలను కూడా అప్పట్లో కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకించింది. విద్యార్థులకు అసలైన చరిత్ర గురించి చెప్పకుండా, సిలబస్ను కాషాయీకరణ చేస్తున్నారంటూ విమర్శించింది.

## వచ్చే ఐదేళ్లలో కోటి ఉద్యోగాలిస్తాం.. నితీష్ హామీ


పట్నాః త్వరలోనే బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈసారి ఎన్డీఏ కూటమి-ఇండియా కూటమి మధ్య హోరాహోరీ ఫైటింగ్ సాగేలా ఉంది. మరోసారి అధికారం కోసం ఎన్డీఏ కూటమి ప్రయత్నిస్తుంటే%ౌ% ఈసారి ఎలాగైనా అధికారాన్ని చేజిక్కించుకోవాలని ఇండియా కూటమి భావిస్తోంది. ఇలా ఇరు పక్షాలు ప్రణాళికలు రచిస్తున్నాయి.

తాజాగా ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఎక్స్ ట్విట్టర్లో కీలక ప్రకటన చేశారు. వచ్చే ఐదేళ్ల నాటికి యువతకు కోటి ఉద్యోగాలను అందించనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని కూడా ప్రకటించారు. రాష్ట్రంలో పరిశ్రమలను స్థాపించే వ్యవస్థాపకులకు సహాయపడతామని తెలిపారు. పరిశ్రమలను ప్రోత్సహించేందుకు, యువత భవిష్యత్ను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ అందించాలని నిర్ణయం తీసుకున్నట్లుగా నితీష్ కుమార్ పేర్కొన్నారు.

### ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేందుకు..

# చర్చలే ఉత్తమ మార్గం

### అమెరికా అధ్యక్షుడు ట్రంప్





వాషింగ్టన్ : ఉక్రెయిన్ యుద్ధానికి తెరదించే ప్రయత్నాల్లో భాగంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ , రష్యా అధినేత పుతిన్ లు అలాస్కా వేదికగా భేటీ అయిన విషయం తెలిసిందే. ఎలాంటి ఒప్పందం కుదరనప్పటికీ.. చర్చలు సానుకూలంగా సాగినట్లు ఇరునేతలు ప్రకటించారు. ఈ క్రమంలోనే 'ట్రూత్ సోషల్' వేదికగా ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఉక్రెయిన్, రష్యాలు నేరుగా శాంతి ఒప్పందాన్ని కుదుర్చుకోవడమే ఈ యుద్ధాన్ని ముగించేందుకు ఉత్తమ మార్గంగా పేర్కొన్నారు. కాల్పుల విరమణ నిలబడే అవకాశాలు తక్కువేనన్నారు. అదేవిధంగా జెలెన్స్కీ అమెరికా పర్యటనను ధ్రువీకరించారు.

"అలాస్కాలో ఇదొక గొప్ప, విజయవంతమైన రోజు. రష్యా అధ్యక్షుడు పుతిన్ తో సమావేశం చాలా బాగా జరిగింది. అదేవిధంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ, నాటో సెక్రటరీ జనరల్, ఇతర ఐరోపా నేతలతో ఫోన్లో వేర్వేరుగా మాట్లాడాను. నేరుగా శాంతి ఒప్పందానికి వెళ్లడమే యుద్ధాన్ని ముగించేందుకు ఉత్తమ మార్గంగా ఓ నిర్ణయానికి వచ్చాం. కాల్పుల విరమణ తరచూ ఉల్లంఘనలకు గురయ్యే అవకాశం ఉంది. జెలెన్స్కీ సోమవారం ఓవల్ కార్యాలయానికి రానున్నారు. అన్ని సవ్యంగా సాగితే.. పుతిన్తో సమావేశాన్ని షెడ్యూల్ చేస్తాం. తద్వారా లక్షలాది మంది ప్రజల ప్రాణాలను కాపాడే అవకాశం లభిస్తుంది" అని ట్రంప్ రాసుకొచ్చారు.


దాదాపు ఐదేళ్ల విరామం అనంతరం ట్రంప్, పుతిన్ల మధ్య జరిగిన ఈ సమావేశాన్ని ప్రపంచ దేశాలు ఆసక్తిగా గమనించాయి. భేటీలో అనేక అంశాలు చర్చకు వచ్చాయని ట్రంప్ తెలిపారు. ఈ చర్చల్లో ఎంతో పురోగతి ఉందన్నారు. అయితే కొన్ని సమస్యలను పరిష్కరించుకోవాల్సి ఉందని వెల్లడించారు. తుది ఒప్పందం మాత్రం కుదరలేదన్నారు. అన్ని విషయాలను పరిష్కరించుకొని అధికారికంగా అగ్రిమెంట్పై సంతకం చేసే వరకు ఒప్పందం జరగదన్నారు. 2022లో తాను అధ్యక్షుడిగా ఉండి ఉంటే ఉక్రెయిన్ యుద్ధం జరిగేదే కాదని ట్రంప్ పదే పదే చేసిన వ్యాఖ్యలపై తాజా భేటీలో పుతిన్ స్పందించారు. ఆ విషయాన్ని ధ్రువీకరిస్తున్నట్లు చెప్పారు.



ప్రతి పరిస్థితిలో నవ్వడం నేర్చుకోండి.
మీ బలం మరియు సామర్థ్యాన్ని నిరూపించుకోవడానికి
ఇది ఒక అవకాశంగా చూడండి
- జో బ్రౌన్. సంగీతకారుడు



చిరునవ్వు అనేది అన్ని అస్పష్టతలకు ఎంపిక చేయబడిన వాహనం
- హెర్మన్ మెల్విల్లే



చిరునవ్వు ధరించండి మరియు స్నేహితుడిని కలిగి ఉండండి.
- జార్జ్ ఎలియట్

# ఎన్డీఏ నిర్మిస్తున్న పోలవరం కాఫర్ డ్యామ్

● స్వయంగా జాతీయ హోదా ఇచ్చింది ఎన్డీఏ ప్రభుత్వమే

● రెండోసారి కొట్టుకుపోయినా ఎన్డీఎకు కనిపించడం లేదా..? ● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

తెలంగాణ బ్యూరో‌ప్రతినిధిః జాతీయ హోదా ఇచ్చి మరీ.. సాక్షాత్తూ ఎన్డీఏ ప్రభుత్వం నిర్మిస్తున్న పోలవరం కాఫర్ డ్యామ్, రెండో సారి కొట్టుకుపోయినా ఎన్డీఎస్ఏకు కనిపించడం లేదా..? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. కాళేశ్వరంలోని మేడిగడ్డలో రెండు పిల్లర్లకు పగుళ్లు వస్తే కూలేశ్వరం అని కారుకూతలు కూసిన కాంగ్రెస్, బీజేపీ నేతలకు పోలవరంను.. కూలవరం అనే దమ్ము ధైర్యం ఉందా..? అని అడిగారు. తెలంగాణకు వరప్రదాయిని అయిన కాళేశ్వరం ప్రాజెక్టుకు ఒక నీతి.. పోలవరం ప్రాజెక్టుకు మరో నీతా..? అసెంబ్లీ ఎన్నికల వేళ అత్యంత అనుమానాస్పదంగా కుంగిన మేడిగడ్డ పిల్లర్లపై కేవలం 24 గంటల్లోపే ఎన్డీఎస్ఏను దించి బీఆర్ఎస్పై బురదజల్లిన బీజేపీ నేతలు.. కళ్లముందు రెండోసారి కొట్టుకుపోయిన పోలవరం కాఫర్ డ్యామ్పై ఎందుకు మౌనంగా ఉన్నారు..? ఏకంగా 10 అడుగుల వెడల్పు.. 7 నుంచి 8 అడుగుల లోతుకు కుంగిన పోలవరం కాఫర్ డ్యామ్ను గుట్టుచప్పుడు కాకుండా ఏపీలో యుద్ధప్రాతిపదికన రిపేర్ చేస్తుంటే.. తెలంగాణలో మాత్రం 20 నెలలు కావస్తున్నా మేడిగడ్డ బ్యారేజీ వద్ద తట్టెడు సిమెంట్ను దిక్కులేకపోవడానికి ప్రధాన కారణం ముఖ్యమంత్రి మూర్ఖత్వమే అని కేటీఆర్ మండిపడ్డారు. 2020లో పోలవరం డయాఫ్రం వాల్ రెండేండ్లకే కొట్టుకుపోయినా ఇప్పటికీ ఉలుకు లేదు, పలుకూ లేదు. మరోసారి ఏపీలో పోలవరం కాఫర్ డ్యామ్ గోదావరిపాలైనా, ఇటు తెలంగాణలో ఎస్ఎల్బీసీ టన్నెల్ కుప్పకూలి 8 మంది మరణించినా ఇప్పటికీ ఎన్డీఎస్ఏ అడ్రస్ లేదు. పంజాబ్నే తలదన్నే స్థాయిలో తెలంగాణలో వ్యవసాయ విప్లవాన్ని సృష్టించి, దేశానికే అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ రైతును తీర్చిదిద్దిన కేసీఆర్పై కక్షతో కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీజేపీ పార్టీలు సాగిస్తున్న మూకుమ్మడి కుట్రలను కాలరాస్తాం.. తెలంగాణకు జీవనాడి అయిన కాళేశ్వరం ప్రాజెక్టును కంటికి రెప్పలా కాపాడుకుంటాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. జై తెలంగాణ.. జై కాళేశ్వరం.. అని కేటీఆర్ నినదించారు.



## కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి

● సీఎం ఆదేశాల మేరకు ప్రజాసమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి ● రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో పర్యటించిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో‌ప్రతినిధిః కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం అని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా.ధనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు. చేవెళ్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాలే యాదయ్యలతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి సీతక్క. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య గతంలో కాంగ్రెస్ పార్టీ లోనే ఉండేవాడు. అభివృద్ధి కోసం అవతలిపార్టీకి వెళ్లినా.. ప్రజలకు సరైన అభివృద్ధి చేయలేకపోయాను అని తిరిగి మళ్లీ సొంత ఇంటికి వచ్చి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సంక్షేమ పథకాలు సాధ్యమవుతాయి. అభివృద్ధి లక్ష్యంగా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని మహిళలకు ఉచిత బసు, ఇంటికి 200 యూనిట్ల ఉచిత కరెంటు, ప్రతి ఇంటికి సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఉద్యోగాల కల్పన రైతు భరోసా లాంటి పథకాలు ఎన్నో ఏర్పాటు చేసుకొని ప్రజలకు అందిస్తున్నామని ఆమె తెలిపారు.

అలాగే అంగన్వాడి భవనాలు, గాని గ్రామపంచాయతీ భవనాలు, బీటీ రోడ్లు, సిసి రోడ్లు, ఫ్లైఓవర్ బ్రిడ్జి లకు అవసరమయ్యే నిధులను కూడా మంజూరు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ప్రజా అవసరాల మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల ప్రకారం ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నామని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ ప్ మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, మరియు మార్కెట్ కమిటీ చైర్మన్లు, మీద గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ చేసిన అభివృద్ధి శూన్యం

● కేసీఆర్‌ను తిట్టడం, బాబును పొగడటం ● ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్

తెలంగాణ బ్యూరో‌ప్రతినిధి: సీఎం రేవంత్ రెడ్డికి విషం ఎక్కువ.. విషయం తక్కువ అని ఆయన ప్రసంగం మరో సారి రుజువు చేసింది అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ పేర్కొన్నారు. పదేళ్ల కేసీఆర్ హయంలో హైదరాబాద్ నిర్మాణ రంగం ఎందుకు పురోగతిలో ఉంది.. రేవంత్ హయంలో ఎందుకు దిగజారిందో ఆలోచించాలి అని శ్రవణ్ సూచించారు. తెలంగాణ భవన్లో దాసోజు శ్రవణ్ మీడియాతో మాట్లాడారు. నిన్న పంద్రాగస్టు సందర్భంగా గోల్కొండలో, క్రెడాయక్ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పసలేని ప్రసంగాలు చేశారు. నిర్మాణ రంగం కుదేలయింది. వాళ్లకు స్వాంతన చేకూర్చే మాట ఒక్కటి రేవంత్ ప్రసంగంలో లేదు. రేవంత్ రెడ్డికి విజన్ లేదు.. విజ్ఞం లేదు. ఎంత సేపు కేసీఆర్ను తిట్టడం, చంద్రబాబును పొగడటం తప్ప ఆయనకు ఏదీ చేత కాదు. హైదరాబాద్ అనేది రెవెన్యూ ఇంజిన్. నిర్మాణ రంగం బాగుంటేనే అన్నీ బాగుంటాయి. కేసీఆర్, కేటీఆర్ల చొరవతో హైదరాబాద్ పెట్టుబడులకు గమ్యస్థానంగా మారింది. హైదరాబాద్ ఇమేజ్ రేవంత్ పాలనలో డ్యామేజీ అయ్యింది. జీహెచ్ఎంసీలో భవన నిర్మాణ అనుమతులు తగ్గిపోయాయి. హెచ్ఎండీఏలో కార్యకలాపాలు పడకేశాయి. రేరాను అడ్డం పెట్టుకుని రేవంత్ బిల్డర్లను బెదిరిస్తున్నారు అని దాసోజు శ్రవణ్ ధ్వజమెత్తారు. హైదరాబాద్ సైబరాబాద్గా మారడానికి 30 ఏండ్లు పట్టింది. రేవంత్ ఫ్యూచర్ సిటీ తెస్తానంటున్నాడు. అప్పటి దాకా హైదరాబాద్ను ఎండబెడతారా..? చంద్రబాబును పొగడుతున్నాడు. కేసీఆర్, కేటీఆర్ కృషిని రేవంత్ ఎందుకు ప్రస్తావించరు?రేవంత్ గుండె మీద చేయి వేసుకుని ఆత్మ విమర్శ చేసుకోవాలి. కేసీఆర్ ఉన్నప్పుడు బర్కత్ ఉంటుండే. రేవంత్ రెడ్డి అడుగుపెట్టాడో లేదో ప్రజల దగ్గర పైసలు వుట్టడం లేదు. రాష్ట్ర ఆర్థిక రంగ దుస్థితికి ఏకైక కారకుడు రేవంత్ రెడ్డి మాత్రమే అని దాసోజు శ్రవణ్ పేర్కొన్నారు.

జీహెచ్ఎంసీ పరిధిలో ఎన్ని భవనాలకు అనుమతి ఇచ్చారని తాను ఈ ఏడాది మే 7వ తేదీన ఆర్టీఐకి దరఖాస్తు చేసుకుంటే అర్థం పర్థం లేని సమాధానాలు ఇచ్చారు. హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ పరిధిలో వేలాది దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి. ఆర్ఆర్ ట్యాక్స్ కట్టనిదే ఏ పర్మిషన్ ఇవ్వడం లేదు. అనుమతులు పూర్తిగా అవినీతిమయం అయ్యాయి. రేవంత్ రెడ్డికి కుడి చేయిగా రేరా, ఎడమ చేయిగా హైడ్రా మారి ప్రజలపై పెత్తనం చెలాయిస్తున్నాయని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ విమర్శించారు.

## కృష్ణ స్వామి ముదిరాజ్ జయంతిని ప్రభుత్వం నిర్వహించాలి


మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: సికింద్రాబాద్ న్యూ బోయిగూడలోని ముదిరాజ్ భవన్లో కృష్ణస్వామి ముదిరాజ్ 132వ జయంతి మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆఖిల భారత ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేష్, బోర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అనేక ముఖ్య ముదిరాజ్ నాయకులు హాజరై నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాసాని వీరేష్ మాట్లాడుతూ కృష్ణస్వామి ముదిరాజ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లే విధంగా తెలంగాణ ప్రభుత్వం వారి జయంతి, వర్ధంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలి. బి.సి. (డి) కేటగిరీలో ఉన్న ముదిరాజ్ సమాజాన్ని ఏ కేటగిరీలోకి మార్చి న్యాయం చేయాలి అని ప్రభుత్వాన్ని ముదిరాజ్ జాతి తరవున కోరారు.

## సీఎం రేవంత్‌కు మందకృష్ణ స్ట్రాంగ్ వార్నింగ్

ఏపీ సీఎం చంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధి రేవంత్‌కు లేదన్న మందకృష్ణ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పింఛన్దారులను కాంగ్రెస్ సర్కార్ మోసం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలోకి వస్తూనే దివ్యాంగుల పించన్ను రూ.6వేలు, ఆసరా పించన్ను రూ.4వేలకు పెంచుతామని హామీ ఇచ్చిన సంగతిని ఈ ప్రభుత్వం మరిచిందన్నారు. అధకారంలోకి వచ్చిన 20 నెలలు గడిచినా హామీ గురించిన ప్రస్తావనే రాకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. ప్రతినెలా పింఛన్దారులకు రూ.వెయ్యి కోట్ల చొప్పున అందాల్సి ఉందని, కానీ అందులో రూ.20వేల కోట్ల వరకు పట్టదారి పట్టిందని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ హామీని కూడా ఈ ప్రభుత్వం నెరవేర్చకపోవడం అత్యంత దారుణమని అన్నారు.

**పింఛన్ను పెంచండి.. :** తీవ్ర వైకల్యం ఉన్నవారికి ప్రతినెలా ఇచ్చే పెంఛన్ను రూ.15 వేలకు పెంచండి. ఈ విషయంలో అధికార పక్షం చేస్తున్న అన్యాయంపై విపక్షం కూడా నోరుమెదపడంలేదు. తెలంగాణలో చేయూత ద్వారా పింఛన్ అందుకుంటున్నవారిని సర్కార్ మోసం చేసింది. ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా పింఛన్ను పెంచలేదు. ఏపీ సీఎం చంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధి రేవంత్ రెడ్డికి లేదు. చంద్రబాబు.. చెప్పినట్లే పింఛన్లు పెంచారు. కానీ రేవంత్ మాత్రం పింఛన్ల అంశాన్నే మర్చిపోయారు. నవంబర్ మొదటివారంలో మొత్తం 10 నెలల బకాయిలు కలువుకుని పెంచిన పింఛన్లు ఇవ్వాలి. లేనిపక్షంలో మరో ఉద్యమం మొదలవుతుంది. అందుకు దివ్యాంగుల సమాజ చేయూతదారులందర్నీ ఉద్యమానికి సిద్ధం చేయడానికి ఎమ్మార్పీఎస్ వూనుకుంటుంది.

## బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షురాలుగా చెన్నమనేని స్రవంతి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అర్బన్ ఉపాధ్యక్షురాలుగా చెన్నమనేని స్రవంతి నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి గుర్తింవు ఉంటుందని అన్నారు. బిజెపి లో క్రమశిక్షణ గల నాయకురాలిగా కొనసాగుతున్న చెన్నమనేని స్రవంతి రంగారెడ్డి జిల్లా అర్బన్ కార్యదర్శిగా పనిచేశారని ఆమె పని తీరుకు గుర్తింవుగా ఉపాధ్యక్షురాలుగా నియమించడం జరుగుతుందన్నారు. జిల్లా నూతన ఉపాధ్యక్షురాలు నియమితులైన చెన్నమనేని స్రవంతి మాట్లాడుతూ తనకు జిల్లా బిజెపి ఉపాధ్యక్షురాలు పదవి ఇచ్చినందుకు పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కొనసాగుతున్న ఎన్ డి ఏ ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి భారతీయ జనతా పార్టీ పటిష్టతకు కృషి చేస్తామన్నారు. జాతీయ, రాష్ట్ర, నాయకుల సూచనలతో జిల్లా బిజెపి అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తామన్నారు. తనకు జిల్లా ఉపాధ్యక్ష పదవి బాధ్యత పెంచిందని పెద్దల సలహాలతో భారతీయ జనతా పార్టీ అనుబంధ సంస్థల సహకారంతో పార్టీని ముందుకు తీసుకు వెళ్తామని స్పష్టం చేశారు.






## నాగార్జున సాగర్‌కు భారీగా వరద

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: నాగార్జునసాగర్ జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. పైప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో సాగరానికి గణనీయమైన ఇన్ఫ్లో వస్తోంది. అధికారులు విడుదల చేసిన వివరాల ప్రకారం జలాశయంలోని 18 క్రస్ట్ గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం సాగరానికి వస్తున్న ఇన్ఫ్లో 1,99,544 క్యూసెక్కులు, విడుదల చేస్తున్న ఔట్ఫ్లో 1,78,849 క్యూసెక్కులుగా నమోదైంది. నాగార్జునసాగర్ జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 587.40 అడుగుల వద్ద ఉంది. అధికారులు పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ వరద నీరు సురక్షితంగా సాగరంలో నుంచి దిగువకు విడుదల చేస్తామని తెలిపారు. వరద ప్రవాహం కారణంగా కృష్ణానది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు.

## జూరాల ప్రాజెక్ట్ 6 గేట్లు ఎత్తివేత



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: జూరాల ప్రాజెక్ట్కు వరద ప్రవాహం కొనసాగుతోంది. ప్రాజెక్ట్లోకి పెద్ద ఎత్తున వరద నీరు చేరుతున్న కారణంగా అధికారులు గేట్లను ఎత్తి దిగువకు నీటి విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం జూరాల జలాశయానికి ఇన్ఫ్లో 95,000 క్యూసెక్కులు, ఔట్ఫ్లో 78,638 క్యూసెక్కులుగా నమోదైంది. అధిక వరదను నియంత్రించేందుకు అధికారులు 6 గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో నది పరివాహక ప్రాంతాల్లో నీటి మట్టం పెరిగే అవకాశం ఉందని, జూరాల ప్రాజెక్ట్ కింద ఉన్న గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. వరద పరిస్థితులపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగుతోందని, అవసరమైతే గేట్ల సంఖ్యను పెంచి మరింత నీటిని విడుదల చేస్తామని ప్రాజెక్ట్ ఇంజనీర్లు తెలిపారు. ఇటీవలి వర్షాల ప్రభావంతో కృష్ణా నదీ పరివాహక ప్రాంతాల్లో వరద పరిస్థితి కొనసాగుతుండగా, జూరాల జలాశయానికి వరుసగా ప్రవాహాలు వస్తున్నాయి. జలాశయం వద్దకు చేరుతున్న ఇన్ఫ్లో, విడుదల చేస్తున్న ఔట్ఫ్లో వివరాలను అధికారులు సమయానుకూలంగా ప్రజలకు తెలియజేస్తున్నారు. మొత్తంగా, కృష్ణా నదిపై నిర్మితమైన జూరాల ప్రాజెక్ట్ వరద నీటితో నిండిపోగా, గేట్ల ద్వారా భారీగా నీటి విడుదల కొనసాగుతోంది.

## హైదరాబాద్‌లో ముంబై టౌన్‌ప్లానింగ్ అధికారి అరెస్ట్

ఈడీ సోదాల్లో భారీ ఆస్తులు స్వాధీనం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: టౌన్ప్లానింగ్లో అవకతవకలకు పాల్పడిన ఆరోపణలతో ముంబై వాసవి విరార్ టౌన్ప్లానింగ్ డిప్యూటీ డైరెక్టర్గా పనిచేసిన వైఎస్ రెడ్డిను ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు అరెస్ట్ చేశారు. ఈడీ వెల్లడించిన వివరాల ప్రకారం ప్రభుత్వ స్థలాల్లో అనుమతులు లేకుండా బిల్డింగ్లకు నిబంధనలకు విరుద్ధంగా పర్మిషన్లు జారీ చేశారని ఆరోపణలు ఉన్నాయి. అవినీతి, అక్రమ ఆస్తుల సేకరణ ఆరోపణలపై హైదరాబాద్లోని వైఎస్ రెడ్డి నివాసంలో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. సోదాల్లో రూ.23 కోట్ల విలువైన ఆభరణాలు, రూ.10 కోట్ల నగదు స్వాధీనం చేసుకున్నారు. కేసుకు సంబంధించిన పత్రాలు, ఆస్తుల రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు కూడా ఈడీ జాబితాలో చేరాయి. వైఎస్ రెడ్డిపై ప్రాథమిక సాక్ష్యాలను సేకరించిన అనంతరం ఈడీ ఆయనను అరెస్ట్ చేసి, కోర్టులో హాజరుపర్చింది. ఈ ఘటనతో ముంబై, హైదరాబాద్లలో కలకలం రేగింది. టౌన్ప్లానింగ్ విభాగంలో మరికొందరు అధికారుల పేర్లు వెలుగులోకి వచ్చే అవకాశముందని ఈడీ వర్గాలు సంకేతాలు ఇస్తున్నాయి.

## మేడిగడ్డ పిల్లర్ కుంగుబాటుకు కారణం

# బీజేపీ, కాంగ్రెస్‌లే

● పేలుళ్ళ వెనుక రేవంత్, కిషన్ రెడ్డి, బండి ఉన్నారన్న అనుమానం ఉంది ● బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ సంచలన వ్యాఖ్యలు



తెలంగాణ బ్యూరో‌ప్రతినిధిః కాంగ్రెస్, బీజేపీ కలిసి కాళేశ్వరం ప్రాజెక్ట్ను కుట్ర ప్రకారం కూల్చివేశాయని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ అన్నారు. తెలంగాణ భవన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పేలుళ్ళ వెనుక రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఉన్నారన్న అనుమానం ఉందన్నారు. మేడిగడ్డ పిల్లర్ కుంగుబాటుకు కారణం బీజేపీ, కాంగ్రెస్ లే కారణమని ఆరోపించారు. రేవంత్, కిషన్ రెడ్డి, బండి సంజయ్తో పాటు వారి అనుచరుల ఫోన్ కాల్స్ డేటాను బయటకు తీయాలన్నారు. మేడిగడ్డ ప్రాజెక్ట్ చుట్టు ప్రక్కల ఫోన్ కాల్స్ డీటైల్స్ బయటకు తీయాలని.. మేడిగడ్డలో పిల్లర్ కుంగటంపై సిట్ విచారణ జరపాలని చెప్పింది. అక్టోబర్ 21, 2023న రవికాంత్ అనే ఇంజినీర్ అసిస్టెంట్ ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ ఎందుకు జరపడం లేదు? అని ప్రశ్నించారు. మేడిగడ్డ పిల్లర్ కు క్రాక్ ఎందుకు వచ్చిందో కాళేశ్వరం కమిషన్ నివేదికలో ఎందుకు చెప్పలేదు? అని నిలదీశారు. అటెన్షన్ డైవర్షన్ కోసమే ప్రభుత్వం పీసీ ఘోష్ కమిషన్ వేసిందన్నారు. కిషన్ రెడ్డి ఆదేశాలతోనే ఒక్క రోజులోనే ఎన్డీఎస్ఏ మేడిగడ్డకు వచ్చిందని తెలిపారు.కేసీఆర్ను బద్నాం చేయటానికి స్క్రిప్ట్ ప్రకారం కూల్చివేశారని.. మేడిగడ్డలో కుంగిన పిల్లర్ కు కావాలనే మరమ్మత్తులు చేయటం లేదని ఆర్ఎస్ ప్రవీణ్ ఆరోపించారు. ఆంధ్ర పెట్టుబడిదారుల ప్రతినిధిగా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. సీఎం రమేష్ కు వేల కోట్ల కాంట్రాక్టులు కట్టబెడుతున్నారు. మేడిగడ్డ దగ్గర జరిగిన పేల్లుళ్ళ వెనుకున్న అసాంఘీక శక్తులు కాంగ్రెస్, బీజేపీలే. బీఆర్ఎస్ హయాంలో అప్పులపై ముఖ్యమంత్రి రేవంత్ అవాస్తవాలు చెప్పారని పార్లమెంట్ సాక్షిగా తేలింది. ప్రజాభవన్ లో బంగారు బాత్రూమ్ లు ఉన్నాయన్న భట్టి.. అదే భవన్లో ఎలా ఉంటున్నారు. అని ఆర్ఎస్ ప్రవీణ్ వ్యాఖ్యానించారు.

## ఉప్పల్‌లో 5 ఏళ్ల బాలుడిపై హత్యాచారం

● బాబుకి బిస్కెట్ల ఆశ చూపించి అత్యాచారం, హత్య

● నిందితుడిని అరెస్టు చేసిన ఉప్పల్ పోలీసులు

తెలంగాణ బ్యూరో‌ప్రతినిధి: ఉప్పల్లో ఐదేళ్ల బాలుడు మనోజ్ పాండే హత్యకు గురయ్యాడు. కుటుంబానికి తెలిసిన కమర్ అనే వ్యక్తి బాలుడిని అత్యాచారం చేసి, హత్య చేశాడు. ఈ నెల 12న బాలుడు కనిపించకుండా పోగా.. 15న రాత్ర మృతదేహం లభించింది. నిందితుడు కమర్ను ఉప్పల్ పోలీసులు అరెస్టు చేశారు. బాలుడి మృతదేహాన్ని పోస్ట్ మార్టం కోసం సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై బాలుడి తల్లిదండ్రులు ఎన్టీవీతో ప్రత్యేకంగా మాట్లాడారు. బిస్కెట్ల ఆశ చూపించి తమ 5 ఏళ్ల అబ్బాయిని కమర్ అనే వ్యక్తి చంపేశాడని తెలిపారు. కమర్ పిల్లలతో రోజు ఆడుకునే వాడని, ఇంతటి దారుణానికి ఒడిగడతాడని తాము అసలు ఊహించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కమర్ను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ నెల 12 నా కొడుకు మోనోజ్ పాండే మిస్ అయ్యాడు. కొడుకు కనిపించకపోవడంతో ఉప్పల్ పోలీసులకి సమాచారం ఇచ్చాము. సీసీ ఫుటేజ్ ఆధారంగా నా కొడుకుని గుర్తించాము. నిన్న రాత్ర సమయంలో శవం అయి కనిపించాడు. ఘటన స్థలానికి వెళ్లి చూడగా నా కొడుకు మనోజ్ పండే విగత జీవిగా పడి ఉన్నాడు. కమర్ నా కొడుకుని చంపేశాడు. మాది ఛత్తీస్గఢ్, రెండు నెలల క్రితం రామంతపూర్ కేసీఆర్ నగర్ వచ్చాము. నాతో పాటు నిందితుడు కామర్ టింబర్ డిపో పనిచేస్తాడు. సీసీ ఫుటేజ్ చూసేంతవరకు కూడా మాకు కమర్పైన అనుమానం రాలేదు. కొడుకు అదృశ్యమైన రోజు నుంచి అతడు మాతో పాటే ఉన్నాడు. రెండు నెలల క్రితమే టింబర్ డిపోలో పనికి చేరాం. మాకు ఇద్దరు కూతుళ్లు, ఒక కొడుకు. మా బాబుకి ఐదేళ్లు. మా ఒక్కగానొక్క కొడుకు లేకుండా పోయాడు. కమర్ మాతో కలిసి మెలిసి ఉండేవాడు. ఎక్కడ అనుమానం రాలేదు. పిల్లలతో రోజు ఆడుకునే వాడు. ఇంతటి దారుణానికి ఒడిగడతాడని అసలు ఊహించలేదు. కమర్ను కఠినంగా శిక్షించాలి అని బాలుడి తండ్రి ఈశ్వర్ పాండే కన్నీరుమున్నీరు అయ్యాడు.

## ఫ్లడ్ నియంత్రణ చర్యల్లో భాగంగా

# ప్రత్యేక కంట్రోల్ రూములు ఏర్పాటు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : అధిక వర్షాల పరిస్థితుల్లో ప్రజలకు వేగవంతమైన సహాయం అందించేందుకు పంచాయతీ రాజ్ శాఖ అన్ని ఏర్పాట్లు చేపట్టింది. రాష్ట్ర స్థాయిలోని ఈఎన్సీ (ఇంజినీరింగ్ ఇన్ చీఫ్) కార్యాలయంలో ప్రత్యేకంగా ఫ్లడ్ కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేశారు. ఎలాంటి రహదారి సమస్యలు, ఇంజినీరింగ్ సమస్యలు తలెత్తినా ప్రజలు ఫిర్యాదులు చేసేందుకు వీలుగా టోల్ ఫ్రీ నంబర్ 040-3517 4352 ను అందుబాటులోకి తీసుకొచ్చారు. దీంతో పాటు ప్రతి సర్కిల్ స్థాయిలో సూపరిండెంటింగ్ ఇంజినీర్లు (లు), ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు (లు) ఉన్న కార్యాలయాల్లో కూడా కంట్రోల్ రూములు ఏర్పాటు చేశారు. ఫీల్డ్ స్థాయిలో ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా స్థానిక అధికారులు స్పందించేలా, వెంటనే అవసరమైన సాయాన్ని అందించేలా చర్యలు తీసుకుంటున్నారు.

# రైతులను నిండాముంచుతున్న యూరియా కొరత

## ఎరువులు దొరకక నానా అవస్తలు పడుతున్న రైతులు

హైదరాబాద్ః తెలంగాణలో ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలో కీలకమైనది యూరియా లభ్యత. అవసరమైన మేరకు యూరియా ఎరువులు దొరకక రైతులు నానా అవస్తలు పడుతున్నారు. విచిత్రం ఏమిటంటే రైతుల అవసరాల మేరకు యూరియాను కేంద్రప్రభుత్వం సరఫరాచేయటంలేదని తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా మండిపడుతోంది. ఇదేసమయంలో రాష్ట్రంలో అవసరాలకు మించే కేంద్రప్రభుత్వం యూరియా ను సరఫరా చేసిందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు నారపరాజు రామచంద్రరావు ప్రత్యారోపణలు గుప్పిస్తున్నారు. ఇద్దరిలో ఎవరు చెప్పేది నిజమో తెలీటంలేదుకాని యూరియా మార్కెట్లో అవసరమైనంత దొరకని కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నది మాత్రం వాస్తవం.

ఇదిలాగుంటే యూరియా అవసరమైన మేరకు దొరక్కపోగా అవసరంలేని ఎరువులను రైతులు కొనాల్సొస్తోంది. ఎందుకు కొనుగోలు చేయాల్సొస్తోందంటే యూరియా కావాలంటే పలానా ఎరువులను కొనాల్సిందే అని ప్రైవేటు డీలర్లు కండీషన్లు పెడుతున్నారు. దాంతో ఏమిచేయాలో దిక్కుతోచని రైతులు వేరేదారిలేక యూరియా కోసమని అవసరం లేని ఎరువులను కొనుగోలు చేయాల్సొస్తోంది. ఏప్రిల్-జూలై మధ్యలో సుమారు రాష్ట్రవ్యాప్తంగా 6 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం. అయితే కేంద్రం పంపించింది కేవలం 4 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే అని వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు మండిపడుతున్నారు. దీనికి రామచంద్రరావు బదులిస్తు తెలంగాణకు మొత్తంమీద 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమైతే కేంద్రం 12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను పంపించింది అని పదేపదే చెబుతున్నారు. అవసరమైనంత యూరియాను కేంద్రం పంపిస్తున్నా మంత్రి తుమ్మల అవస్తవాలు చెబుతున్నారంటు రామచంద్రరావు ఎదురు ఆరోపణలు గుప్పిస్తున్నారు.

ఇక్కడ గమనించాల్సింది ఏమిటంటే తుమ్మల చెబుతున్నదేమో ఈ సంవత్సరం ఏప్రిల్-జూలై మధ్య అవసరాలు, సరఫరా విషయాన్ని. బీజేపీ అధ్యక్షుడు చెబుతున్నదేమో పోయిన సంవత్సరం లెక్కలు. యూరియాను రైతులు ఎక్కువగా పత్తి, వరి, వేరుశెనగ పంటల్లో వాడుతుంటారు. రాష్ట్రవ్యాప్తంగా ఇవుడు పంటల సీజన్ నడుస్తోంది. ఇప్పటికే పత్తి, ఇతర ఆరుతడి పంటలకు కలుపుతీసే సమయంలో ఎరువులు వేయాల్సుంటుంది. అందుకనే యూరియాను ఎక్కువగా కొంటారు. ఇక వరి రైతులు అయితే నాట్లువేసే సమయంలోనే యూరియాను ఉపయోగిస్తారు. అంటే రైతులకు రెండురకాలుగాను యూరియా వినియోగం చాలా ఎక్కువగా ఉంటుందని అర్థమవుతోంది.

కొరత కారణంగానే సింగిల్ విండో, ఆగ్రోస్ లో రైతుకు కేవలం రెండు బస్తాల యూరియాను మాత్రమే ప్రభుత్వం రేషన్ పద్దతిలో అందిస్తోంది. మహబూబ్ నగర్, గద్వాల, నారాయణపేట, వనపర్తి, నాగర్ కర్నూలుతో పాటు నల్గొండ, ఖమ్మం జిల్లాల్లోని చాలాచోట్ల ఇదే పద్దతిని ప్రభుత్వం అమలుచేస్తోంది. యూరియాను ప్రైవేటు డీలర్ల ద్వారా కూడా ప్రభుత్వం సరఫరా చేయిస్తోంది. ప్రభుత్వం ఇస్తున్న 2 బస్తాల యూరియా రైతులకు ఏమూలాలకు సరిపోవటంలేదు. అందుకనే యూరియా సరఫరాపై తెలంగాణ ప్రభుత్వం పదేపదే కేంద్రప్రభుత్వానికి లేఖలు రాస్తోంది. అయినా ఎలాంటి ఉపయోగం కనబడటంలేదు. కొరతను అవకాశంగా తీసుకుంటున్న ప్రైవేటు డీలర్లు రైతులను దోచుకునేస్తున్నారు. ఎలాగంటే తమ దగ్గర ఉన్న ఇతర ఎరువులను కొంటేనే తాము యూరియా బస్తా అమ్ముతామని రైతులకు కండీషన్ పెడుతున్నారు.

ప్రైవేటు డీలర్ల దోపిడీపై రైతులు ప్రభుత్వానికి ఫిర్యాదులు చేస్తున్నా పెద్దగా ఉపయోగం కనబడటంలేదు. ఒక్కో యూరియా 40 కిలోల బస్తా ధర 267 రూపాయలుంది. సింగిల్ విండోలు, ఆగ్రోస్ లో రైతుల కు ఇదే ధరకు అమ్ముతున్నా ప్రైవేటు డీలర్లు మాత్రం సుమారు 70 రూపాయల అధిక ధరలకు అంటకడుతున్నారు. అంతేకాకుండా తమదగ్గర ఉన్న ఇతర ఎరువులను కొంటేనే యూరియా బస్తాను అమ్ముతామని కండీషన్ పెడుతున్నారు. దాంతో యూరియా కావాలంటే అధిక ధరకు కొనుగోలుచేయటమే కాకుండా అవసరంలేని మరో ఎరువును కూడా రైతులు కొనాల్సొస్తోంది. ఈ విధంగా రెండు రకాలుగా రైతులు మునిగిపోతున్నారు.



దోచుకుంటున్నారు : కసిరెడ్డి

తమ అవసరాలను గుర్తించిన ప్రైవేటు డీలర్లు రైతులను దోచుకుంటున్నట్లు ఖమ్మం రైతు కసిరెడ్డి మల్లారెడ్డి మండిపడ్డారు. తెలంగాణ ఫెడరల్ తో మాట్లాడుతు అవసరం లేకపోయినా ఇతర ఎరువులను ప్రైవేటు డీలర్లు కొనిపిస్తున్నట్లు కసిరెడ్డి ఆరోపించారు. యూరియా కొరతకు కారణం ఎవరో తెలీదుకాని తాము మాత్రం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు మల్లారెడ్డి వాపోయారు.

## కాక రేపుతున్న

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక



### కాంగ్రెస్‌లో తీవ్ర మవుతున్న ఆశావాహులు

### సానుభూతితో గెలుస్తామన్న ధీమాలో బిఆర్ఎస్

### కూటమి అభ్యర్థిని నిలబెట్టే ఆలోచనలో బిజేపి

### కాంగ్రెస్‌లో బీసీ అభ్యర్థిగా నవీన్ యాదవ్‌కు ఛాన్స్


**తెలంగాణలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అన్ని పార్టీల మధ్య కాక రేపుతుంది. నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా అన్ని పార్టీలు పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నాయి. ఇప్పటి నుంచే అస్త్ర శస్త్రాలు సిద్ధం చేసుకుంటున్నాయి. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో గెలిచి సత్తా చాటుకోవాలని ప్రయత్నిస్తున్నాయి. ఉప ఎన్నికల్లో గెలిచి తమ ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం చెక్కు చెదరలేదని కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తుంది. అదే సమయంలో ప్రభుత్వంపై రెండేళ్లలోనే అసంతృప్తి పెరిగిందని, అందుకు ఉప ఎన్నికల్లో గెలిచి నిరూపించాలని బీఆర్ఎస్ పార్టీ తహతహలాడుతుంది. మరోకవైపు బీజేపీ కూడా తాము రేసులో ఉన్నామని, ఈ సారి అధికార పీఠం తమదేనని తేల్చి చెప్పేందుకు ఈ ఎన్నికను రెఫరెండంగా చూడాలని కమలనాథులు చెబుతున్నారు.**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారింది. మూడుసార్లు ఎమ్మెల్యే గా గెలుపొందిన మాగంటి గోపీనాథ్ కొన్ని నెలల క్రితం ఆరోగ్యంతో పెంచారు. దీంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అనివార్యమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కంటోన్మెంట్ లో సైతం ఉప ఎన్నిక జరిగింది. బిఆర్ఎస్ పార్టీ నుండి గెలుపొందిన సాయన్న చనిపోయారు. అనంతరం జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ గణేష్ గెలుపొందారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన మొదటి ఉప ఎన్నికల్లో గెలుపొంది మరో ఎమ్మెల్యే పెంచుకున్నారు. త్వరలో జరగబోయే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో ప్రధాన రాజకీయ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ రివ్యూలు ప్రారంభించింది. టిఆర్ఎస్ సిట్టింగ్ సీటును నిలుపుకోవాలని తపనతో దివంగత మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కుటుంబ సభ్యులను రంగంలోకి దింపాలని ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఒక భారతీయ జనతా పార్టీ గత ఎన్నికల్లో పోటీ చేసిన లంకల దీపక్ రెడ్డి లేదా ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పోటీలోకి దింపేందుకు ప్రయత్ని స్తున్నట్లు సమాచారం. మరోవైపు హైదరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం నుండి ఎంపీగా పోటీ చేసిన మాధవి లత సైతం జూబ్లీహిల్స్ నుండి పోటీ చేసేందుకు ఉత్సాహం చూస్తున్నట్లు తెలిసింది. ఇక ఎంఐఎం ఇంతవరకు పోటీపై ఎలాంటి స్పష్టత ఇవ్వకపోగా మైనార్టీ అభ్యర్థికి టికెట్ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీకి సూచిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

### సర్వే తర్వాతనే...



మరొక వైపు బీఆర్ఎస్ పార్టీ ఖచ్చితంగా ఈ స్థానాన్ని సొంతం చేసుకోవాలని భావిస్తుంది. తమ సిట్టింగ్ స్థానం కావడంతో తిరిగి నిలుపుకుని కేసీఆర్ కు ఉన్న ఇమేజ్ ఏమాత్రం తగ్గలేదని, అదే సమయంలో రేవంత్ సర్కార్ పై వ్యతిరేకత ప్రారంభమయిందని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నేతల్లోనూ, క్యాడర్ లోనూ జోష్ నింపాలంటే ఈ ఎన్నికలో గెలవడం ముఖ్యమని భావిస్తుంది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేడు కూడా ఎర్రవెల్లిలోని ఫామ్ హౌస్ లో కీలక నేతలతో భేటీ అయ్యారు. కేటీఆర్, హరీశ్ రావు, జగదీశ్వర్ రెడ్డి తదితరులతో జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికపై ప్రధానంగా చర్చించినట్లు తెలిసింది. అయితే ఇద్దరు ముగ్గురు అభ్యర్థుల పేర్లను కేసీఆర్ పరిశీలిస్తున్నారని, సర్వేచేయించిన అనంతరం వారిలో ఒకరికి కేటాయిస్తారని అంటున్నారు.




### బీజేపీలో లాబీయింగ్...

ఇక బీజేపీ కూడా జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికపై నమ్మకం పెట్టుకుంది. ఇక్కడ తెలుగుదేశం పార్టీ ఓటుబ్యాంకుతో పాటు సినీ ప్రముఖులు ఎక్కువగా ఉండటం తమకు కలిసి వచ్చే అంశంగా భావిస్తుంది. అయితే టీడీపీతో పొత్తుకు మాత్రం బీజేపీ సిద్ధపడటం లేదు. టీడీపీ, జనసేనల నుంచి లోపాయికారీ పొత్తును కుదుర్చుకుని బరిలోకి దిగి గెలవాలని బీజేపీ కూడా వ్యూహాలు రచిస్తుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక టిక్కెట్ కోసం అనేక మంది నేతలు ప్రయత్నిస్తున్నారు. అయితే ఇది కూడా ఢిల్లీ స్థాయిలో తేలాల్సిన అంశం కావడంతో కొందరు కేంద్రమంత్రులు బండి సంజయ్ ద్వారా, మరికొందరు కిషన్ రెడ్డి ద్వారా, ఇంకొందరు రాజ్యసభ్యుడు కె.లక్ష్మణ్ ద్వారా లాబీయింగ్ మొదలుపెట్టినట్లు తెలిసింది. మొత్తం మీద జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక మూడు పార్టీల్లో హీట్ రేపుతుందని చెప్పాలి.

### అజారుద్దీన్ సంచలన ప్రకటన



తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల హడావుడితో పాటు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై రాజకీయ వేడి రాజుకుంది. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఖాళీ అయిన స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగుతానని అజారుద్దీన్ ప్రకటించారు. 2023 ఎన్నికల్లో ఓటమి, 2024లో జూబ్లీహిల్స్లో కాంగ్రెస్ ఆధిక్యం గురించి ఆయన గుర్తు చేశారు. పార్టీ బలంగా ఉందని, తనకే టికెట్ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది, ఆరు నెలల్లో ఉప ఎన్నిక నిర్వహించనున్నారు. తెలంగాణలో ఎక్కడ చూసినా ఎన్నికల గురించే చర్చ నడుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ గురించి జోరుగా ప్రచారం సాగుతుంది. త్వరలోనే వీటిని నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం రెడీ అవుతోంది. ఇక వీటితో పాటు తెలంగాణలో మరో ఉప ఎన్నిక కూడా నిర్వహించాల్సి ఉంది. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఇటీవల మరణించడంతో ఆ స్థానం ఖాళీ అయిన సంగతి తెలిసిందే. ఆరు నెలల్లోపు దీనికి ఉప ఎన్నిక నిర్వహించాల్సి ఉంటుంది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పట్లో జూబ్లీహిల్స్ ఎన్నిక ఉండదని ప్రకటించిన సంగతి తెలిసిందే. కానీ అధికార పార్టీ సహా.. ఇతర పార్టీ నేతలు కూడా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై గురి పెట్టారు. ఆయా పార్టీలకు చెందిన పలువురు అభ్యర్థులు.. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పోటీ చేసేది తామే అని ఎవరికి వారు ప్రకటించుకుంటున్నారు. ఇలా ఉండగా.. తాజాగా ఈ జాబితాలోకి అజారుద్దీన్ కూడా చేరారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయబోయేది తానే అని ఆయన స్వయంగా ప్రకటించుకున్నారు.

ఈక్రమంలో గురువారం నాడు అజారుద్దీన్ బంజారాహిల్స్లోని తన నివాసంలో మీడియాతో ముచ్చటించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పోటీ చేసేది తానే అని స్పష్టం చేశారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో .. తనకు చివరి క్షణంలో టికెట్ కేటాయించారని గుర్తు చేసుకున్నారు. అయినా సరే.. తాను తీవ్రంగా కృషి చేసి.. చాలా తక్కువ ఓట్ల తేడాతో ఓడిపోయానని తెలిపారు. అలానే 2024లో జరిగిన లోక్సభ ఎన్నికల్లో కూడా సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో.. కాంగ్రెస్ పార్టీ కి ఎక్కువ ఓట్లు వచ్చింది జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచే అని తెలిపారు.

ఈ సందర్భంగా అజారుద్దీన్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ని బలోపేతం చేసేందుకు తాను తీవ్రంగా ప్రయత్నిస్తున్నాను అని తెలిపారు. ప్రస్తుతం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చాలా బలంగా ఉందని.. రానున్న ఉప ఎన్నికలో పార్టీ తప్పకుండా విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భాగంగా కాంగ్రెస్ పార్టీ టికెట్ తనకే వస్తుందని.. తప్పకుండా విజయం సాధిస్తానని అజారుద్దీన్ ధీమా వ్యక్తం చేశారు.

**విద్య వెంకట్**
**తెలంగాణ బ్యూరో 9391618181**

### హైకమాండ్ నిర్ణయమే...




కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ ఇప్పటికే అభ్యర్థి విషయంలో స్పష్టత ఇచ్చింది. లోకల్స్ ను మాత్రమే అభ్యర్థిగా ఎంపిక చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ బహిరంగంగానే ప్రకటించారు. అంటే ఇతర నియోజకవర్గాలకు చెందిన నేతలు ఇక్కడ పోటీ చేయాలన్న ఆశలు పెట్టుకోవద్దని కూడా సున్నితంగా తెలిపినట్లయింది. అయితే గత ఎన్నికల్లో పోటీ చేసిన మాజీ క్రికెటర్ మహ్మద్ అజారుద్దీన్ తీవ్రంగానే ఢిల్లీలో తనకున్న లాబీయింగ్ తో ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే అజారుద్దీన్ ను అభ్యర్థిగా ఎంపిక చేయడం స్థానిక రాష్ట్ర నాయకత్వానికి ఇష్టం లేనట్లు కనిపిస్తుంది. అజారుద్దీన్ ప్రజలకు అందుబాటులో ఉండే నేత కాదని, అందుకే ప్రత్యామ్నాయం వైపు హస్తం పార్టీ చూస్తున్నట్లు సమాచారం. మరి హైకమాండ్ నిర్ణయం ఎలా ఉంటుందన్నది చూడాలి

### బీసీ అభ్యర్థి అయితే నవీన్‌యాదవ్?



తెలంగాణ రాష్ట్రంలో బీసీ వాదం ఊపు అందుకున్న నేపథ్యంలో బీసీ కి చెందిన వి. చిన్న శ్రీశైలం యాదవ్. కుమారుడు వి. నవీన్ యాదవ్ పోటీ చేసేందుకు ఉత్సాహం చూపుతున్నారు గత ఎన్నికల్లో సైతం టికెట్ ఆశించి బంగపడ్డ వి. నవీన్ యాదవ్ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కృషి చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అన్ని నియోజకవర్గాలు బిఆర్ఎస్ కైవసం చేసుకోవడంతో జూబ్లీహిల్స్ స్థానం కాంగ్రెస్ పరాజయం పాలైంది. అయితే వి నవీన్ యాదవ్ ఇప్పటికీ కాంగ్రెస్ లోనే కొనసాగుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో కీలక భూమిక పోషిస్తున్నారు. ఇటీవల ఢిల్లీలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్ష కార్యక్రమానికి ఆయన అవిశ్రాంతంగా శ్రమించారు. వేదిక ఏర్పాటు నుండి మీటింగ్ పూర్తయ్యేంత వరకు కష్టపడి పనిచేసిన నవీన్ యాదవ్ కాంగ్రెస్ పెద్దల నుండి శభాష్ అనిపించుకున్నారు. బీసీ ఉద్యమ నేపథ్యంలో బీసీ అభ్యర్థికి జూబ్లీహిల్స్ టికెట్ కేటాయిస్తే వి నవీన్ యాదవ్ కు ఇచ్చే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. బీసీ వాదంతో మరోసారి కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు చేసేందుకు రేవంత్ సర్కార్ ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే గనక జరిగితే కాంగ్రెస్ పార్టీది బీసీ వాదంలో పై చేయి సాధిస్తుందని చెప్పక తప్పదు.

### కూటమి రంగంలోకి దిగే అవకాశం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టిడిపి బిజెపి జనసేన కూటమి ఎదురులేని శక్తిగా అవతరించిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో సైతం కూటమి రంగ ప్రవేశం చేయవచ్చని చర్చలు జరుగుతున్నాయి. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అస్త్రంగా తీసుకొని తెలంగాణ రాష్ట్రంలో కూటమి అభ్యర్థిని రంగంలోకి దింపి గెలిపిస్తే తెలంగాణ రాష్ట్రంలో కొత్త చరిత్ర లిఖించిన వారవుతారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమికి సారథ్యం వహిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ హైదరాబాద్ కేంద్రంగా పురుడు పోసుకుందని భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో సైతం తెలుగుదేశం పోటీ చేస్తుందని ఎన్నోసార్లు చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఉప ఎన్నికని అదునగా తీసుకొని కూటమి అభ్యర్థిని రంగంలోకి దింపి గెలిపించి ఇటు కాంగ్రెస్కు అటు బిఆర్ఎస్ కు చెక్ పెట్టాలని యోచిస్తున్నట్లు సమాచారం. ఇదే గనుక జరిగితే తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించినట్లు అవుతుందని మేధావులు భావిస్తున్నారు.





# బీసీసీఐ రాజకీయాలే రోహిత్, కోహ్లి రిటైర్మెంట్లకు కారణం

### : కర్సన్ ఘావ్రీ సంచలన వ్యాఖ్యలు



భారత టెస్టు క్రికెట్ చరిత్రలో రాహుల్ ద్రవిడ్, వీవీఎస్ లక్ష్మణ్ తమకంటూ కొన్ని పేజీలు లిఖించుకున్నారు. భారత క్రికెట్కు దాదాపు 16 ఏళ్ల పాటు తమ సేవలను అందించిన ఈ ఇద్దరి లెజెండరీ క్రికెటర్లకు సరైన వీడ్కోలు మాత్రం లభించింది. ఈ కోవకు చెందిన వారే టీమిండియా దిగ్గజాలు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లిలు. వారిద్దరూ కూడి ఎటువంటి వీడ్కోలు లేకుండా తమ టెస్టు కెరీర్లను ముగించారు. ఇంగ్లండ్ పర్యటనకు ముందు రోహిత్, కోహ్లిలు వారం రోజుల వ్యవధిలో టెస్టు క్రికెట్కు రిటైర్మెంట్ ప్రకటించి అందిరికి షాకిచ్చారు. ఈ సీనియర్ ద్వయం లేకుండానే ఇంగ్లండ్కు వెళ్లిన భారత జట్టు ఐదు మ్యాచ్ల సిరీస్ను 2-2తో సమంగా ముగించింది. అయితే తాజాగా రోహిత్, కోహ్లి రిటైర్మెంట్లపై భారత మాజీ ఆల్ రౌండర్ కర్సన్ ఘావ్రీ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీసీఐలో రాజకీయాల వల్లే వారిద్దరూ త్వరగా రిటైరయ్యారని ఆయన ఆరోపించాడు."వరల్డ్ క్రికెట్లో ప్రస్తుతం అత్యంత ఫిట్గా ఉండే క్రికెటర్లలో విరాట్ కోహ్లి ఒకడు. మరో మూడేళ్ల పాటు భారత జట్టు తరపున ఆడే సత్తా కోహ్లికి ఉంది. అటువంటిది ఆకస్మికంగా కోహ్లి రిటైర్మెంట్ ప్రకటించడం వెనక కొన్ని శక్తులు ఉన్నాయని నేను అనుకుంటున్నాను. అంతేకాకుండా సుమారు 14 ఏళ్ల పాటు భారత జట్టుకు తన సేవలను అందించిన విరాట్కు బీసీసీఐ కనీసం ఫేర్వెల్ కూడా ఏర్పాటు చేయలేదు. కోహ్లి, రోహిత్ వంటి ఆటగాళ్లు ఘనమైన వీడ్కోలుకు అర్హులు. ఇది బీసీసీఐలోని అంతర్గత రాజకీయాల కారణంగా జరిగింది. దీనిని మనం అర్థం చేసుకోవడం చాలా కష్టం. ఈ కారాణాలతోనే కోహ్లి త్వరగా రిటైర్మెంట్ ప్రకటించాడు. రోహిత్ శర్మ కూడా కావాలనుకుంటే మరి కొన్నాళ్ల పాటు ఆడేవాడు. కానీ కొంత మంది బీసీసీఐ పెద్దలు అతడిని జట్టు నుంచి బయటకు పంపాలని చూశారు. వారు కోరుకున్న విధంగానే రోహిత్ రిటైర్మెంట్ ప్రకటించాడని" విక్కీ లాల్వానీ షోకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఘావ్రీ పేర్కొన్నాడు.

### మాక్స్వెల్ మ్యాజిక్‌తో ఆసీస్ సిరీస్ విజయం

# సఫారీలపై 2-1 తేడాతో విజయం

కెయిర్న్స్ వేదికగా సౌతాఫ్రికాతో జరిగిన నిర్ణయాత్మక మూడో టీ20లో 2 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా విజయం సాధించింది. దీంతో మూడు టీ20ల సిరీస్ను 2-1 తేడాతో ఆసీస్ సొంతం చేసుకుంది. ఈ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 172 పరుగులు చేసింది.ప్రొటీస్ ఓపెనర్లు ఐడైన్ మార్క్రమ్(1), రికెల్టన్ త్వరగా ఔటైనప్పటికి మిడిలార్డర్లో డెవాల్డ్ బ్రెవిస్ మరోసారి మెరుపులు మెరిపించాడు. కాజాలి స్టేడియంలో బ్రెవిస్ సిక్సర్ల వర్షం కురిపించాడు. కేవలం 26 బంతులు మాత్రమే ఎదుర్కొన్న బ్రెవిస్.. 6 సిక్సు, ఒక ఫోర్ సాయంతో 53 పరుగులు చేశాడు. అతడితో పాటు వండర్ డస్సెన్(38), స్టబ్స్(25) రాణించారు. ఆస్ట్రేలియా బౌలర్లలో నాథన్ ఈల్లీస్ మూడు, జంపా, హాజిల్ వుడ్ తలా రెండు వికెట్లు పడగొట్టారు.

**మ్యాక్స్వెల్ మెరుపులు..**

అనంతరం 173 పరుగుల లక్ష్యాన్ని ఆసీస్ 19.5 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి చేధించింది. లక్ష్య చేధనలో ఓపెనర్లు మిచెల్ మార్ష్, ట్రావిస్ హెడ్ తొలి వికెట్కు 66 పరుగులు అందించారు. అయితే సఫారీ బౌలర్లు అద్భుతమైన కమ్బ్యాక్ ఇవ్వడంతో ఆసీస్ వరుస క్రమంలో వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ సమయంలో గ్లెన్ మాక్స్వెల్ విరోచిత పోరాటం కనబరిచాడు. ప్రత్యర్ధి బౌలర్లపై ఎదురుదాడికి దిగి తమ జట్టుకు సిరీస్ విజయాన్ని అందించాడు. మాక్స్ 36 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సతో 62 పరుగులతో ఆజేయంగా నిలిచాడు. అతడితో పాటు కెప్టెన్ మిచెల్ మార్ష్(54) సూపర్ హాఫ్ సెంచరీతో



రాణించాడు. ప్రోటీస్ బౌలర్లలో కార్బిన్ బాష్ మూడు వికెట్లు పడగొట్టగా.. రబాడ, మఫాక తలా రెండు వికెట్లు పడగొట్టారు. ఇక ఇరు జట్ల మధ్య మూడు వన్డేల సిరీస్ ఆగస్టు 19 నుంచి ప్రారంభం కానుంది.

# పురోగతికి బ్రేక్: భారత బ్యాడ్మింటన్ సంక్షోభంలోకి ఎందుకు?

● గోల్డెన్ ఏజ్ ముగిసిందా? భారత బ్యాడ్మింటన్ భవిష్యత్‌పై ప్రశ్నలు! ● సైనా నుంచి సింధు వరకు - భారత బ్యాడ్మింటన్ ఎందుకు బలహీనపడింది ● పురోగతిలో ధమాల్, భారత బ్యాడ్మింటన్ గాడిలో పడుతుందా ● స్టార్స్ తగ్గారు, ప్రతిభ ఆగిపోయిందా? భారత రాకెట్ ఆటకు ఎదురైన సవాళ్లు



వీటిలో మీకిష్టమైనదాన్ని ఎంచుకోండి లేకపోతే మీ అభిప్రాయం మేరకు మరోదాన్ని రూపొందించ గలను.సరిగ్గా పదేళ్ల క్రితం సైనా నెహ్వాల్ ప్రపంచ నంబర్వన్.. ఎనిమిదేళ్ల కిందట పి.వి.సింధు ప్రపంచ నంబర్ టూ.. ఏడేళ్ల ముందు కిదాంబి శ్రీకాంత్ ప్రపంచ నంబర్వన్.. రెండేళ్ల క్రితం వరకు సాత్విక్ సాయిరాజ్- చిరాగ్ శెట్టి జోడీ ప్రపంచ నంబర్వన్!

**మరిప్పుడు..**

మహిళల సింగిల్స్లో టాప్-10లో ఒక్కరూ లేరు. సింధు 15వ స్థానమే దేశం తరపున ఉత్తమం. పురుషుల సింగిల్స్లో టాప్-10 సంగతి అటుంచింతే.. టాప్-20లో కూడా ఎవరూ కనిపించరు. లక్ష్యసేన్ 21వ ర్యాంకే అత్యుత్తమం. నిరుడు పారిస్ ఒలింపిక్స్లో ఫేవరెట్గా బరిలో దిగిన సాత్విక్- చిరాగ్ జోడీది ఇప్పుడు తొమ్మిదో స్థానం. 2024 వరకు ప్రపంచ బ్యాడ్మింటన్ను శాసించిన భారత్కు ఇప్పుడేమైంది? 2012 నుంచి 2024 వరకు పుష్కర కాలం ఓ వెలుగు వెలిగిన భారత బ్యాడ్మింటన్కు ఈ పరిస్థితి ఎందుకొచ్చింది? మన రాకెట్ మళ్లీ గాడినపడుతుందా?

**చిరాగ్, సాత్విక్**

ఈనాడు - హైదరాబాద్: దేశంలో అత్యంత ఆదరణ కలిగిన క్రీడ క్రికెట్ కాగా.. దాని తర్వాత ఎక్కువ మంది ఆడే ఆట బ్యాడ్మింటన్! వాణిజ్యపరంగానూ క్రికెట్ తర్వాతి స్థానం బ్యాడ్మింటన్దే. 2012 లండన్ ఒలింపిక్స్లో సైనా నెహ్వాల్ కాంస్య పతక ప్రదర్శనతో భారత్లో బ్యాడ్మింటన్ ఆదరణకు గట్టి పునాది పడింది. ప్రపంచ బ్యాడ్మింటన్లో తిరుగులేని చైనా క్రీడాకారిణుల ఆధిపత్యానికి తెరదించడం ద్వారా సైనా ఆటకు మరింత ఆదరణ తీసుకొచ్చింది. 2016 రియో ఒలింపిక్స్లో సింధు రజతం భారత బ్యాడ్మింటన్ను మరో స్థాయికి తీసుకెళ్లింది. సింధుకు స్పాన్సర్షిప్లు వరుసకట్టాయి. ఆటపై కాసుల వర్షం కురిసింది. దేశంలో రాకెట్ పట్టేవాళ్ల సంఖ్య గణనీయంగా పెరిగింది. 2020 టోక్యో ఒలింపిక్స్లోనూ సింధు కాంస్యంతో మెరవడం మరో ఘనత. వరుసగా మూడు ఒలింపిక్స్లో పతకాలు రావడం.. ప్రపంచ ఛాంపియన్షిప్లలో సింధుకు ఎదురులేకపోవడం.. ఆసియా, కామన్వెల్త్ క్రీడల్లో దూకుడు.. అప్పటికే శ్రీకాంత్ సంచలన ప్రదర్శనతో ప్రపంచ నంబర్వన్గా నిలవడం.. డబుల్స్లో సాత్విక్- చిరాగ్ జోడీ జోరు ప్రారంభమవడంతో క్రికెటర్లతో సమానంగా బ్యాడ్మింటన్ క్రీడాకారుల స్టార్డమ్ పెరిగిపోయింది. ఒకదశలో బ్రాండ్ ఎండార్స్మెంట్ల రోజువారీ ఆదాయంలో కోహ్లి తర్వాతి స్థానంలో సింధు నిలిచింది. పాతాళం నుంచి ఆకాశం వరకు చేరుకున్న భారత బ్యాడ్మింటన్లో 2022 థామస్ కప్ విజయం అరుదైన ఘనత. 2023 అక్టోబరులో సాత్విక్- చిరాగ్ జోడీ నంబర్వన్గా నిలవడమే భారత బ్యాడ్మింటన్లో చివరి మైలురాయి. అక్కడ్నుంచి భారత రాకెట్ది నేల చూపులే!

లక్ష్యసేన్‌జి

**నింగి నుంచి నేలకు..**

ప్రపంచ టూర్ సూపర్ టోర్నీల్లో భారత క్రీడాకారులు చివరిగా ఎప్పుడు టైటిల్ సాధించారంటే చెప్పడం కష్టం. 2012, 2016, 2020 ఒలింపిక్స్లో పతకాలతో మెరిసిన భారత క్రీడాకారులు నిరుడు పారిస్లో చేతులెత్తేశారు. అంతకుముందు నుంచే సైనా ఫామ్ కోల్పోగా.. సింధు, శ్రీకాంత్, ప్రణయ్, సాయిప్రణీత్ సహా అందరిదీ తిరోగమనమే. ఈ ఏడాది సింధు 10 టోర్నీలాడగా.. అయిదింట్లో తొలి రౌండ్లోనే ఓడింది. నాల్గింట్లో రెండో రౌండ్ చేరుకోగా.. ఇండియా ఓపెన్లో క్వార్టర్ఫైనల్ ఈ ఏడాది సింధు అత్యుత్తమ ప్రదర్శన. గత రెండేళ్లుగా శ్రీకాంత్, ప్రణయ్లు పూర్తిగా తేలిపోగా.. సాయిప్రణీత్ ఆటకు గుడ్బై చెప్పేశాడు. భవిష్యత్తు ఆశాకిరణంలా దూసుకొచ్చిన లక్ష్యసేన్ పారిస్ ఒలింపిక్స్లో కాంస్య పతక పోరులో ఓడి నాలుగో స్థానంలో నిలిచాడు. ఆ ఓటమి నుంచి ఇంకా తేరుకోలేకపోతున్న లక్ష్యసేన్.. మునుపటిలా మెరుపులు మెరిపించలేకపోతున్నాడు. ప్రియాంషు రజావత్, కిరణ్ జార్జ్ అంతర్జాతీయ ప్రమాణాల్ని అందుకోలేకపోతున్నారు. మహిళల సింగిల్స్లో ఉన్నతి హుడా, మాళవిక బాన్సోద్, ఆకర్షి కశ్యప్, అనుపమ ఉపాధ్యాయా, అష్మిత చాలిహాలది అదే పరిస్థితి. మహిళల డబుల్స్లో గాయత్రి గోపీచంద్- ట్రీసా జాలీ జోడీది గాయాల సమస్య. మొత్తానికి అనతికాలంలోనే భారత బ్యాడ్మింటన్ నింగి నుంచి నేలకు దిగింది!

**అకాడమీలు పెరిగినా..**

సంధి దశను దాటలేకపోతుండటం భారత బ్యాడ్మింటన్లో ప్రధాన సమస్య. సైనా ఒలింపిక్స్లో పతకం సాధించగా సింధు దూసుకొచ్చింది. పారుపల్లి కశ్యప్, సాయి ప్రణీత్, గురుసాయిదత్ కెరీర్ ముగిసేలోపే శ్రీకాంత్, ప్రణయ్ అందుకున్నారు. సరిగ్గా అలాంటి పరిణామ క్రమమే ఇప్పుడు కొరవడింది. సింధు, శ్రీకాంత్, ప్రణయ్ల వారసత్వాన్ని అందుకునే క్రీడాకారుల లోటు కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. పురుషుల సింగిల్స్లో లక్ష్యసేన్ రూపంలో ఇంకా ఆశలు సజీవంగానే ఉన్నాయి. లక్ష్యసేన్కు ఇంకా 23 ఏళ్లే కాబట్టి మరో 5-10 ఏళ్లలో అతను ఏదైనా సాధించొచ్చు. కానీ మహిళల సింగిల్స్లోనే పరిస్థితి ఆశావహంగా లేదు. ఈ పరిస్థితికి కారణాలేంటన్నది కచ్చితంగా చెప్పలేని పరిస్థితి! సైనా, సింధు వెలుగులోకి వచ్చినప్పుడు హైదరాబాద్లో ఉన్న బ్యాడ్మింటన్ అకాడమీలను వేళ్ల మీద లెక్క పెట్టొచ్చు. ఇప్పుడు ఆ సంఖ్య వేలల్లోకి చేరుకుంది. దేశమంతటా అదే సరళి. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అకాడమీలు పెరిగినా.. ఆడేవాళ్ల సంఖ్య ఎక్కువైనా.. నాణ్యమైన క్రీడాకారులు రావట్లేదు. ఇందుకు సరైన కోచింగ్ వ్యవస్థ లేకపోవడం ఒక కారణమని చెప్పొచ్చు. 2010 నుంచి 2024 వరకు భారత బ్యాడ్మింటన్లో ఘనతలు సాధించిన క్రీడాకారులంతా (లక్ష్యసేన్ మినహా) పుల్లెల గోపీచంద్ శిష్యులే! గోపీచంద్ను మహ్మద్ ఆరిఫ్ తయారు చేయగా.. అతను సైనా, సింధు, శ్రీకాంత్, సాత్విక్తో పాటు ఎంతోమంది క్రీడాకారుల్ని అందించాడు.

**కోచ్లు కావాలి..**

దేశంలో క్రికెట్ తర్వాత అత్యధిక మంది ఆడే ఆట బ్యాడ్మింటనే అనొచ్చు. పాఠశాలల్లో, ప్రతి కాలనీలో బ్యాడ్మింటన్ కోర్టులు వెలుస్తున్నాయి. క్రికెట్లో ఒక స్టార్ రిటైరయ్యేలోపు మరికొందరు సిద్ధంగా ఉంటున్నారు. ఎలాంటి నేపథ్యం, అండ లేకపోయినా హైదరాబాద్ నుంచి మహ్మద్ సిరాజ్, తిలక్వర్మ దూసుకురాగా.. బిహార్ నుంచి 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశి వెలుగులోకి వచ్చాడు. ఇలా ఎంతోమంది ప్రతిభావంతులు భారత జట్టులోని సీనియర్లకు ఖో ఇస్తున్నారు. క్రికెట్లో వ్యక్తిగత ప్రతిభతో టీమ్ఇండియాలోకి దూసుకురావొచ్చు. కానీ.. బ్యాడ్మింటన్లో అలా ఆశించలేం. ఇక్కడ ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే అత్యుత్తమ శిక్షణ అవసరం. చిన్న వయసు నుంచి క్రమశిక్షణతో కూడిన ప్రాక్టీస్, ఫిట్నెస్ కచ్చితంగా ఉండాలి. శిక్షణ ఇచ్చేవారికి నైపుణ్యం అవసరం. అందుకే బ్యాడ్మింటన్ ఆడేవారి సంఖ్య పెరుగుతున్నా నాణ్యమైన కోచింగ్ వ్యవస్థ లేకపోవడం పెద్ద సమస్య. ప్రకాశ్ పదుకొణె, గోపీచంద్, విమల్కుమార్ లాంటి నాణ్యమైన కోచ్ల సంఖ్య చాలా తక్కువ. క్రికెట్లో అత్యంత సంపన్న బోర్డు అయిన బీసీసీఐ ప్రతిభావంతులను సానబెట్టే విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటుంది. వివిధ వయసు విభాగాల్లో విదేశీ సిరీస్లు ఆడించడం, ప్రత్యేక శిక్షణ ఇప్పించడం చేస్తోంది. భారత బ్యాడ్మింటన్ సంఘం ఈ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరముంది. ఆటకు లభిస్తున్న ఆదరణకు తగినట్టుగా నాణ్యమైన శిక్షణ వ్యవస్థ రూపుదిద్దుకున్నప్పుడు.. మరింత మంది గోపీచంద్లు తయారైనప్పుడే సైనా, సింధు లాంటి తారల్ని చూడగలం!



# ఎఎఫ్సీ ఛాంపియన్స్ లీగ్-2లో గోవా - రొనాల్డో జట్టు

### సెప్టెంబర్ 16 నుంచి ఆసక్తికర పోరాటం



దిల్లీ: పోర్చుగల్ ఫుట్బాల్ సూపర్ స్టార్ క్రిస్టియానో రొనాల్డో ప్రాతినిధ్యం వహిస్తున్న అల్ నాసర్ క్లబ్ (సౌదీ అరేబియా) జట్టుతో గోవా ఎఫ్సీ పోటీపడబోతోంది. ఏఎఫ్సీ ఛాంపియన్స్ లీగ్-2 టోర్నీలో భాగంగా గ్రూప్-డిలో అల్ నాసర్తో పాటు గోవా కూడా బరిలో ఉంది. సెప్టెంబర్ 16న ఈ టోర్నీ ఆరంభం కానుంది. సౌదీ ప్రొ లీగ్లో మూడో స్థానంలో నిలిచిన రొనాల్డో నేతృత్వంలోని అల్ నాసర్.. ఏఎఫ్సీ ఛాంపియన్స్ లీగ్ ఎలైట్ టోర్నీకి అర్హత సాధించడంలో విఫలమైంది. దీంతో ఛాంపియన్స్ లీగ్-2 టోర్నీలో ఆడాల్సి వచ్చింది. గ్రూప్-డిలో అల్ నాసర్, గోవాతో పాటు అల్ జారా (ఇరాక్), ఇస్తికాల్ (తజకిస్థాన్) కూడా ఉన్నాయి. 2025 సూపర్కప్లో విజేతగా నిలవడం ద్వారా గోవా ఎఫ్సీ ఈ టోర్నీలో క్వాలిఫయింగ్లో ఆడే అవకాశాన్ని సంపాదించింది. క్వాలిఫయింగ్లో అల్ నసీబ్ను ఓడించి ప్రధాన టోర్నీకి అర్హత సాధించింది. ఈ పోటీలు ఇంట-బయట ఫార్మాట్లో జరుగుతాయి. భారత్లో జరిగే మ్యాచ్లో రొనాల్డో ఆడతాడా అనేది ఆసక్తికరం. 2021లో ఏఎఫ్సీ ఛాంపియన్స్ లీగ్లో ఆడిన గోవాకు ఈ టోర్నీలో ఆడబోతుండడం ఇది రెండోసారి. ఈ ఏడాది ఐఎస్ఎల్లో విజేతగా నిలవడం ద్వారా మోహన్ బగాన్ కూడా ఈ టోర్నీలో ఆడుతోంది. గ్రూప్-సిలో ఆ జట్టు బరిలో ఉంది. మొత్తం 32 జట్లు 8 గ్రూప్లుగా విడిపోయి పోటీపడుతున్నాయి. ప్రతి గ్రూప్లో టాప్-2 జట్లు నాకౌట్కు అర్హత సాధిస్తాయి.

# టీ20 స్క్వాడ్‌లో శ్రేయస్‌కు అవకాశముంటుందా?

### ఆసియా కప్‌కు ముందే ఉత్కంఠ

మీ అభిరుచి ప్రకారం ఫైనల్ టైటిల్ ఎంపిక చేసుకోండి, అవసరమైతే మరిన్ని సూచించగలను. తెందూల్కర్ - అండర్సన్ ట్రోఫీలో భాగంగా ఇంగ్లాండ్, భారతజట్టుకు మధ్య అయిదు టెస్ట్ మ్యాచ్ల సిరీస్ జరిగింది. దీన్ని టీమ్ఇండియా 2-2తో సమం చేసుకుంది. ఈ టెస్ట్ సిరీస్ తర్వాత.. భారత జట్టు చూపంతా.. ఆసియా కప్ మీదే ఉంది. ఈ మెగా టోర్నీ టీ20 ఫార్మాట్లో.. యూఏఈ వేదికగా సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు జరగనుంది. ఈ సారి ఎలాగైనా ఆసియా కప్లో మెరుగైన ప్రదర్శన చేసి, రికార్డు స్థాయిలో 9వ సారి టైటిల్ను సొంతం చేసుకోవాలని టీమ్ఇండియా చూస్తోంది. భారత జట్టు చివరిగా 2023లో ఆసియా



కప్పు సొంతం చేసుకుంది. అప్పటి ఫైనల్లో శ్రీలంకను 10 వికెట్ల తేడాతో ఓడించి భారత్ విజేతగా నిలిచింది.ప్రస్తుత ఆసియా కప్కు సంబంధించి భారతజట్టును ఆగస్టు 19 లేదా 20వ తేదీల్లో ప్రకటించే అవకాశం ఉంది. అయితే శ్రేయస్ అయ్యర్కు స్క్వాడ్లో చోటు దక్కుతుందో.. లేదో తెలియని పరిస్థితి. శ్రేయస్ అయ్యర్ చివరిసారిగా డిసెంబర్ 2023లో టీ20ల్లో టీమ్ఇండియాకు ప్రాతినిధ్యం వహించాడు. టెస్ట్ ఫార్మాట్లోనూ అతడికి యశస్వి జైస్వాల్ శుభ్మన్ గిల్ నుంచి గట్టిపోటీ ఎదురవుతోంది. దీంతో ప్రస్తుతం శ్రేయస్ అయ్యర్.. కేవలం వన్డే మ్యాచ్లు మాత్రమే ఆడగలుగుతున్నాడు.సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో టీ20 టీమ్ అద్భుతంగా రాణిస్తోంది. దీంతో జట్టు కూర్పులో పెద్దగా మార్పులు, చేర్పులు చేసే సాహసం సెలెక్టర్లు చేసే అవకాశాలు కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో.. ఈ సారి కూడా శ్రేయస్ అయ్యర్కు మొండి చేయి తప్పకపోవచ్చు. వాస్తవానికి పొట్టిఫార్మాట్లో యశస్వి జైస్వాల్, శుభ్మన్ గిల్ స్థానాల గురించే అనిశ్చితి నెలకొంది. జట్టులో ఎవరుంటారు.. ఎవరు ఉండరో.. స్పష్టంగా తెలియాలంటే.. మరి కొన్ని రోజులు నిరీక్షించాల్సిందే.శ్రేయస్ అయ్యర్ ఇప్పటి వరకు టీమ్ఇండియా తరపున 51 టీ20 మ్యాచ్లు ఆడాడు. 1104 పరుగులు చేశాడు. ఇందులో 8 అర్ధ సెంచరీలున్నాయి. 74లి వ్యక్తిగత అత్యధిక పరుగులు. ఐపీఎల్లో 133 మ్యాచుల్లో 2798 రన్స్ చేశాడు. ఇందులో 27 హాఫ్ సెంచరీలున్నాయి. అత్యధికంగా 97లి పరుగులు చేశాడు. అలాగే 70 వన్డే మ్యాచుల్లో 2845 పరుగులు చేశాడు. ఇందులో 5 శతకాలు, 22 హాఫ్ సెంచరీలున్నాయి. 128లి వ్యక్తిగత అత్యధిక స్కోర్. సుదీర్ఘ ఫార్మాట్లో 14 మ్యాచుల్లో 1287 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, 5 హాఫ్ సెంచరీలున్నాయి.

### చిన్న వయసులో చెస్‌లో పెద్ద చరిత్ర

# బోధనా విజయం ప్రపంచ రికార్డు

ఇవేం నచ్చకపోతే, మీ టోన్‌కి తగ్గట్టుగా మరికొన్ని టైటిల్స్ రూపొందించగలను.సాధారణంగా ఒక 10 ఏళ్ల చిన్నారి ఏం చేస్తుంది? స్కూల్కు వెళ్తుంది, ఆటలు ఆడుతుంది, టీవీ చూస్తుంది. కానీ, ఇక్కడ మనం చెప్పబోయే చిన్నారి బోధనా శివానందన్ మాత్రం తన అద్భుతమైన చెస్ ఆటతో అదరగొడుతోంది. ఇటీవల జరిగిన 2025 బ్రిటిష్ చెస్ చాంపియన్షిప్లో, ఈ 10 ఏళ్ల చిన్నారి గ్రాండ్మాస్టర్ పీటర్ వెల్స్ (వయసు 60) ను ఓడించి చెస్ ప్రపంచానికి షాక్ ఇచ్చింది. దీంతో చరిత్రలో గ్రాండ్మాస్టర్ను ఓడించిన అత్యంత చిన్న వయస్కురాలిగా తన పేరు లిఖించుకుంది.



**చెస్ ఆట ఎలా మొదలైంది? :** భారత సంతతికి చెందిన బోధనాకు చెస్ పట్ల ఆసక్తి ఎలా వచ్చిందంటే, ఆమెకు 5 ఏళ్ల వయసులో ఒక చెస్ సెట్ బహుమతిగా లభించింది. అందులో తనకు క్వీన్స్ బాగా నచ్చాయంటా. అప్పటి నుంచే తన నాన్న సహకారంతో ఆట నేర్చుకున్నట్లు బోధనా తెలిపింది. దీంతోపాటు యూట్యూబ్ వీడియోలు చూసుకుంటూ నేర్చుకుంది. ఆ తర్వాత ఆమె స్థానిక టోర్నమెంట్లలో పాల్గొనడం ప్రారంభించింది. అలా ఆమె టాలెంట్ వెలుగులోకి వచ్చింది. ఆమె తల్లిదండ్రులు భారతదేశంలోని తమిళనాడు తిరుచిరాపల్లికి చెందిన వారు కాగా, ప్రస్తుతం లండన్?లో ఉంటున్నారు.

**ప్రపంచ రికార్డు బ్రేక్ :** ఆగస్ట్ 10, 2025న లివర్పూల్లో జరిగిన బ్రిటిష్ చెస్ చాంపియన్షిప్లో చివరి రౌండ్లో గ్రాండ్మాస్టర్ పీటర్ వెల్స్ను బోధనా ఓడించింది. ఆ రోజున ఆమె వయసు 10 సంవత్సరాలు, 5 నెలలు, 3 రోజులు. అంతకుముందు అమెరికన్ చెస్ ప్లేయర్ కారిస్సా యిప్ 2019లో 10 సంవత్సరాలు, 11 నెలలు, 20 రోజుల్లో ఒక గ్రాండ్మాస్టర్ను ఓడించింది. ఇప్పుడు బోధనా ఆ రికార్డును బ్రేక్ చేసింది.

**నేర్చుకోవడమే టార్గెట్ :** బోధనా చెస్ గేమ్ గురించి తన అభిప్రాయం చాలా స్పష్టంగా చెబుతుంది. నాకు గొప్ప ప్లేయర్లతో ఆడటం ఇష్టం. ఎందుకంటే వాళ్ల దగ్గరి నుంచి నేర్చుకోగలుగుతాను. ఓడినా సరే, వాళ్లు ఎలా ఆడుతున్నారో తెలుసుకుని నేనేం తప్పు చేశానో అర్థం చేసుకుంటానని తెలిపింది. ఇది తెలిసిన అనేక మంది ఇంత చిన్న వయసులో ఈ స్థాయి స్పష్టత, నైపుణ్యం ఉండటం నిజంగా గ్రేట్ అని మెచ్చుకుంటున్నారు.

# సూర్య సినిమా

# 'కిష్కిందపురి' మిస్టీరియస్ అకల్ట్ థ్రిల్లర్

బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మిస్టీరియస్ అకల్ట్ థ్రిల్లర్ 'కిష్కిందపురి'లో పవర్ ఫుల్ ఎమోషనల్ అవతార్ లో కనిపించనున్నారు. సెప్టెంబర్ 12న విడుదలకు సిద్ధమవు తున్న ఈ చిత్రానికి కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వం వహిం చారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించిన ఈ చిత్రం టీజర్ విడుదలైంది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రిలీజ్ చేసిన ''కిష్కిందపురి' టీజర్ మిస్టీరి యస్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో అదిరిపోయింది. మొదటి షాట్ నుంచే ఓ మిస్టరీ స్టార్ట్ అవుతుంది. ఒక వింటేజ్ మాన్షన్‌లోకి వెళ్లిన ఓ అమ్మాయి ఒక్కసారిగా అదృశ్యం అవుతుంది. ఇంతలో రేడియో నుంచి ఒక మెసేజ్ ప్రసారం చేస్తుంది. ఇది కథలో పారానార్మల్ ఎనర్జీతో పాటు డిఫ రెంట్ టైమ్‌లైన్స్‌ని ప్రజెంట్ చేసింది. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ఇంటెన్స్ రోల్‌లో అదరగొట్టారు. అనుపమరమేశ్వరన్ ఆయన లవ్ ఇంటరెస్ట్‌గా కనిపించింది. టీజర్‌లో ఈ ఇద్దరి క్యారెక్టర్లను పరిచయం చేశారు. టెక్నికల్‌గా టీజర్ అద్భుతంగా వుంది. చిన్మయ్ సలస్కర్ కెమెరా వర్క్ ఓ సస్పెన్స్, హారర్‌ని ఎలివేట్ చేసింది. చైతన్ భరద్వాజ్ ఇచ్చిన బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ టీజర్‌ని మరో లెవల్‌కి తీసు కెళ్ళింది. ప్రొడక్షన్ డిజైనర్‌గా మనీషా ఏ దత్, ఆర్ట్ డైరెక్టర్‌గా డి. శివ కామేష్, నిరంజన్ దేవరమనే దితర, క్రియేటివ్ హెడ్ జి. కనిష్క, కో-రైటర్‌గా దరహాస్ పాలకోలు వర్క్ చేస్తున్నారు.



## 'పరదా' గ్రేట్ థియేట్రికల్ ఎక్స్ పీరియన్స్



సినిమా బండి ఫేమ్ డైరెక్టర్ ప్రవీణ్ కాండ్రేగుల 'పరదా' అనే మరో ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్‌తో వస్తున్నారు. 'ది ఫ్యామిలీ మ్యాన్' సిరీస్ మేకర్స్ రాజ్, డికె మద్దతు ఇస్తున్నారు. అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా, దర్శన రాజేంద్రన్‌తో పాటు, సంగీత ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆనంద మీడియా బ్యానర్‌పై శ్రీనివాసులు పివి, శ్రీధర్ మక్కువతో కలిసి విజయ్ డొంకడ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్ ట్రైలర్ పాటలు మంచి బజ్ క్రియేట్ చేశాయి. 'పరదా' ఆగస్ట్ 22న థియేటర్స్‌లో రిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రవీణ్ కాండ్రేగుల విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఈ ప్రాజెక్టు ఆలోచన ఎప్పుడు మొదలైంది ?**

ఈ కథ ఆలోచన నాకు ఎప్పటినుంచో ఉంది. నేను దుల్కర్‌గారితో ఒక సినిమా చేయాలి. కానీ కొన్ని కారణాల వలన సినిమా కుదరలేదు. విజయ్‌గారు సినిమా బండి సినిమాకి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. ఆయన ఒక కొత్త బ్యానర్ స్టార్ట్ చేయాలని అనుకున్నారు. అప్పుడు ఆయనకి పరదా కథ చెప్పాను. ఆయన చాలా ఎక్సైట్ అయ్యారు. అనుపమ గారికి ఈ కథ చెప్పాము. కథ వినగానే అనుపమ గారు చాలా ఎమోషనల్ అయ్యారు. ఇలాంటి సినిమా నేను చేయాలని అనుకుంటున్నాను అని చెప్పారు. తర్వాత దర్శన గారు సంగీత గారు ప్రాజెక్టులకు వచ్చారు. ఈ సినిమా కోసం చాలా వర్క్ చేసాము. దాదాపు మూడేళ్లు పట్టింది మనాలి, ధర్మశాల ఇలా ఎన్నో అద్భుతమైన లొకేషన్ లో వందమంది క్రూ తో కలిసి ఈ సినిమాని షూట్ చేశాము. గౌతమ్ మేనన్ గారు రాజేంద్రప్రసాద్ గారు, రాగ్ మయూర్ ఇలా చాలా పెద్ద కాన్వాస్ ఉంది. వరకు ఇది బాహుబలి లాంటి ప్రాజెక్టు. ఈ సినిమా చూస్తున్నప్పుడు మీకు ప్రతిసారి సర్ప్రైజ్ ఎలిమెంట్స్ వస్తూనే ఉంటాయి.

**రివ్యూస్ నచ్చితేనే సినిమాకి వెళ్ళమని చెప్పారు. అంత నమ్మకం ఏమిటి?**

సినిమాకి ఆడియన్స్ న్యాయ నిర్ణేతలు. రివ్యూస్ ఎలా వచ్చిన సరే వాటిని మేము యాక్సెప్ట్ చేస్తాము. సినిమాలో ఏముందో జెన్యూన్ గా అదే చెప్తారని నమ్ముతున్నాను. రివ్యూస్ చూసే థియేటర్స్ కి రండి. మాకు సినిమా మీద పూర్తి నమ్మకం ఉంది. సినిమా చూసినవారు నచ్చితే తప్పకుండా మీ రెస్పాన్స్ ని షేర్ చేయండి. ఎక్కడ గ్రీన్ మ్యాట్ వాడకుండా రియల్ లొకేషన్ లోకి వెళ్లి షూట్ చేసినసినిమా ఇది. ప్రేక్షకులకి గ్రేట్ థియేటర్ ఎక్స్పిరియన్స్ ఇవ్వాలని ప్యాషన్ తో చేసిన సినిమా. ఈ సినిమా చూసి నేను విజువల్ గా పెద్ద సినిమాలు కూడా హ్యాండిల్ చేయగలనని నమ్మకాన్ని ప్రేక్షకులు కల్పిస్తే చాలా హ్యాపీగా ఫీలౌతాను.

**రాగ్ మయూర్ మీ లక్కీ చార్మ్ నా?**

నా మూడు సినిమాల్లో తను ఉన్నాడు. శుభం లో చాలా సర్ప్రైజ్ గా తన క్యారెక్టర్ కుదిరింది. పరదా లో కూడా తన క్యారెక్టర్ చాలా అద్భుతంగా ఉంటుంది.

**ట్రైలర్‌కి ఎలాంటి రెస్పాన్స్ వచ్చింది?**

ట్రైలర్‌కి చాలా అద్భుతమైన రెస్పాన్స్ ఉంది. ఇండస్ట్రీలో ఉన్న దాదాపు అందరూ కూడా చాలా పాజిటివ్ గా రెస్పాన్స్ రెస్పాండ్ అవుతున్నారు. ప్రస్తుతానికి నాకు అన్ని వైపుల నుంచి చాలా పాజిటివ్ గా ఉంది.

**ఈ సినిమాలో ఇంకేదో క్యారెక్టర్ ని దాస్తున్నట్లుగా అనిపిస్తుంది?**

కచ్చితంగా దాస్తున్నాం అది మీరు సినిమాలోనే చూడాలి (నవ్వుతూ)

**పరదా ప్రమోషన్స్ని చాలా యూనిక్ గా చేస్తున్నారు.. ఈ ఆలోచన ఎవరిది ?**

ఈ సినిమాని కొత్తగా ప్రమోట్ చేయాలని ఆలోచన ఎప్పటినుంచో ఉండింది. అనుపమ థియేటర్స్ కి వెళ్లి పరదా వేసుకుని రీల్స్ చేసి రిలీజ్ చేయడం, అలాగే వైజాగ్ లో ర్యాలీ చేయడం ఇవన్నీ కూడా తన భుజాన వేసుకుని నడిపిస్తుంది. సినిమా మాకు అంత నమ్మకాన్ని ఇచ్చింది. చాలా మంచి సినిమా తీశాం. జనాల్లోకి తీసుకువెళ్తే కచ్చితంగా ఆదరిస్తారు అనే నమ్మకంతో ముందుకు వెళుతున్నాం. ఇందులో అనుపమని గొప్ప పెర్ఫార్మర్ గా చూస్తారు. ఇప్పటివరకు చూసిన అనుపమ వేరు ఈ సినిమాలో చూసే అనుపమ వేరు. ఇది సినిమా చూస్తున్నప్పుడు కళ్ళల్లో నీళ్లు తిరుగుతాయి. చాలా విషయాలు రిలేట్ అవుతారు. తెలుగులో ఈ సినిమా చాలా స్పెషల్ ఫిల్మ్ అవుతుందని నమ్మకం ఉంది.

## 'కన్మణి'గా ఆకట్టుకుంటున్న ప్రియాంక అరుల్ మోహన్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం 'ఓజీ'. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సుజీత్ దర్శకత్వం వహిస్తున్నారు. పవన్ కళ్యాణ్ ఓజాస్ గంభీరగా గ్యాంగ్‌స్టర్ అవతార్‌లో కనిపించనున్న ఈ చిత్రంలో ప్రియాంక అరుల్ మోహన్ కథానాయికగా నటిస్తున్నారు. అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న 'ఓజీ' సినిమా నుంచి ప్రియాంక అరుల్ మోహన్ ఫస్ట్ లుక్‌ను తాజాగా చిత్ర బృందం విడుదల చేసింది. ఈ చిత్రంలో ఆమె కన్మణిని పాత్రలో అలరించనున్నారు. 'ఓజీ' రూపంలో ఓ భారీ యాక్షన్ చిత్రాన్ని వెండితెరపై చూడబోతున్నామనే హామీని ఇప్పటిదాకా విడుదలైన ప్రచార చిత్రాలు ఇచ్చాయి. తాజాగా విడుదలైన ప్రియాంక మోహన్ ఫస్ట్ లుక్ మాత్రం అందుకు భిన్నంగా ఉంది. ఒక పోస్టర్ దయ, బలం, నిశ్శబ్దాన్ని ప్రదర్శి స్తోంది. మరో పోస్టర్ ప్రశాంతత మరియు గృహ వాతావరణాన్ని సూచిస్తుంది. ఇప్పటికే విడుదలైన పవన్ కళ్యాణ్ పాత్రకు సంబం ధించిన ప్రచార చిత్రాలకు అద్భుతమైన స్పందన లభించింది. ఇప్పుడు ప్రియాంక అరుల్ మోహన్ ఫస్ట్ లుక్ కూడా కట్టిపడే స్తోంది. సుజీత్ యొక్క విస్ఫోటన కథనానికి భావోద్వేగ లోతును, ఆకర్షణను పవన్ కళ్యాణ్ మరియు ప్రియాంక అరుల్ మోహన్ జోడిస్తున్నారు. ప్రతి తుఫానుకు అవసరమైన ప్రశాంతత ప్రియాంక మోహన్ పాత్ర అని నిర్మాతలు అభివర్ణించారు. ఇటీవల విడుదలైన 'ఓజీ' మొదటి గీతం 'ఫైర్ స్టార్మ్'కు విశేష స్పందన లభించింది. ఇప్పుడు రెండవ గీతాన్ని విడుదల చేయడానికి నిర్మా తలు సన్నాహాలు చేస్తున్నారు. త్వరలో ప్రోమో విడుదల కానుంది.

## ఆడియన్స్ కు అద్భుతమైన థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది-మధు షాలిని

ప్రముఖ నటి మధు శాలిని ప్రెజెంటర్‌గా రూరల్ లవ్ స్టోరీ "కన్యా కుమారి" చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. రాడికల్ పిక్చర్స్ బ్యానర్‌పై సృజన్ అట్టాడ రచన, దర్శకత్వం, నిర్మాతగా రూపొందించిన ఈ చిత్రంలో గీత్ సైని, శ్రీచరణ్ రాచకొండ ప్రధాన పాత్రల్లో నటించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం ఆగస్టు 27న వినాయక చవితి సందర్భంగా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రెస్ మీట్ నిర్వహించారు. మధు షాలిని మాట్లాడుతూ.. అందరికీ శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు. ఈ వేడుకకు విచ్చేసి మమ్మల్ని సపోర్ట్ చేసిన ప్రవీణ్ గారికి థాంక్యూ. కన్యాకుమారి టీజర్ చూడగానే నాకు చాలా నచ్చేసింది. గీత్ చాలా అద్భుతమైన క్యారెక్టర్ లో చాలా అందంగా కనిపించారు. సృజన్ తీసిన పుస్తక విమానం సినిమా నాకు చానా నచ్చిం.ది అలాంటి



కొత్త టాలెంట్‌ని సపోర్ట్ చేయాలనిపించింది. మీ అందరూ కూడా సినిమాను సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను. మా అమ్మ న్నాన ప్రేమ వివాహం చేసుకున్నారు. వివాహం తర్వాత మా అమ్మ ఉన్నత విద్యల్ని అభ్యసించారు. ఒకరిని ఒకరు చాలా సపోర్ట్ చేసుకున్నారు. ఈ సినిమా చూసిన తర్వాత మా అమ్మానాన్న లవ్ స్టోరీ కూడా ఇలానే స్టార్ట్ అయ్యింటుందనిపించింది. ఇది ఈ సినిమాతో నా పర్సనల్ కనెక్షన్. సృజన్ చాలా కష్టపడి పాషన్ తో ఈ సినిమా చేశారు. ఈ సినిమాని బన్నీ వాసు గారికి చూపించబోతున్నాము. ఆయనకి నచ్చాలని కోరుకుంటున్నాము. ఆయన మాకు ఇచ్చిన ధైర్యం మర్చిపోలేము. ఈ సందర్భంగా ఆయనకి హృదయపూర్వక కృతజ్ఞతలు. వినాయక చవితి రోజు ఈ సినిమా ప్రేక్షకులు ముందుకు వస్తుంది. మరిన్ని బ్యూటిఫుల్ ఫిలిమ్స్‌తో మీ ముందుకు రావాలని ప్రయత్నిస్తున్నాను. మీ అందరికీ సపోర్ట్ కావాలి. థాంక్యు సో మచ్'.

## భీమవరం టాకీస్ 15 చిత్రాలు ప్రారంభం



భీమవరం టాకీస్ పతాకంపై ఇప్పటికే 114 చిత్రాలను నిర్మించి ప్రముఖ నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ... ప్రపంచ సినిమా చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో ఒకేసారి 15 చిత్రాలకు శ్రీకారం చుట్టారు. హైదరాబాద్‌లోని సారథి స్టూడియోలో కిక్కిరిసిన సినీ అభిమానుల సమక్షంలో జరిగిన ఈ వేడుకకు తెలుగు చిత్ర పరిశ్రమకు చెందిన అతిరథమహారథులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మురళీమోహన్, రేలంగి నరసింహారావు, సుమన్, శ్రీకాంత్, జె.డి.చక్రవర్తి, తనికెళ్ళ భరణి, 30 ఇయర్స్ పృథ్వి, అజయ్ ఘోష్, సి.కళ్యాణ్, తమ్మారెడ్డి భరద్వాజ, తుమ్మల ప్రసన్నకుమార్, చదలవాడ శ్రీనివాసరావు, భరత్ భూషణ్, వల్లూరిపల్లి రమేష్ బాబు, దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్, ప్రముఖ రచయిత, రాజ్యసభ సభ్యులు విజయేంద్రప్రసాద్, కె.ఎల్.స్టూడియో అధినేత కొంతం లక్ష్మణ్, గజల్ శ్రీనివాస్, చీకటి ప్రవీణ్, ఇమ్మడి రమేష్, వంశీ రామరాజు, కె.ధర్మారావు, శ్రీమతి గిడుగు కాంతి కృష్ణ తదితర దిగ్గజాలు హాజరై రామసత్యనారాయణను అభినందించారు.

## ట్రెండింగ్‌లో 'మోతెవరి లవ్ స్టోరీ'

ఇండియాలో బిగ్గెస్ట్ ఓటీటీ సంస్థగా జీ5 టీం ప్రేక్షకులకు అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను ఇస్తోంది. తెలుగులో వరుసగా సిరీస్‌లు, సినిమాలు అందిస్తూ ఆడియెన్స్‌ను ఆశ్చర్యపరుస్తోంది. ఈక్రమంలో రీసెంట్‌గానే 'మోతెవరి లవ్ స్టోరీ' అంటూ జీ5 తన ప్రేక్షకుల్ని మెప్పించింది. ఇక ఇలాంటి అంతులేని వినోదాన్ని నెలకు కేవలం రూ.99 ల ప్లాన్‌తో వీక్షకులు




డాల్బీ అట్మాస్ ఆడియోతో 4కె నాణ్యతలో తెలుగు కంటెంట్‌ను 30 రోజుల పాటు 2 డివైస్ లో ఆస్వాదించవచ్చు. ఈ అద్భుతమైన ఆఫర్‌ను తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం ఆడియెన్స్‌కు జీ5 ఇస్తోంది. భారతదేశంలో అతిపెద్ద స్వదేశీ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌గా జీ5 దూసుకుపోతోంది. బ్లాక్‌బస్టర్ ఒరిజినల్ సిరీస్‌లను, సూపర్‌హిట్ సినిమాలను అన్ని భాషల్లో అందిస్తూ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటోంది. సౌత్, నార్త్ మార్కెట్లలో జీ5 ప్రస్తుతం దుమ్ములేపేస్తోంది. ఇక జీ5 నిరంతరం ప్రాంతీయ భాషల్లో, ప్రాంతీయ కంటెంట్‌కు ప్రాధాన్యత ఇస్తూ.. తెలుగు, తమిళం, కన్నడ, మరాఠీ, గుజరాతీ, బంగ్లా, ఒడియా, భోజ్‌పురి, పంజాబీలలో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ ఉంది. ఈ క్రమంలో జీ5 తెలుగు ఇటీవల 'మోతెవరి లవ్ స్టోరీ' అంటూ ఓ అందమైన గ్రామీణ ప్రేమ కథను ఆడియెన్స్‌కు అందించింది.

## 'ఫైటర్ శివ' టీజర్ విడుదల

కౌండిన్య ప్రొడక్షన్స్, అరుణ గిరి ఆర్ట్స్ బ్యానర్ల మీద ఉన్నం రమేష్, నర్సింహ గౌడ్ నిర్మించిన చిత్రం 'ఫైటర్ శివ'. ప్రభాస్ నిమ్మల దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో మణికాంత్, ఐరా బన్సాల్ జంటగా నటించారు. ఈ మూవీలో సునీల్, వికాస్ వశిష్ట వంటి వారు కీలక పాత్రలను పోషించారు. ఈ క్రమంలో శనివారం (ఆగస్ట్ 16) నాడు 'ఫైటర్ శివ' టీజర్‌ను లాంచ్ చేశారు. ఈ టీజర్‌ను ప్రముఖ నిర్మాత అశ్వనీదత్ రిలీజ్ చేశారు. 'యముడుకి పోలీస్ ఉద్యోగం దొరికితే ఎలా ఉంటుందో చూపిస్తా..', 'నేను పవన్ కళ్యాణ్ లెక్క.. గెలిచే వరకు పోరాడుతా' వంటి పవర్ ఫుల్



డైలాగ్స్‌తో 'ఫైటర్ శివ' టీజర్‌ను అద్భుతంగా కట్ చేశారు. ఈ 'ఫైటర్ శివ' టీజర్‌ను గమనిస్తే ఫుల్ యాక్షన్ ఓరియెంటెడ్ మాస్ కమర్షియల్ సినిమాని చూడబోతోన్నామని అర్థం అవుతోంది. టీజర్ లాంచ్ అనంతరం.. హీరో మణికాంత్ మాట్లాడుతూ .. 'నన్ను హీరోని చేయాలని ఈ 'ఫైటర్ శివ' కోసం మా నాన్న గారు చాలా కష్టపడ్డారు. పెట్టిన ప్రతీ రూపాయిని వడ్డీతో సహా ఇండస్ట్రీ నుంచి తీసుకు వెళ్తాను. ఈ ప్రయాణం అంత సులభంగా జరగలేదు. మధ్యలో ఇరుక్కుపోయిన మమ్మల్ని రమేష్ గారు ఒడ్డుకు తీసుకు వచ్చారు. ప్రభాస్ గారికి కమర్షియల్ చిత్రాలంటేనే చాలా ఇష్టం. ఇందులోని ప్రతీ డైలాగ్ అద్భుతంగా ఉంటుంది. మా విశ్వ గారు సినిమా కోసం చాలా కష్టపడ్డారు. సురేందర్ ప్రతీ ఫ్రేమ్ అద్భుతమనే చెప్పాలి. గౌతమ్ ఇచ్చిన సంగీతం అందరినీ ఆకట్టుకుం టుంది. 'ఫైటర్ శివ' అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది' అని అన్నారు. దర్శకుడు ప్రభాస్ నిమ్మల మాట్లాడుతూ .. ' అశ్వనీదత్, సంపత్ నంది గారి వల్లే ఈ 'ఫైటర్ శివ' ఇక్కడి వరకు వచ్చింది. మా మూవీ పోస్టర్‌ను సంపత్ నంది గారు, టీజర్‌ను అశ్వనీదత్ గారు రిలీజ్ చేసినందుకు థాంక్స్. నేను ఇప్పుడు చిన్న సినిమా తీస్తున్నాను కావొచ్చు.. భవిష్యత్తులో మాత్రం నేను పెద్ద దర్శకుడిని అవుతాను.

## ఫ్రెండ్లీ ఘోస్ట్ ఫస్ట్ లుక్

సుచిన్ సినిమాస్ లిమిటెడ్ బ్యానర్ పై మాస్టర్ జియాన్స్ సమర్పణలో సత్యం రాజేష్ , రియా సచ్యదేవ్ ప్రధాన పాత్రలుగా తెరకెక్కుతున్న చిత్రం ఫ్రెండ్లీ ఘోస్ట్. సస్పెన్స్ తో పాటు కామిడికి పెద్ద పీట వేస్తూ దర్శకుడు జి.మధు సూధన్ రెడ్డి ఈ సినిమాను రూపొందించారు. ఈ చిత్ర ఫస్ట్ లుక్ పోస్టర్ ను హీరో మంచు మనోజ్ విడుదల చేశారు, ఈ సందర్భంగా మంచు మనోజ్ మాట్లాడుతూ... "మంచి కాన్సెప్ట్ తో అన్ని వర్గాల ప్రేక్షకుల్ని అలరించే విధంగా ఫ్రెండ్లి ఘోస్ట్ సినిమా త్వరలో థియేటర్స్ లో రాబోతోంది. ఈ సినిమా విజయం సాధించి హీరో రాజేష్ కు నిర్మాత విశ్వనాథ్ గారికి, డైరెక్టర్ జి.మధు సూధన్ రెడ్డి గారికి మంచి పేరు రావాలని కోరుకుంటున్నా" అన్నారు. భీమ్స్ సంగీతం అందించిన ఈ సినిమాలో శ్రీనివాస్ రెడ్డి, సప్తగిరి, వెన్నెల కిషోర్, మధు నందన్, చమ్మక్ చంద్ర, 30 ఇయర్స్ పృథ్వి తదితరులు ముఖ్య పాత్రలో నటించారు. షూటింగ్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమా నుండి సాంగ్స్, టీజర్, ట్రైలర్ త్వరలో రాబోతున్నాయి. ఆడియన్స్ కు తప్పకుండా ఫ్రెండ్లీ ఘోస్ట్ సినిమాను ఆదరిస్తారని నమ్మకం ఉందని చిత్ర యూనిట్ సభ్యులు తెలిపారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044